ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 306, పేజీలు : 10+4 వెల : 6.50

'ఇండియా' కూటమి భేటీకి పలు పార్టీలు డుమ్మా 5లో

అత్యంత సురక్షిత నగరం కోల్‌కతా


ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పైకప్పులు ఎగిరిపోయిన ఇండ్లు


కృష్ణాజిల్లాలో వరదనీటిలో మునిగిన పంటపొలాలు


జంగారెడ్డిగూడెంలో నీట మునిగిన వరిపంట

## తేరుకున్న తిరుపతి జిల్లా

**తిరుపతి, డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగురోజులు తిరుపతిజిల్లా ప్రజల జనజీవనంస్తంభింపజేసి, కాలువలు,చెరువులు, నదులు పొంగి ప్రవహించేలా జలమయం చేసిన మిచౌంగ్ తుఫాన్ మంగళవారం ఉదయం తీరం దాటడంతో తిరుపతి జిల్లాలో వర్షం వీడింది. మంగళవారం నెల్లూరు-బాపట్లవద్ద తీరం దాటడంతో తిరుపతి జిల్లా వర్షం బారినుండి తేరుకుంది. ఉదయం నుండి మేఘావృతమైనప్పటికీ చినుకుపడలేదు. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో సూర్యుడు కనిపించడంతో ప్రజలు కొంత వరదనుండి తేరుకున్నారు. ముఖ్యంగా తుఫాన్‌తో భారీ వరదలతో తిరుమల కొండల్లోంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో తిరుమలలోని ఐదు జలాశయాలు నిండాయి. గేట్లు ఎత్తివేయడంతో వరదనీరు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయంకు ఉధృతంగా చేరుతోంది. ఈ నీరు తిరుపతి చుట్టుపక్కల చెరువుల్లోకి చేరింది. లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయంగా మారాయి. కాలనీలు నీటిలో మునిగాయి. గతం కంటే ఈవరదలకు కొన్ని కాలనీలు వర్షంనీటి నుండి విముక్తి లభించింది. గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి పరిసరాల్లోనే 30సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి జిల్లాలో 5,994మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి నగరంలోనే 120.2 మిల్లీమీటర్లు, రూరల్‌లో 98.4 మిల్లీమీటర్లు, రేణిగుంట 104.2, గూడూరులో 271.6మిల్లీ మీటర్లు, నాయుడుపేట 241.4, శ్రీకాళహస్తి 226.4 మిల్లీ మీటర్లు, సూళ్లూరు ≫2

# మిచౌంగ్ తుపాను కల్లోలం

స్తంభించిన జనజీవనం - రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం

వంద కి.మీ వేగంతో ఈదురుగాలులు

రెండు లక్షలకు పైగా హెక్టార్లలో పంట నష్టం

134 రైళ్లు, 50 విమాన సర్వీసులు రద్దు

ఉద్యాన పంటలకు తీరని నష్టం

నాలుగు మీటర్ల ఎత్తు ఎగసిన సముద్రపు అలలు

విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

5 జిల్లాల్లో తుపాను విధ్వంసం

బాపట్లకు సమీపంలో తీరం దాటిన తుపాను


ఏలూరు జిల్లాలో నీట మునిగిన వరిపనలు


అన్నమయ్య జిల్లాలో తుపాను ధాటికి నేలకొరిగిన అరటితోటలు

**విజయవాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** మిచౌంగ్ తుఫాను రాష్ట్రాన్ని కుదిపివేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు ఐదుజిల్లాలు అల్లాడిపోయాయి. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు భారీ నష్టం సంభవించింది. రహదారులు కొట్టుకుపోవడంతో అనేక ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. సముద్రతీర ప్రాంతంలో సుమారు నాలుగు మీటర్ల మేర రాకాసి అలలు ఎగసి పడ్డాయి. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడంతో విద్యుత్ స్థంభాలు నేలకొరిగిపోగా,ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆదివారం అర్థరాత్రి నుంచి ప్రారంభమైన వర్షం ఏకధాటిగా మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. మచిలీపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో పదో నెంబరు, కాకినాడ పోర్టులో 9వనెంబరు ప్రమాద హెచ్చరిక సూచిక ఎగురవేశారు. బాపట్లకు సమీపంలో తీరందాటడంతో తుఫాను తీవ్రత కొంతతగ్గింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విశాఖపట్నం నుంచి నేవీ బృందాలు రంగంలో దిగాయి. కృష్ణా జిల్లాలో 25మండలాల్లో తుఫాను ప్రభావం చూపించింది. 68 వేల హెకార్లలో వరి, 212 హెక్టార్లలో పత్తి, 162 హెక్టార్లలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. 11వేల మందిని ఈ కేంద్రాలకు తరలించారు. 22 కోట్ల రూపాయలను తక్షణ సహాయక చర్యలకు కేటాయించారు. నాలుగు లక్షల టన్నుల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నట్లు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి తెలిపారు. భారీ వర్షాలతో తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. ద్విచక్రవాహనాలను రాత్రి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఇచ్చారు. తుఫానుతో రైల్వే శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ నుంచి దక్షిణాదికి వెళ్లే రైళ్లను రద్దు చేశారు. ఉత్తరాది నుంచి వచ్చే రైళ్లను హైదరాబాద్‌లో నిలిపివేశారు.మొత్తం 134రైళ్లను పాక్షికంగాను, పూర్తిగాను రద్దు చేశారు. నెల్లూరుజిల్లాలో సోమశిలకు వరదనీరు పోటెత్తింది. ఈ జలాశయానికి సాయంత్రం వరకు సుమారు 32 టిఎంసిల నీరు చేరింది.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, మంత్రులు, శాసన సభ్యులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సీఎం జగన్ తుఫాను పరిస్థితులపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జోగి రమేష్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో వర్షం ప్రభావంతో పంటల కు తీరని నష్టం వాటిల్లింది. తుఫాను ≫2

# దెబ్బతిన్న ధాన్యానికి పరిహారం



రైతులకు భరోసా ఇచ్చిన సీఎం జగన్

తుపాను సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష

211 సహాయక శిబిరాల్లో 9,500 మందికి ఆశ్రయం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను ప్రభా విత జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం కచ్చితంగా నష్ట పరిహారాన్ని అందిస్తుందని సీఎం జగన్ స్పష్టం చేసారు. ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని,ఏ స్థితిలో ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.చేతికి అందివచ్చిన ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధరను చెల్లించి కొనుగోలు చేస్తోందన్నారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా గట్టి భరోసాను ఇవ్వా లన్నారు.సైక్లోన్ ఎఫెక్ట్ ఉన్న చోట్ల సహాయక చర్యలు ముమ్మరం గా ఉండాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాలో సహా యకార్యక్రమాలపై మంగళవారం ఉదయం సీఎం జగన్ తన మజిలీ కార్యాలంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తుఫాను పరిస్థితులపై ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెల్లూరు-కావలి మధ్య సగం ల్యాండ్‌ఫాల్, సగం సముద్రంలో తుఫాను గమనం ఉందని అధికారులు తెలిపారు,చీరాల బాపట్లమధ్య పయనించి అక్కడ తీరం దాటుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. తిరుపతి.నెల్లూరు జిల్లాలో తుఫాను ప్రభావం నేటి ఉదయం నుంచి తగ్గుముఖం పడుతుందన్నారు. తిరుపతి,నెల్లూరు జిల్లాలో తుఫాను సహాయక చర్యలు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రకాశం,గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లును అప్రమత్తం చేసామన్నారు. ఇప్పటి వరకు 211 సహాయక శిబిరాల్లో సుమారు 9500 మంది ఉన్నారని వెల్లడించారు.వారందరికి మంచి సదుపాయాలు అందించాలని సీఎం ఆదేశించారు.నెల్లూరు.తిరుపతి సహా తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. మనుషులు,పశువులు మరణించినట్లు సమాచారం అందితే 48గంటల్లో పరిహారం అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.తుఫాను తగ్గిన వెంటనే వెంటనే పంట నష్టానికి సంబంధించి ఎన్యుమరేషన్ కుడా ప్రారంభం కావాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్ధవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశించారు. తుఫాను సహాయక శిబిరాల్లో ఉన్న పునరావాశితలకు మంచి ఆహారం, నీరు, పాలు అందించాలన్నారు. విధిగా ప్రతి శిబిరంలో వైద్యుసేవలు అందుబాటులో ఉండా లన్నారు.తక్షణ సహాయక చర్యల కోసం రూ.రెండు కోట్లు చొప్పున తుఫాను ప్రభావిత జిల్లాలకు కేటాయించామని తెలిపారు.తుఫాను ప్రాంతాలో రవాణా వ్యవస్థ దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ, విపత్తునిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార ్యదర్శి జి,సాయిప్రసాద్,సీసీఎల్‌ఏ కార్యదర్శి ఇంతియాజ్, సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## తుపాను బాధితులకు అన్నం పెట్టలేరా?

ప్రభుత్వానికి సన్నద్ధతా లేదు... బాధితులకు సాయమూ లేదు: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్ బాధిత ప్రజలకు తక్షణమే అవసరం అయిన ఆహారం, నీరు, షెల్టర్ ఇవ్వటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధతా లేదని బాధితులకు సాయం లేదని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు.తమకు కనీసం భోజనం కూడా పెట్టలేదని, ప్రభుత్వం స్పందన సరిగాలేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు తెలిపారు. తుఫాన్ ప్రభావంపై దాదాపు 12వేలమంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో చంద్రబాబు మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడకుండా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వెంటనే భోజనం, మంచినీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదన్నారు. దీనికి క్షేత్రస్థాయి పరిస్థితులే నిదర్శనమని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా ప్రజలను అలర్ట్ చేయటంలో విఫలమయ్యారని, వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు. **హుద్‌హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో సాయం:** విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవటానికి టిడిపి ≫2

## తెలంగాణ కొత్త సిఎంగా రేవంత్



పలువురు సీనియర్లు పోటీపడినా ఆయన్నే ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం

**హైదరాబాద్,డిసెంబర్5,ప్రభాతవార్త:** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తీసుకొంది. ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించగానే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. తెలంగాణ సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డి ఎంపిక చేశామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ≫2

# జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

### ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు 18 నుంచి

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు.అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2ప్రారంభించాలన్నారు.ఈ రెండో దశ కార్యక్రమంలో గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో పలు అంశాలు ప్రస్తావించారు.రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య,,ఆరోగ్యసేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్మశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు,ఎఎన్‌ఎంలు,ఆశావర్కరులు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు.డిసెంబరు10 నుంచి కొత్త ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వాలన్నారు.కొత్త ఆరోగ్యశ్రీకార్డులను ఈ నెల 20 నుంచి ఇవ్వాలని భావించామన్నారు..అయితే ముందస్తు షెడ్యూల్‌ను అనుసరించి 18నుంచే ఇవ్వాలని నిర్ణయణం తీసుకున్నామని తెలిపారు.1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లుప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు,జగనన్న ఆరోగ సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు.ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు. దిగువ స్ధాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందురన అదే సమయంలో వారికి మందులు అందాయా?, లేవా? అనే దానిపై పరిశీలన చేయాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9 ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆయన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఆస్పత్రుల వారిగా ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు. చికిత్స అవసరమై వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు.అధికారుల నివేదికలను అనుసరించి ప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైనవారు 86,690మంది ఉన్నారన్నారు.ఇందులో ≫2


నెల్లూరు జిల్లాలో కనుపూరు కాల్వ కట్టతెగి పంట పొలాలను ముంచెత్తిన దృశ్యం


బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ వద్ద ఈదురుగాలులకు దెబ్బతిన్న పోలీసు చెక్‌పోస్టు

# మిచౌంగ్ తుపాను కల్లోలం

>> తీరందాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరికలు జారీ చేశారు. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తిరుమలలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. తుఫాను ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 10 సెంటీమీటర్లు కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. మచిలీపట్నంలో 14.9 సెంటీ మీటర్లు, బాపట్ల 21 సెంటీమీటర్లు, ఎడ్లలో 24 సెంటీ మీటర్లు, నాయుడుపేటలో 28.7 సెంటీ మీటర్లు, చిల్లకూరులో 33 సెంటీమీటర్లు, తిరుపతి జిల్లా చిట్టేడు లో అత్యధికంగా 39 సెంటీమీటర్లు, నెల్లూరు జిల్లా మనుబోలులో 36.8 సెంటీమీటర్లు, తిరుపతి జిల్లా అల్లంపాడులో35 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఎగురామాపురం ప్రాంతాల్లో 80 ఎకరాల్లో వరి, 500ల ఎకరాలకు పైగా మొక్కజొన్న, 100 ఎకరాల వరకు మిర్చి, రెండువేల ఎకరాలకు పైగా పొగాకు, 30 ఎకరాల్లో పసుపు, 100 ఎకరాల్లో మినుము, ఉలవ పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం 20 మీటర్లు ముందుకు వచ్చింది. పునరావాస దుతున్నాయి. తుఫాను రక్షిత భవనంలో స్థానిక గిరిజనులకు పునరావాసం కల్పించారు. వర్షం, ఈదురుగాలుల తీవ్రతకు సూర్యలంక బీచ్ పోలీస్ అవుట్ పోస్టు కూలిపోయే స్థితికి చేరుకుంది. భారీ వర్షాలకు బాపట్ల పట్టణంలో రోడ్లపై రెండు అడుగుల లోతులో నీరు వచ్చి చేరింది. రోడ్లపై చెట్లు, విద్యుత్తు స్తంభాలు కూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్పటికల్లో వేలాది ఎకరాల వరిపంట నీట మునిగింది, కర్లపాలెంలో పచ్చిమిర్చి, కొరిసపాడులో పొగాకు పంటలు నీటమునిగాయి. కృష్ణా జిల్లా దివిసీమలో పంటలకు తీవ్రనష్టం జరిగింది. అరటి, తమలపాకు తోటలు దెబ్బతి న్నాయి. వరితో పాటు ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. ఎన్టీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంలో అరటి తోటలకు తీరని నష్టం జరిగింది. నేతివారిపల్లి, నగిరిపాడు పరిధిలో 25వేల ఎకరాల్లో అరటి చెట్లు నేలకొరిగాయి. నెల్లూరు జిల్లాల్లో వెంకటాచలం మండలం పులితిగలపాడు వద్ద కనుపూరు కాలవ తెగి పంట పొలాలను ముంచెత్తింది. ఈ ప్రాంతాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ్ పరిశీలించారు. కడప నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాలు గ్రామాల్లో రోడ్లు కాల్వలను తలపిస్తున్నాయి. తుపాను కారణంగా ప్రభుత్వం ఎక్కడిక్కడ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది.

# తేరుకున్న తిరుపతి జిల్లా

>> పేట 222.2,తడ 199 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అన్ని చోట్ల మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జలమయంగామారింది. మంగళవారం ఉదయం మళ్లీ వర్షం కురిసే జనజీవనం స్తంభించిపోయే ప్రమాదం కనిపించింది. అయితే తుఫాన్ తీరందాటడంతో తిరుపతి జిల్లా వాసులు కొంతవరకు ఊపిరిపీల్చుకునే పరిస్థితులు వచ్చాయి. కాగా రోడ్లన్నీ జలమయంగా మారడం, వంకలు, నదులుపొంగి ప్రవహించడంతో చాలా వరకు వాహనాలు రాకపోకలకు పూర్తిగా స్తంభించిపోయాయి. రెండురోజులు వరదనీటితో తిరుపతి జిల్లాను ముంచెత్తింది. రేణిగుంట విమానాశ్రయం రన్‌వే కూడా నీటమునిగింది. రెండురోజులు విమానాశ్రయం మూసివేసి విమానాలు రద్దయ్యాయి. మంగళవారం వర్షం లేకపోవడంతో బుధవారం పరిస్థితులు పూర్తిగా తేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# తుపాన్ బాధితులకు అన్నం పెట్టలేరా?

>> ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించామని, హుద్‌హుద్ సమయంలో జీఓ 9 ద్వారా , తిత్లీ సమయంలో జీఓ 14 ద్వారా నష్టపరిహారం పెంచి రైతులకు అందగా నిలబడ్డామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా, ఉదారంగా వ్యవహరించాలన్నారు. టిడిపి హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఎలా కోతలు పెట్టింది.. అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు.. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతరు భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అప్రూవర్‌గా ఏ-13 నిందితుడు చంద్రకాంత్

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలపప్‌మెంట్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ13 నిందితుడు చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారారు. ఆయనను మంగళవారం సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచింది. స్కిల్ స్కామ్ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు నిందితుడు చంద్రకాంత్‌షా న్యాయమూర్తి కి వివరించారు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారి స్కిల్ స్కాంకు కీలక బాధ్యులు, చోటు చేసుకున్న పరిణామాలు తెలియజేస్తానని చంద్రకాంత్ కోర్టుకు తెలిపారు. తనను ఈ కేసులో సాక్షిగా పరిగణించాలని కోరారు. చంద్రకాంత్‌షా వాంగ్మూలాన్ని నమోదు చేస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి5కి వాయిదా వేసింది. అప్రూవర్‌గా మారే అంశంపై చంద్రబాబు గత నెలల్లో ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసారు. ఈ కేసులో నిందితునిగా ఇప్పటికే చంద్రకాంత్ అరెస్టయి బెయిల్‌పై వచ్చారు. ఆయన గతంలోను స్కిల్ స్కాం కేసులో బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నిధులను ఎలా కొల్లగొట్టిందీ వివరిస్తూ గుంటూరులోని న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చారు. స్కిల్ స్కామ్‌లో విపక్షనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన 52 రోజులు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్నారు. గత నెలలో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ పరిణామాల నడుమ కేసులో ఏ-13 నిందితుడు అప్రూవర్‌గా మా రేందుకు ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## చంద్రబాబుపై పిటి వారెంట్లను

# తిరస్కరించిన ఏసిబి కోర్టు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లును విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్లుకు విచారణ అర్హత లేదని స్పష్టం చేసింది. చంద్రబాబు సిల్కుడెవలప్‌మెంట్ స్కాంలో నిందితునిగా అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో ఆయనకు విజయవాడ ఏసీ కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు జ్యూడిషియల్ రిమాండ్‌ను విధించింది. 52 రోజుల పాటు ఆయన రిమాండ్‌లో ఉండి, తరువాత ఆరోగ్య కారణాలరీత్యా ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన ప్రస్తుతం బయట ఉన్నారు. ఆయనకు తొలుత ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా తరువాత సాధారణ బెయిల్ ఇచ్చింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఆ కేసు సుప్రీంకోర్టు విచారణ పరిధిలో ఉంది. చంద్రబాబు రిమాండ్‌లో ఉండగానే ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో విచారించాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్లు కోసం పిటిషన్ దాఖలుచేసింది. ఈ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తొందరపడి ఈ కేసుల్లో చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ పరిణామాల నడుమ చంద్రబాబు బెయిల్‌పై సామాన్య జీవితంలో ఉన్నందున ఆయన కేసుల విషయంలో పీటీ వారెంట్లు వర్తించవని విజయవాడ ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. వాటికి విచారణ అర్హత లేదని ఏసీబీ కోర్టు వెల్లడించింది.

# రాయలసీమ వర్సిటీ విసి, రిజిస్ట్రార్‌లకు హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు ఏపీ హైకోర్టు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసింది. ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వలేదని, గతంలో కళాశాలల యాజమాన్యాలు ఏపీ హైకోర్టులో వ్యాజ్యం వేసాయి. దీనిపై విచారణను హైకోర్టు చేపిట్టింది. విద్యా సంవత్సరం నష్టం కాకుండా ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని పిటిషన్‌దారులు హైకోర్టులో అభ్యర్ధించారు.

అన్ని సదుపాయాలు నిబంధనలను అనుసరించి తమ కళాశాలలకు ఉన్నాయని తెలిపాయి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని వారు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేసారు. ఈ కేసును విచారించిన హైకోర్టు కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని ఆదేశించింది. ఆ మేరకు రాయలసీమ విశ్వవి ద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదే శాలను రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు అమలు చేయ లేదు. దాంతో కళాశాలల యాజమాన్యాలు మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిం చాయి. ఈ కేసును విచారణను చేపట్టిన హైకోర్టు మంగళ వారం రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు న్యాయస్థానం ముందుకు హాజరు కావాల్సి ఉందని స్పష్టం చేసింది. ఇది తప్పని సరైన పరిస్థితుల్లో రాయల సీమ విశ్వవి ద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు కోర్టుకు రానందున ఇరువురికి హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంటును జారీ చేసింది.

# జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

>> 73,602 మందిని ఇప్పటికే చికిత్సకు పంచారు. వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు. వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు. ఇందులో 15,786 మందికి సర్జరీలు, ట్రీట్‌మెం టులు పూర్తయ్యాయని అధికారుల వెల్లడిం చారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి. వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ముధ్వా తిరుమల కృష్ణ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె. నివాస్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల. డిహెచ్‌సమణి. ఏపీఎంఎస్‌డీఐడీసీ వీసీ అండ్ ఎండీ డి. మురళీధర్‌రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ సీఈఓఎస్ వెంకటేశ్వర్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్. గుల్జార్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ కొత్త సిఎంగా రేవంత్

>> అధికారికంగా మంగళవారం సాయంత్రం ఆరున్నరకు ప్రకటించారు. తెలంగాణ సిఎంగా గురువారం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. సీనియర్స్ అందరికి న్యాయం జరుగుతుందని కెసి వేణుగోపాల్ ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణాస్వీకారం చేస్తారని జోరుగా వినిపించింది. కానీ అదిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన మంగళవారం సాయంత్రం వరకు వెలువడకపోవడంతో ప్రతిష్ఠంభన కొనసాగుతూ వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం సీనియర్ల మధ్య పోటి పెరగడంతో అనిశ్చితి కొనసాగుతోన్నది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏఐసిసి అధ్యక్షుడికి సిఎల్‌పి నాయకుడి ఎంపిక బాధ్యత అప్పగిస్తూ ఏక వాక్యతీర్మానం చేయడంతో ఢిల్లీ కోర్టులో బాల్‌పడింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయించిందని మధ్యాహ్నం నుంచి ప్రచారం జరుగుతున్నా ఎవరు అధికార పీఠం అధిరోహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. సోమవారం రాత్రి ఏడుగంటలకు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం వుంటుందని ఏర్పాట్లు చేసుకున్నా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వల్ల అది వాయిదా పడింది. తెరవెనుక ప్రయత్నాలు ముఖ్యమంత్రి పదవి ఆశించేవారు తీవ్రంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డికి పాలనపగ్గాలు అందిస్తారని అందరు భావించినప్పటికి సిఎల్‌పి సమావేశానికి ముందు మాజీ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క ,మాజి పిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తమ పేర్లను పరిశీలించాలని మొండిగా వారు వ్యవహరించడంతో అదిష్ఠానం కూడా అడుగు ముందుకు సాహసంగా వేయలేని పరిస్థితి నెలకొంది. గెలిచిన ఎమ్మెల్యేలలో 54 మంది మాత్రమే రేవంత్‌రెడ్డిని బలపరుస్తూ సంతకాలు చేశారని ఏఐసిసి పరిశీలకులు తెలుపుతున్నారు..ఢిల్లీలో మంగళవారం సాయంత్రం వరకు ఉత్కంఠభరింగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రముఖ నాయకులైన భట్టి విక్రమార్క, ఉత్తమకుమార్‌రెడ్డి ఢిల్లీకి చేరుకొని మల్లిఖార్జునఖర్గేను కలిసారు. మొదట ఉదయం పదిన్నరకు ఢిల్లీలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్‌తో ఉత్తమ్ కుమార్ సమావేశమైనారు. సిఎం అభ్యర్థిగా ఎవరి పేరు ప్రకటించినా తనకు ఆమోదమని ఉత్తమ్ తెలిపారు. మధ్యాహ్నం మల్లికార్జున ఖర్గేతో రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్ శివకుమార్ భేటి అయ్యారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాహుల్‌గాంధీ మొగ్గు చూపారు అంతేకాదు ఆయన పేరును ఖరారు చేయాలని కూడా సూచించారు. అనంతరం మంత్రి వర్గం కూర్పుతో సహా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చించారు. తొలుత శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపి అక్కడ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తెలిపి అనంతరం రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలనే నిర్ణయం చేశారు. అయితే సీనియర్ల ఈ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో హైదరాబాద్‌లో జరుగాల్సిన ముఖ్యమంత్రి ప్రకటన ఢిల్లీలోనే జరిపినారు. మంగళవారం మధ్యాహ్నం నిర్ణయం జరిగినప్పటికి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు ఇప్పటికి సిఎం అభ్యర్థినిర్ణయం కాలేదనిసాయంత్రం ఐదు వరకు ఖరాఖండిగా ఆయన చెపుతూనే వచ్చారు. ముఖ్యమంత్రి రేసులో నేను ఇప్పటికీ వున్నానని ఉత్తమ్ ప్రకటిస్తూ ఎంతకు వెనక్కి తగ్గలేదు. దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని ఏనాడు పార్టీలు మారలేదని ఏడుసార్లు వరుసగా గెలిచానని ఆయన ప్రకటించారు. భట్టీవిక్రమార్కనా పీపుల్స్ మార్చ్ కారణంగానే కాంగ్రెస్ పునర్జీవమైందనీ, నేటి విజయానికి కారణం అంటూ ఒత్తిడి పెంచారు. ఢిల్లీలో కెసి వేణుగోపాల్ నివాసంలో సాయంత్రం ఆరున్నర వరకు శివకుమార్, మాణిక్‌రావ్‌ఠాక్రే ఉత్తమ్ కీలక భేటి జరిగింది. రాహుల్‌గాంధీ మొదటి నుంచి రేవంత్ ఒక్కపేరును మాత్రమే ప్రకటించారని విశ్వసనీయసమాచారం. ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్, మురళీధర్ కూడా రేవంత్ పేరు మాత్రమే ఎంపిక చేశారనితెలిసింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే దీపాదాస్ మున్షీ, కర్నాటక మంత్రి కెకెజార్జ్ లు భట్టివిక్రమార్కవైపు మొగ్గుచూపారని తెలిసింది. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అజయ్‌కుమార్ మొగ్గుచూపారు. దీపాదాస్ మున్షి కెకెజార్జీలు భటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి దామోదర రాజనర్సింహ పేరును సూచించారు. రాహుల్ గాంధీ రేవంత్‌కు మద్దతు పలకడంతో సీనియర్లు వెక్కి తగ్గారు. రేవంత్‌రెడ్డితో చర్చించి మంత్రి వర్గంకూర్పు చేయడానికి అదిష్ఠానం ఆయను ఢిల్లీకి పిలిపించింది. దీనితో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళారు. సీనియర్‌లు రేవంత్‌కు సిఎం పదవి రాకుండా విశ్వప్రయత్నం చేసినా చివరకు ఆయనకే ముఖ్యమంత్రి పదవి వరించింది.

**ముఖ్యమంత్రిగా ఎంపిక చేసిన నేతలకు కృతజ్ఞతలు : రేవంత్‌రెడ్డి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా నన్ను ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేకు, కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ కెసివేణుగోపాల్‌కు, రాహూల్‌గాంధీ, ప్రియాంక వధేరాకు ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ ఇంచార్జీ మాణిక్ రావుఠాక్రే, డికెశివకుమార్‌లకు టిపిసిసి అధ్యక్షుడు సిఎల్‌పి నేత రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ కలలు కన్న ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణంకు కృషిచేస్తానని ఆయన ప్రకటించారు. తెలంగాణ ముఖ్య మంత్రిగా పారదర్శకంగా వ్యవహరించి వారి నమ్మకంను నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

**రేవంత్‌రెడ్డి ఇంటివద్ద నెలకొన్న సందడి :** ముఖ్యమంత్రి ప్రకటన కెసి వేణుగోపాల్ చేయగానే రేవంత్ రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద ఎత్తున ఆయన అభిమానులు కొడంగల్ నుంచి ఆయన ఓటర్లు ఇంటికి చేరి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లుపంచుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తంచేశారు.

**రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు :** రేవంత్‌రెడ్డి పేరు ఖరారుకాగానే హోటల్‌లో గత 48గంటలుగా బసచేస్తున్న ఎమ్మెల్యేలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌లో రేవంత్‌రెడ్డి ఉండే గది వద్ద పోలీసులు భద్రతను పెంచారు.

## వారం - వర్జ్యం

తేది : 06-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి రా.3.04, ఉత్తర పూర్తి,
వ.ఉ.11.40-1.28,
దు.ఉ.11.35-12.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**వృషభం :** అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**సింహం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది

**కన్య :** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధిపథంలో పయనిస్తారు. దైవదర్శనం.

**తుల :** నూతన వ్యక్తితో పరిచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. మిత్ర వర్గంలో కొంతమంది మీతో విభేదిస్తారు.

**వృశ్చికం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. దైవ చింతన కలిగి ఉంటారు.

**ధనుస్సు :** ఎదుటి వారికి మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. చేబదుళ్లను అధికంగా చేస్తారు.

**మకరం :** సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన. దైవదర్శనం.

**మీనం :** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 562279
2nd Prize Rs.7000/- 97168
3rd Prize Rs.3500/-
05015 16608 32537 34667 58625
62042 66320 69725 82557 87111
4th Prize Rs.200/-
1075 2186 3168 6963 7838 7931 8826
9384 9421 9661
5th Prize Rs.100/-
1168 1260 1619 2137 2464 5039 5968
6255 8921 9635
6th Prize Rs.50/-
0235 1263 3058 4559 6147 7281 8794
0315 1313 3563 4572 6221 7420 8866
0551 1426 3614 4748 6242 7513 9193
0575 1494 3722 4786 6308 7538 9371
0611 1508 3747 4942 6529 7777 9377
0699 1549 3927 4972 6582 8000 9539
0757 1695 3930 4987 6772 8050 9586
0848 1818 4044 5121 6804 8086 9601
0921 2049 4119 5199 7007 8251 9652
0943 2066 4200 5375 7053 8257 9957
0973 2293 4222 5457 7084 8373
1011 2441 4294 5719 7097 8382
1078 2596 4380 5960 7098 8424
1195 2747 4487 6085 7151 8673
1232 2961 4489 6095 7252 8769

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 635909
2nd Prize Rs.7000/- 65061
3rd Prize Rs.3500/-
03154 10322 19529 29968 39953
45112 50851 51521 58837 83342
4th Prize Rs.200/-
0551 0854 1631 3000 3114 3747 3858
4567 6807 7572
5th Prize Rs.100/-
0187 0813 0865 1804 2601 3285 3608
7745 9095 9567
6th Prize Rs.50/-
0141 1608 3462 4610 5865 7040 8695
0257 1663 3524 4638 5932 7097 8951
0381 2020 3582 4711 5963 7102 9126
0408 2050 3646 5012 5971 7107 9151
0517 2165 3757 5016 6050 7202 9177
0539 2212 3800 5022 6070 7231 9184
0568 2389 3845 5043 6282 7245 9237
0590 2426 4040 5176 6504 7415 9307
0621 2788 4156 5234 6586 7525 9780
0738 2841 4257 5249 6615 7759 9899
0978 2941 4366 5368 6681 7782
1091 3011 4391 5388 6707 7817
1250 3090 4447 5634 7008 7854
1316 3188 4467 5704 7027 8516
1399 3247 4509 5754 7031 8647

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 839737
2nd Prize Rs.7000/- 41335
3rd Prize Rs.3500/-
03791 03820 18802 20337 29008
37986 53652 62853 80224 99946
4th Prize Rs.200/-
0424 2871 3464 3625 4332 4528 5173
8013 8743 9876
5th Prize Rs.100/-
1471 2255 4183 4239 4350 7976 8336
9037 9203 9434
6th Prize Rs.50/-
0089 1426 3185 4234 6258 7815 9036
0178 1490 3283 4303 6260 7943 9211
0187 1594 3318 4521 6520 8077 9253
0200 1848 3483 4663 6543 8089 9267
0222 2013 3556 4712 6646 8163 9520
0388 2126 3588 5046 6746 8222 9658
0521 2171 3658 5594 6894 8242 9663
0635 2311 3698 5677 6953 8412 9699
0930 2377 3935 6000 7024 8470 9794
0961 2545 4091 6010 7110 8494 9949
1008 2711 4170 6047 7329 8561
1081 2886 4177 6064 7443 8586
1109 2920 4220 6075 7510 8767
1210 3114 4222 6079 7529 8798
1327 3125 4229 6144 7690 8825

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 481628
2nd Prize Rs.7000/- 53397
3rd Prize Rs.3500/-
18123 28732 32946 33782 59984
62251 72018 81890 87304 97051
4th Prize Rs.200/-
0753 1241 1930 2657 4249 4329 4884
7053 7801 8703
5th Prize Rs.100/-
2038 4614 4926 5319 5365 6679 8194
8614 8870 9462
6th Prize Rs.50/-
0003 1912 3355 4654 5771 6730 8605
0105 2007 3369 4707 5786 6735 8628
0169 2008 3395 4785 5890 6850 8734
0194 2107 3557 4817 5905 6934 8738
0427 2129 3617 4954 5971 7006 8792
0522 2512 3749 5119 5977 7105 8942
0630 2519 3876 5170 6010 7141 9023
0749 2549 3947 5226 6013 7373 9439
0758 2555 4058 5254 6382 7409 9639
1080 2619 4210 5366 6414 7472 9744
1102 2844 4448 5467 6424 7574
1165 2967 4500 5486 6451 7746
1184 3107 4601 5505 6559 7966
1321 3341 4630 5535 6599 8357
1669 3345 4634 5645 6703 8565

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 276263
2nd Prize Rs.7000/- 04271
3rd Prize Rs.3500/-
09366 09548 22983 30171 33481
40599 53404 73903 75103 97561
4th Prize Rs.200/-
0871 1131 2042 3904 4177 7965 9167
9340 9649 9922
5th Prize Rs.100/-
0966 1286 1380 1614 2266 3960 5510
6869 6908 7582
6th Prize Rs.50/-
0164 1546 3118 5137 7267 8328 9311
0167 1747 3218 5191 7271 8331 9338
0180 1796 3239 5195 7307 8367 9394
0184 1877 3448 5289 7488 8428 9722
0288 1987 3505 5341 7568 8445 9728
0448 2024 3598 5343 7599 8505 9743
0462 2114 3947 5401 7674 8624 9762
0510 2204 3966 5580 7700 8831 9820
0786 2207 4125 6270 7709 8835 9901
0854 2396 4157 6451 7788 8851 9972
1143 2502 4258 6763 7929 8871
1171 2579 4400 6983 7979 8974
1235 2864 4542 7030 8071 9045
1311 2950 4668 7048 8253 9132
1391 2973 4678 7139 8319 9210

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 187586
2nd Prize Rs.7000/- 90216
3rd Prize Rs.3500/-
01414 08353 16468 35402 39987
60582 77562 83755 93147 96794
4th Prize Rs.200/-
0243 0690 1910 2248 2444 5777 6808
7222 9364 9898
5th Prize Rs.100/-
0008 0141 0788 1347 2405 4259 4864
5728 6960 8494
6th Prize Rs.50/-
0207 1740 3545 4914 5818 7092 8498
0261 1916 3677 5054 5829 7160 8609
0267 2011 3718 5145 5838 7479 8720
0350 2101 3818 5149 6023 7503 8725
0445 2366 3989 5154 6061 7512 8740
0720 2392 4043 5158 6103 7642 8804
0806 2533 4088 5168 6373 7701 9175
0919 2598 4309 5173 6406 7992 9423
1108 2629 4312 5249 6422 8054 9607
1296 2705 4343 5352 6440 8058 9664
1304 2897 4434 5359 6737 8121
1312 3023 4525 5420 6876 8179
1506 3088 4650 5435 6932 8261
1592 3422 4711 5533 6994 8396
1693 3526 4812 5572 7055 8405

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 315223
2nd Prize Rs.7000/- 20243
3rd Prize Rs.3500/-
01455 02007 24414 24650 29348
61591 62148 64438 77199 82086
4th Prize Rs.200/-
0181 0708 1604 1718 1806 5548 5677
6151 8881 9626
5th Prize Rs.100/-
2044 2172 3695 3737 4467 5341 7245
7915 8075 9221
6th Prize Rs.50/-
0145 1932 3189 4379 5058 7159 8845
0152 1976 3355 4392 5221 7309 9051
0673 2197 3435 4446 5343 7396 9225
0752 2302 3477 4490 5367 7442 9250
0788 2462 3588 4511 5674 7485 9256
1062 2596 3648 4541 5679 7537 9565
1089 2614 3865 4575 6023 7559 9645
1151 2616 3948 4619 6135 7870 9738
1194 2689 3964 4688 6389 7906 9765
1249 2829 4022 4711 6420 8151 9902
1346 2890 4141 4719 6564 8411
1424 2898 4221 4851 6603 8453
1583 2928 4276 4936 6623 8457
1726 2937 4298 4945 6900 8711
1735 3056 4304 4950 7016 8712

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 913133
2nd Prize Rs.7000/- 62564
3rd Prize Rs.3500/-
01761 02080 18307 30792 39379
61165 75716 77055 89895 90043
4th Prize Rs.200/-
1805 2252 2794 3738 4167 5406 7452
8345 8507 9286
5th Prize Rs.100/-
2140 2262 3417 4146 6045 7830 8225
9594 9958 9970
6th Prize Rs.50/-
0106 1572 3154 4762 5726 7715 9243
0130 1699 3283 4849 6069 7757 9409
0202 2047 3515 4943 6127 7809 9484
0266 2131 3870 4979 6251 7824 9494
0422 2233 3898 5253 6391 7833 9502
0428 2326 3946 5282 6393 7840 9676
0452 2378 3973 5287 6539 7851 9811
0720 2526 4080 5305 6753 8417 9837
1146 2668 4109 5313 6784 8450 9925
1265 2720 4292 5328 6878 8678 9985
1313 2893 4301 5337 6936 8722
1329 2974 4494 5472 7048 8737
1393 2981 4584 5541 7147 9171
1457 3112 4610 5561 7508 9182
1569 3137 4680 5579 7677 9227

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 653600
2nd Prize Rs.7000/- 44830
3rd Prize Rs.3500/-
04379 05707 12225 23878 34126
55328 57711 60236 84940 95704
4th Prize Rs.200/-
1676 1731 2198 3006 3625 4516 5023
5175 7086 9886
5th Prize Rs.100/-
0109 1114 1974 2637 4807 5327 5822
5922 6974 9686
6th Prize Rs.50/-
0222 1095 2160 3932 5618 7037 8894
0333 1202 2274 3958 5926 7187 9112
0360 1326 2386 4213 5971 7303 9134
0394 1393 2515 4255 6054 7353 9218
0485 1721 3000 4293 6182 7655 9331
0519 1767 3010 4426 6331 7782 9525
0578 1773 3031 4429 6496 7989 9568
0592 1834 3048 4435 6582 7992 9826
0598 1875 3351 4682 6590 8116 9926
0764 1907 3494 4936 6612 8141 9972
0836 1961 3674 4945 6756 8174
0867 2009 3731 5132 6822 8282
0956 2068 3750 5203 6928 8328
0999 2116 3779 5497 7014 8393
1074 2133 3829 5577 7032 8562

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 734336
2nd Prize Rs.7000/- 54998
3rd Prize Rs.3500/-
18930 24405 26761 36634 43154
53076 60334 70004 70747 94448
4th Prize Rs.200/-
0462 4038 4289 6550 6664 6708 8751
9198 9452 9918
5th Prize Rs.100/-
0811 0894 1431 2497 4187 5468 7060
7955 8236 9861
6th Prize Rs.50/-
0179 1177 2343 3873 5982 7697 8789
0219 1214 2528 3931 6065 7709 8886
0274 1299 2554 3989 6492 7744 8929
0353 1366 2669 4161 6530 7783 8957
0492 1370 2676 4420 6671 8075 9253
0575 1417 2880 4432 6705 8189 9351
0661 1538 2896 4575 6750 8292 9396
0666 1585 3168 4918 6842 8293 9705
0705 1602 3351 5054 6844 8318 9732
0726 1701 3374 5143 6980 8343 9763
0841 1706 3404 5180 7249 8347
0870 1708 3557 5258 7385 8441
0922 1855 3583 5800 7458 8476
1089 2109 3727 5927 7554 8675
1165 2248 3797 5969 7573 8723

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 546268
2nd Prize Rs.7000/- 57621
3rd Prize Rs.3500/-
13289 24114 35752 46848 68108
68638 79222 79909 81319 92254
4th Prize Rs.200/-
1192 1515 1705 2734 6950 7422 8025
8026 8325 9519
5th Prize Rs.100/-
0761 4831 7372 7498 7611 7951 9277
9450 9563 9954
6th Prize Rs.50/-
0000 1532 3137 4748 6201 7524 8966
0025 1600 3305 4795 6204 7544 9007
0229 1747 3337 4806 6228 7613 9152
0236 1812 3513 4890 6230 7623 9180
0287 1878 3611 4911 6338 8004 9208
0564 1981 3831 5118 6452 8028 9630
0609 2047 4049 5137 6472 8099 9669
0697 2092 4362 5232 6495 8141 9777
0732 2485 4395 5381 6567 8480 9896
0736 2517 4398 5406 6822 8544 9967
1047 2636 4413 5770 7261 8587
1099 2920 4470 5879 7288 8607
1100 2930 4516 5952 7314 8729
1322 2935 4555 5974 7462 8883
1333 3035 4572 5983 7499 8930

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 434942
2nd Prize Rs.7000/- 67645
3rd Prize Rs.3500/-
12570 23903 34244 45673 56844
67309 67837 78823 89449 91447
4th Prize Rs.200/-
1145 4274 4463 4758 4944 6692 6746
8601 8857 9742
5th Prize Rs.100/-
0108 0313 0749 2441 2669 3222 4125
5011 5870 5910
6th Prize Rs.50/-
0111 1140 2868 5052 6288 8257 9246
0175 1172 2946 5143 6298 8308 9399
0276 1334 3001 5196 6781 8396 9441
0281 1451 3302 5325 6986 8478 9500
0367 1463 3444 5350 7077 8540 9503
0438 1472 3467 5412 7185 8660 9799
0457 1478 3835 5431 7227 8696 9814
0479 1928 3987 5495 7615 8785 9893
0484 1953 4182 5632 7834 8792 9991
0534 2022 4238 5647 7869 8824 9993
0605 2086 4300 5695 7934 9085
0692 2298 4421 5747 8137 9157
0776 2402 4850 5795 8156 9210
0793 2763 4949 6073 8204 9211
0846 2764 5051 6136 8222 9242

# మిచౌంగ్ తుపాను భీభత్సం - కుదేలైన అన్నదాత

## నేలకొరిగిన కొబ్బరి, అరటి, మునగ పంటలు





విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

### - అప్రమత్తమైన అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్షనేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను భీభత్సం సృష్టించడంతో ఈదురు గాలులకు అధిక వర్షపాతంతో కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లోని వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిపోయి నష్టపోగా, పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్థంభాలు విరిగిపోయి విద్యుత్కు అంతరాయం కల్గింది. అధికారులు అప్రమత్తమై సకాలంలో సహాయక చర్యలు చేపట్టారు. కాట్రేనికోన మండలం కొప్పికుంట గ్రామంలో విద్యుత్ వైర్లపై విరిగిపడిన కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు, కొప్పికుంట కుంట గ్రామంలో ఒక పెంకుటిల్లుపై పడిన కొబ్బరిచెట్లులను కోత మిషన్లతో రెస్క్యూటీమ్ తొలగించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడం వల్ల సావరం విద్యుత్ నగర్ రోడ్లన్నీ జలమయంగా మారాయి. ప్రజలు బయటకు రావాలంటే ఈ రోడ్లపై చాలా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలిసిన మున్సిపల్ కమీషనర్ వి అయ్యప్ప రాయుడు మంగళవారం నీట మునిగిపోయిన రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయించి నీటిని మళ్లించే ఏర్పాట్లు చేస్తానని తెలియజేశారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తొందర్లోనే డ్రైనేజీ నిర్మాణం చేపడతామని తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అతలాకుతలం అయ్యింది.ఎడతెరిపి లేని వర్షాలు, బలమైన గాలులు జిల్లాను గత మూడు రోజులుగా కుదిపేస్తున్నాయి. జిల్లాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ మిచౌంగ్ తుఫాను రైతులను కోలుకోని దెబ్బతీసింది. మరోవైపు సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ప్రత్యేకాధికారి జయలక్ష్మి, కలెక్టర్ హిమాన్షు పలువురు ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో పంట రైతులను ఆదుకునేందుకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టారు. రాజోలు ప్రాంతంలో టోర్నడో ఏర్పడటంతో స్థానికులు కలవరం చెందారు. తుఫానుతో సముద్ర తీరంలో అలల ఉద్భృతి ఆందోళన కలిగించింది. దాదాపుగా పది అడుగుల ఎత్తు వరకూ కెరటాలు ఎగసిపడుతున్నాయి. దీనికితోడు శబ్దం కూడిన గాలులతో సమీప గ్రామాల్లో కూడా కలకలం రేపింది. అయితే ముందస్తు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎసి్ప శ్రీధర్ అధికార యంత్రాంగంని అప్రమత్తం చేశారు. తుఫాను రక్షణ ప్రత్యేకాధికారి జయలక్ష్మి పరిస్థితులను సమీక్షించారు. తుఫాను ప్రభావంతో ఆదివారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుసు్తన్న భారీ వర్షాలు, వీసు్తన్న ఈదురుగాలులకు వరిచేలు నేలకొరిగాయి. అంబాజీపేట అమలాపురం, అయినవిల్లి, మామిడికుదురు తదితర మండలాల్లో కోత కోసిన పనలతో ఉన్న వరిచేలు భారీ వర్షాలకు పూర్తిగా ముంపు బారిన పడ్డాయి. జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేయగా 60వేల ఎకరాల్లో ఇంకా వరి కోతలు పూర్తి కావాల్సి ఉంది. కళ్లాల్లో ఉన్న ధాన్యం రాశులు కూడా ఈ వర్షాలకు మొలకలు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 30వేలు పైనే పెట్టుబడి అయిందని పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్లతో అన్నదాత కోలుకోలేని దెబ్బ తగులుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం తమను ఆదుకోవాలని పంట నష్టపరిహారం, ఇన్పుట్ సబ్సీడీ ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం దళారులు అయిన కాడికి దండుకోవడానికి చూస్తారని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం రంగు మారినా, మొలక వచ్చినా తేమ శాతం కూడా ఉన్న నిబంధనలు సడలించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. పంట పొలాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. అల్లవరం మండలం రెల్లిగడ్డలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటను రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మితో కలిసి పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పి.గన్నవరం నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పరిశీలించారు. మామిడికుదురు మండలం నగరం గ్రామంలో అధికారులతో కలిసి పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా వెంటనే కొనుగోలు చేసి, మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బలమైన గాలులకు కొన్ని చోట్ల వృక్షాలు, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సఖినేటిపల్లి మండలం మోరి గ్రామం శ్రీ మునేలమ్మ తల్లి ఆలయం వద్ద తుఫాన్ భీభత్సం వల్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ముంపు ప్రాంతాల్లో డ్రైనులోని తూడు, గుర్రపు డెక్కను ప్రభుత్వ యంత్రాంగం, ఉపాధి హామీ పథకం కింద కూలీలు ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. ట్రాన్స్కో, రోడ్ల భవనాలు, పంచాయతీలు, రెవెన్యూ తదితర శాఖల ద్వారా సహాయక చర్యలను ముమ్మరం చేశారు.

# తిరుమల సమాచారం

## అయోధ్యకాండ అఖండపారాయణంతో మార్మోగిన తిరుమల గిరులు



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తెల్లనిమంచుతెరల నడుమ,శేషగిరులే హిమగిరులను తలపిస్తున్న వేళ మంగళవారం ఉదయం లోకకల్యాణార్థం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ అఖండపారాయణం సాగింది. అయోధ్యకాండ లోని 14వ సర్గ నుండి 17వ సర్గ వరకు ఉన్న మొత్తం 186 శ్లోకాలను వేదపండితులు ఉదయం 7గంటల నుండి 9గంటలవరకు నిరంతరాయంగా పారాయణం చేశారు. యోగ వాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చని తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు నిరూపితమైందన్నారు. ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారంలో కోట్లాదిమందిభక్తులు ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు రామానుజాచార్యులు, అనంత వేణుగోపాల్, మారుతి, మధుసూదన్ తెలిపారు.

## శ్రీవారి అనుగ్రహంతోనే జలాశయాలకు నీరు

### - డ్యామ్‌ల గేట్లు ఎత్తివేసిన టిటిడి అధికారులు



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఎడతెరపి లేకుండా గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వరదతో నిండుకున్న తిరుమలలోని జలాశయాలను మంగళవారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ5 శ్రీహరి,విఎస్ఒ నందకిశోర్‌తో కలసి ఛైర్మన్ సందర్శించారు. స్వామివారి అనుగ్రహంతో భారీగా కురిసిన వర్షానికి జలాశయాలు నిండుకోవడం, గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం,ఆకాశగంగ డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌లను కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

## అత్యున్నత ప్రమాణాలతోనే నాణ్యమైన రుచికర అన్నప్రసాదాలు

### - టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షమందిభక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా,నాణ్యతతో అన్నప్రసాదాలు టిటిడి అందిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో ..నాణ్యతతో అన్నప్రసాదాలు తయారుచేసి అందించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టిటిడి ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేయడం మంచిదికాదన్నారు. ఇది దుష్ప్రచారం మాత్రమేనని, దాదాపు 700మంది ఉన్న హాల్‌లో కేవలం 15మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం అనుమానం కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు టిటిడిపై చిన్నఫిర్యాదు కూడా లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాధారణంగా కొండకు వచ్చిన భక్తుల్లో ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కోరకంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరూ సంయమనంతో ఉండాలని, అన్నప్రసాదంలో ఏదేని పొరబాట్లు జరిగిఉంటే సరిదిద్దుకుంటామని ఛైర్మన్ భూమన వెల్లడించారు. అంతేగానీ రుచికరంగా, శుభ్రంగా అన్నప్రసాదాలను అందించడం జరుగుతోందన్నారు.

## 16 నుండి పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీనివాస కల్యాణం

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 16వతేదీ నుండి 19వరకు పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల శ్రీనివాస కల్యాణాలు నిర్వహించనున్నారు. టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిసెంబర్ 16వతేదీ పాలకొల్లు మండల కేంద్రంలోని పెనుమాడం రోడ్డులో ఉన్న ఆర్ఆర్ రైస్‌మిల్ మైదానంలో శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 17వతేదీ యలమంచిలి మండలం కట్టుపాళెం గ్రామంలోని కోదండరామాలయం పక్కన ఖాళీస్థలంలో శ్రీవారి కల్యాణం,

18వతేదీ తణుకు మండలం దువ్వగ్రామంలోని శశి సెకండరీ పాఠశాల మైదానంలో స్వామివారి కల్యాణం, 19వతేదీ తాడేపల్లిగూడెం మండలంలోని పడాల మార్కెట్ యార్డులో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు.

తిరుమల ఆలయంలో జరిపించే తరహాలోనే నాలుగుచోట్ల స్థానిక భక్తుల సౌకర్యార్థం టిటిడి ఈ కల్యాణాలు జరిపిస్తుంది.



## మిచౌంగ్ తుపాన్‌తో డిస్కంకు రూ.13కోట్లు నష్టం

### విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన చిత్తూరు, తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం చేసినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు తెలిపారు. ఆయన నెల్లూరు జిల్లాలోనే ఉండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, చెట్లు విరిగి సరఫరా ఆగిపోవడం ప్రాంతాలను పరిశీలించారు. మంగళవారం ఈ పనులను పరిశీలిస్తూ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకోసం కర్నూలు, అనంతపురం, కడప సర్కిళ్ళ నుండి 360మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు నెల్లూరు సర్కిల్‌కు చేరుకున్నా యన్నారు. భారీ వర్షాల కారణంగా సంస్థ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లోని 6పట్టణాలకు, 1,119గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు.సంస్థ పరిధిలోని 33 కెవి సబ్‌స్టేషన్లు 305, 33కెవి ఫీడర్లు 184,11కెవి ఫీడర్లు 1,220 మరమ్మతుకు గురయ్యాయని, 33 కెవి విద్యుత్ స్తంభాలు 835, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బ తినడంతో 11.52లక్షల విద్యుత్ సర్వీసులు, 1,56లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసుల సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. కొంతవరకు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టామని, నేటి సాయంత్రానికి అన్నిచోట్లా సరపరా పునరుద్ధరణ పనులు పూర్తిచేస్తామని సంతోషరావు తెలిపారు. ప్రజలు విద్యుత్ స్తం భాలను తాకవద్దని, విద్యుత్ లైన్లక్రింద నిలబడ వద్దని సూచించారు.

## నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ వర్షాలకు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. 17శాతం తేమ ఉందనే సాకుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటంతో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే రెండవపంటగా సాగుచేసిన అపరాలు వర్షాలకు నీటమునిగి మొక్కలు కుళ్ళిపోయాయని రైతులకు ఉచితంగా అపరాల విత్తనాలు అందించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా గతంలో హుద్‌హుద్, తిత్లీ తుఫాన్‌లు వచ్చినపుడు టిడిపి ప్రభుత్వం హెక్టారుకు వరికి రూ.20వేలు, అరటికి రూ.30వేలు, పత్తికి రూ.15వేలు, మామిడికి రూ.30వేలు చొప్పున పరిహారం ఇవ్వగా ప్రస్తుత వైసిపిప్రభుత్వం తక్కువ పరిహారం ప్రకటించటం శోచనీయమన్నారు. వరికి హెక్టార్‌కు రూ.30వేలు, అరటికి రూ.40వేలు, మిమిడికి రూ.40వేలు, పత్తికి రూ.20వేలు పరిహారంగా ఇవ్వాలని ఆంక్షలు సడలించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వెంకట్రావ్ డిమాండ్ చేసారు.




గన్నవరం నియోజకవర్గంలో నీటమునిగిన వరిపనలు

## తిరుమలలో నిండుకుండలా జలాశయాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్‌తో నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోని ఐదు ప్రధానజలాశయాలు వరదనీటితో పూర్తిగా నిండుకున్నాయి. ఎడతెరపి లేని భారీ వర్షాలకు తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ,పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాలు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరుతోంది. సోమవారం సాయంత్రానికే జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా ఉన్నాయి. మంగళ వారం తెల్లవారుజామున 1.05గంటల ప్రాంతం లో గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లును తెరిచి నీటిని బయటకు వదలిపెట్టారు. గత రెండురోజులుగా తిరుమలలో 24సెంటీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి అలిపిరిలో నవంబర్ 23వతేదీ నుండి చేపట్టిన శ్రీనివాస అనుగ్రహ దివ్యవిశేష హోమంతో ఆరోజు నుండే స్వామివారి అనుగ్రహంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం మిచౌంగ్ తుఫాన్ బాపట్ల వద్ద తీరం దాటడంతో ఉదయం నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి,తిరుమల,శ్రీకాళహస్తి,సత్యవేడు ప్రాంతాల్లో వర్షం తగ్గుముఖం పట్టింది. మధ్యాహ్నం 3గంటలకు సూర్యుడు కనిపించాడు. తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. దీంతో గేట్లను తెరిచి నీటిని వదిలారు. గోగర్భండ్యామ్‌లోనే నిండిన నీటితో తిరుమల అవసరాలకు నాలుగైదునెలలు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. పాప వినాశనం గేట్లు మంగళవారం తెల్లవారుజామున తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయమ్ కూడా 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండుకుంది. ఈ గేట్లను తెరిచారు. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలా శయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపు నీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ,అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ రెండు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14, 304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం.ఈ జలాశయాలు నిండుకోవడంతో రానున్న ఏడాదిన్నర వరకు నీటిసమస్యతలెత్తే అవకాశం లేదు. కాగా తిరుమలకు తాగునీటి అవసరాలకు తెలుగుగంగ నుంచి కూడా 18నుంచి 20లక్షల గ్యాలన్లనీటిని సరపరాచేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. 2014వ సంవత్సరం తరువాత మళ్ళీ ఇప్పుడు తిరుమలలోని జలాశయాలన్నీ వరదనీటితో నిండుకోవడంతో టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భక్తులసంఖ్య రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తుండటంతో నీటివాడకం కూడా అధికంగానే ఉంది. తిరుమలలో మంచినీటి సమస్య ఇబ్బం దులు తప్పినట్లేనని టిటిడి అధికారులు భావిస్తున్నారు.



## తుపాన్ బాధితులకు అన్ని సదుపాయాలు

### రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా



**మచిలీపట్నం(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ బాదితులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సదు పాయాలు కల్పించాలని కృష్ణాజిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్రగృహనిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. మంగళవారం మచిలీపట్నంలోని కలెక్టర్ చాంబర్‌లో ఆయన కలెక్టర్ రాజబాబుతో తుఫాన్ సహాయకచర్యలపై సమావేశమయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీశా మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తగు సూచలను సలహాలు ఇవ్వాలన్నారు. ఎద్దైనా ఇబ్బంది కలిగినట్లు అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్యకార గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ స్తంబాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున విద్యుత్‌శాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, ఆరోగ్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విపత్కర పరిస్థితులు వస్తే వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలని సూచించారు. జిల్లాలో తుఫాన్ ప్రభావం 7తీరప్రాంత మండలాల్లో ఎక్కువగా ఉందని, 67సహాయపునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అహారం, మంచినీటి వసతితోపాటు, టాయ్‌లెట్స్ వంటి కనీస సౌకర్యాలు అందిస్తున్నట్లు కలెక్టర్ రాజబాబు వివరించారు.

## తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### - కడియం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను తీవ్రతను ఎదుర్కొనుటకు జిల్లా యంత్రాంగం శుక్రవారం నుండి పూర్తి స్థాయిలో సమాయత్త ం అయ్యిందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం మద్యాహ్నం కడియం మండలం మురమండ గ్రామంలో ఆర్డీఓ కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో ముఖాముఃసంభాషించారు. వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాటా్లడారు. వాతావరణ శాఖ హెచ్చరిక అందిన వెంటనే జిలా్ల యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. వివిధ శాఖలు చేపట్టాల్సిన పనులను స్పష్ట్టంగా తెలియజేసి, క్షేత్రస్థాయికి పంపడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా రెవెన్యూ డివిజినల్ కార్యాలయాలు, అన్ని మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ అప్రమత్తం చేసు్తన్నట్లు పేర్కొన్నారు. కళ్ళాలలో ధాన్యం ఉండటంతో అయోమయ స్థితిలో ఉన్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వ్యవసాయ, పౌర సరఫరాల సంస్థకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మిల్లుల్లకి చేరే్చ విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా కోతలు పూర్తి చేసిన ధాన్యం నిల్వ ఉంటే వ్యవసాయ సహాయకుని ద్వారా, లేదా కంట్రోల్ రూంకి సమాచారం అందించాలని కోరారు. నేడు తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం నుండే మిచౌంగ్ తుఫాను తీవ్రత దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి, రైతుల్లో భరోసా కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. కడియం మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితులను తనిఖీ చేశారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం, మానవ, జంతు ప్రాణ నష్టం జరగరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. అన్ని మండలాల్లో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే క్రమంలో రహదారుల క్లియరెన్స్ బృందాలు, విద్యుత్ పునరుద్ధరణ బృందాలు జేసిబిలు, ట్రాక్టర్లు, విద్యుత్ రంపాలు తదితర సామాగ్రితో సిద్ధంగా ఉన్నాయన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, యదాస్థితిలో మిల్లులకు పంపనున్నట్లు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు కోతలు చేయరాదని రైతులకి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎ.చైత్ర వర్షిణి, తహసీల్దార్ ఎం.సుజాత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి ఫలితాలు లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

- గేథే

# చదువులను మార్చాలి!

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు. మన విద్యాలయాల్లో ఎంతోకొంత మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతోఉజ్వల భవిష్యత్తును పొందవలసిన విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతున్నాయి. ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావి భారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు, ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సినదివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నారు. కని పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక కారణాలు పైకిఎన్ని కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 నుంచి 2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్భైరెండువేల అరవైమంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది. దేశంలో ప్రతిగంటకు సగటున ఒకవిద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది. పది, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతోపాటు పోటీపరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటి, మెడిసిన్ లాంటి సీట్లు పొందిన వారు సైతం ఈచదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య ఐఐటిలో చదువుతున్న హైదరాబాద్ విద్యార్థి విశాఖపట్నం వెళ్లిసముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆతర్వాత మరొక విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటిలో ఇప్పటివరకు 39మంది విద్యార్థులు కేంద్రీయ ఇండస్ట్రీయల్‌లో 25 మంది, ఎన్‌ఐటిలో 25 మంది, ఐఐఎంలో నలుగురు, ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార విభాగాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధానమంత్రి నరేంద్రమోడీని సైతం కదలించాయి. పరీక్ష ఒత్తిడిని ఎలాఎదుర్కోవాలనే తెలియ చేస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు ఒత్తిడి ఎలాతట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలతో విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులు ఎందరోఉన్నారు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద, తక్షశిల తదితర ప్రతిష్టాకరమైన విశ్వవిద్యాలయ పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాలనుంచి విద్యార్థులు తరలి వచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్‌బడులు అంతగా ఉండేవి కావు. ఏదోఒకటి, రెండుఉన్నా వాటినిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపే వారు. కానీ రానురాను ఒకవిద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. విధానాలు, ఆలోచనలు ఎన్నోఉన్నాయి. కానీ అమలుకు నోచుకోవడం లేదు. ఫలితంగా ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొకపక్క పిల్లలచదువులకై తల్లిదండ్రులకు అంతకంతకు ఆరాటం, ఆసక్తిపెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. అందు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటేవిస్తు పోవాల్సి వస్తుంది. కార్పొరేట్ కాలేజీల్లో చదివించితే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనేప్రచారం పెరిగిపోయింది. మరొకపక్క ఇంజినీరింగ్ ఐఐటి మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించిన పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధి లభించడం చూస్తున్న తల్లిదండ్రులు తమపిల్లలకు కూడా అలాంటి జీవన సుఖాన్ని అందించాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడంలో కొన్ని కార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఈపరిస్థితుల్లో పిల్లలపై పెరుగు తున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక నలిగినలిగి టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ బలవంతపు చావుల నుంచి విద్యార్థిలోకాన్ని బయటపడేసేందుకు పాలకులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.

> ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.



శామ్యూల్ జాన్సన్

> రాజుచేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్ని పాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### ఒడిదుడుకులను తట్టుకోవాలి

నిజమే తెలంగాణా కొత్త ప్రయాణమే చేయాలి. ఒక ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన పార్టీ తన రెండవ ప్రభుత్వకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలతో తన కనెక్షన్‌ని కోల్పోయారు అందుకేనేడు ఈపరిస్థితి ఉన్నదిఅయితే ముఖ్యంగా దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు పార్టీ అనునాయులకే దక్కాయి అనే ప్రచారం విస్తృతంగా ప్రజలలో జరగడం కూడా తెరాస పార్టీ ఓటమికి ముఖ్యకారణంగా తెలుస్తుంది. హైదరాబాద్ అభివృద్ధిపైనా పెట్టినదృష్టి గ్రామీణ ప్రాంత ప్రజలతో సంబంధాలు నెరపడంతో విఫలం అవ్వడం కూడా ఒక కారణం. అంతేకాదు ఉద్యమ సమయంలో ప్రముఖపాత్ర పోషించిన పౌరసంఘాలు సామాజికవేత్తలను రాష్ట్ర అభివృద్ధిలో భాగం చేయకపోవడం అంతేకాదు కనీసం కలిసేందుకు కూడా ప్రయత్నం చేయకపోవడం హరగోపాల్ సహా వివిధ ప్రజాసంఘాల నేతలపైన ఉపా కేసులు పెట్టడం విద్యార్థులకు నోటిఫికేషన్ ఇచ్చిన లీకేజీల పరంపర కొనసాగడం కూడా ముఖ్యకారణం.

-భారత అవినాష్, జనగామ

### ఉద్యమకారులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతభారతరత్న, డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ మూడులో చిన్నరాష్ట్రాల ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఆ ఒక్కమాట స్ఫూర్తితో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోపాల్గొనిన దళితతెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర మూడోవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలి, నిధులు కేటాయించాలి. సంక్షేమ పథకాలను ప్రారంభించాలి. వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈమధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమేకాదు. నేటియువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడంమరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్టు చాలా ప్రత్యేకంగా ఉండేది. కానీ నేడువేసే టాటూలలో రకరకాల ఫిగ్మెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఈఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

- ఎన్.రాజేష్, నల్గొండజిల్లా

### ఎన్నికలలో గెలుపు

కెసిఆర్ పాత సచివాలయపు వాస్తు బాగులేదని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి కొత్త సచివాలయాన్ని నిర్మించారు. చిన్నజీయర్‌స్వామితో కలిసికొన్నిసార్లు, ఆయనను వదిలేసి కొన్నిసార్లు యాదాద్రి నరసింహస్వామిని దర్శించారు. కోట్లు ఖర్చు చేసి ఆ ఆలయాన్ని బహుఅందంగా పునర్నిర్మించారు. మరెన్నో పూజాపునస్కారాలు చేశారు. అయినా ఎన్నికల్లో ఘోర పరాజయంపొందారు. ఎన్నికల్లో గెలవటానికి వాస్తు, జ్యోతిష్యం, ఆలయదర్శనాలు, పీఠాధిపతుల ఆశీర్వాదాలు తోడ్పడుతాయా? పోనీ కెసిఆర్‌కు పరిపాలన దక్షత లేదనగలమా? తలలు పండిన రాజకీయ నిపుణులే కెసిఆర్ మంచి పరిపాలనా దక్షత కలవాడని అంటారు. మరి ఎందుకు ఓడారు? గెలుపునకు ఉపకరించేవి సత్యం, ధర్మం, సేవాభావమని పెద్దలంటారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చటం, అత్యధిక ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అవినీతిరహితంగా అమలు పరచడం, అహంకారాన్ని వదలి సద్విమర్శను సంతోషంగా స్వీకరించడం ఇలాంటివి విజయాన్ని చేకూర్చిపెట్టగలవు.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురం జిల్లా

### శాంతిభద్రతలు

ఎంత అభివృద్ధిచేసినా, మరెన్నిసంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అన్నీబూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. శాంతిభద్రతలు లోపిస్తే అరాచకం ప్రబలుతుంది. ప్రస్తుతం కొన్నిరాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలు ఇందుకు అద్దంపడుతున్నాయి. కొందరుసభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. వాళ్లు తప్పు చేస్తున్నట్లు వాళ్లకు తెలుసు. కానీ వాళ్ల నాయకుడి మెప్పుపొందడం కోసం ఇలా ప్రవర్తిస్తున్నారు. కొన్ని సంఘటనలు జరుగుతున్నప్పుడు యావత్ భారతదేశాన్ని ఆలోచింపచేస్తోంది. అరాచకాన్ని కట్టడి చేయనప్పుడు ప్రభుత్వాలుఉండి లాభమేమిటి? అధికార పార్టీ సేవలో పులకించిపోతున్న పోలీసులు శాంతిభద్రతలను గాలికి వదిలేస్తున్నారు. యుగాలు మారినా, మానవ మృగాలు మాత్రం మారటం లేదు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో ఈవారం ప్రారంభంనుంచి మార్పు కనిపిస్తుంది. ఎండ తీవ్రతతగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది. ఉదయం 7 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుంటుంది. దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనడ్రైవర్లకు ఇబ్బందులు కలగడమే కాక జాతీయ రహదారులుమరింత ప్రమాదమయ్యాయి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# అంబేద్కర్ మార్గమే రాజ్యాధికారానికి దిక్సూచి

తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలా ఉంది. అయితే ఇప్పుడు వారు సామాజిక న్యాయం చేస్తాం అంటున్నారు. దళితులు, స్త్రీలు, మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు. దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుక క్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయనపాదయాత్రలో వాళ్లుపాల్గొన్నారు. అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది.



డాక్టర్
కత్తి పద్మారావు

భారతదేశంలో 140 కోట్ల మందిని ప్రభావితం చేసే ఎన్నికలు ఇప్పుడు జరిగాయి. ఈ ఎన్నికలు 2024 ఏప్రిల్ లో జరిగే భారతపార్లమెంటు ఎన్నికలకు సెమీ ఫైనల్స్ అని చెప్పుకుంటున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికలలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది. రాజ స్థాన్‌లో బిజెపికి 115 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 69 వచ్చాయి. మధ్యప్రదేశ్‌లో 163బిజెపికి రాగా కాంగ్రెస్‌కు 66 వచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో 54 బిజెపికి కాగా, 35కాంగ్రెస్‌కు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు 64 సీట్లు రాగా బిఆర్‌ఎస్‌కు 39, బిజెపికి ఎనిమిది వచ్చాయి. ఇకపోతే ఓట్లశాతం కాంగ్రెస్‌కు 39.40 శాతం, బిఆర్‌ఎస్‌కు 37.35 శాతం, బిజెపికి 13.90శాతం ఉంది. రాజ స్థాన్‌లో ఓటింగ్‌శాతం బిజెపి 41.69శాతం, కాంగ్రెస్ 39.53 శాతం, ఇతరులు 18.78శాతంగా ఉంది. అలాగే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 48.55శాతం, కాంగ్రెస్ 40.40శాతం, ఇతరులు 11.05 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌కి వస్తే బిజెపి 46.27శాతం, కాంగ్రెస్ 42.23 శాతం, ఇతరులు 11.5శాతంగా ఉంది ఈ ఎన్నికల ఫలితాలను కనుక మనంచూస్తే అంతకు ముందు వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ కు భిన్నంగా కనిపిస్తుంది. తెలంగాణ విషయానికి వస్తే కెసిఆర్ కుటుంబ పాలనను, తెలంగాణ ప్రజలు తిప్పికొట్టారు. ఆయన అంతర్గతంగా వెలమలను కూడా ఆర్గనైజ్ చేసి వెలమల సామ్రాజ్య పత్యంగా నడిపాడు. కులం, కుటుంబం ఈ రెండే రాజకీయ నాయ కుల వ్యక్తిత్వాలను భారతదేశంలో విధ్వంసం చేశాయి. కెసిఆర్ ఒక ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఉద్యమ నాయక లక్షణాలన్నీ అంతరించిపో యాయి. ఒకనాడు మోడీని ఎదిరించిన ఒక ముఖ్యమంత్రిగా భారత దేశానికి వచ్చాడు. అప్పుడు బిజెపియేతర ముఖ్యమంత్రులు అందరూ కెసిఆర్‌ను అభినందించారు. నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు బానిస అని, మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని, భారతదేశాన్ని అదానీ గ్రూపులకు అమ్ముతున్నాడని, కాంగ్రెస్ కూడా నిలవేయలేనంత బలంగా మోడీని నిలవేశాడు. భారతదేశం మొత్తం ఒక్కసారిగా కెసిఆర్‌వైపు చూసింది. మోడీని నిలవేయగలిగిన ఒక ముఖ్యమంత్రి తెలంగాణ నుండి వచ్చాడు అని. నిజానికి కెసిఆర్ తెలంగాణ సెంటిమెంటుని దెబ్బకొట్టి బిఆర్‌ఎస్ పెట్టినప్పు డే తెలంగాణ ప్రజల హృదయాలనుండి అప్పుడే తొలగపోవడంప్రారంభించాడు. అంతర్గతంగా వెలమ పారిశ్రామిక, భూస్వాములు, తెలంగాణ సంపదనంతా తమ కులం దురాక్రమించడానికి అనేక వ్యూహాలు రూపొందించారు. నిజానికి ధర్నాచౌక్‌ను పరిపాలనకు వచ్చిన వెంటనే మూసివేయడంతో ఆయన అప్రజాస్వామిక, నియంతృత్వపాలనా బయటకు వచ్చేసింది. ప్రజలకు మాట్లాడే హక్కు, పోరాడే హక్కు చర్చించే హక్కును కాలరాశాడు. కెసిఆర్ రాజ్యాంగం రాసిన హక్కులను కాలరాసిన ఇందిరా గాంధీనే గద్దె దించారు ప్రజలు. భారతదేశంలో ప్రజలకు నియంతను భరించే శక్తి లేదు. అందుకే తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికలల్లో చైతన్యవంతంగా వ్యవహరించారనక తప్పదు. అందుకే అంబేద్కర్ పాలకులకు ఉండవలసిన రాజనీతి గురించి పలుసార్లుచెప్పారు. ముఖ్యంగా రాజకీయ నాయకుడికి నీతి ఉండాలి. ఇకపోతే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు సూత్రాలు ఎంతో కొంత పనిచేశాయి. ముఖ్యంగా సోనియా గాంధీ నుండిస్త్రీని కేంద్రంగా చేసుకున్నహామీలు కొంత ప్రభావితం చేశాయి. ప్రధానంగా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం అనేది, ప్రభుత్వ ఉద్యోగాలు దళిత బహుజనులకు ఇస్తాం అనేది బాగా ప్రభావితం చేశాయి. ఈ విషయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గుణపాఠం నేర్చుకోవలసి ఉంది. ముఖ్యమైన పదవుల్లో రెడ్డి కులమే ఆధిపత్యం వహించడం ఆంధ్రరాష్ట్రంలో కూడా జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఇలా కీలకమైన



పదవులన్నింటిలోనూ నిర్ణయాలన్నింటిలోనూ రెడ్డిలే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో మొదటగా ఎదురు తిరిగింది ఉద్యోగులు. ఉద్యోగులను నిర్లక్ష్యంచేయడమే కాకుండా అవమానించాడుకెసిఆర్. ఇదే ఇక్కడ జగన్‌కూడా చేశాడు. ఉద్యోగులను అవమానించాడు. ఉద్యోగులకు జీతాలివ్వలేనివారు, మద్యపాన నిషేధం చేయలేని వారు, రోడ్లు వేయలేని వారు పాలకునిగా తనను తాను గొప్పలు ఎలా చెప్పుకుంటారని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. అయితే తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్‌కి అవకాశం ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా పదేళ్ల అవకాశం రావాలంటే పరిపాలకునిగా గుణాత్మకమైన మార్పురావాలి. ముఖ్యంగా నిరుద్యోగులు బియస్సీ, బిఎడ్‌లు చేసి బియస్సీ, ఎమ్మెస్సీలు, బి.టెక్, ఎంటెక్ లు చేసి గ్రూప్–1, గ్రూప్–2లకు కోచిం గులు తీసుకుని ఎటువంటి అవకాశాలు రాక, పెళ్లిళ్లు కాక, పెళ్లియినా ఇంట్లో జీవన భృతి లేక కారణం ఎవరో తెలీకా, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్న సందర్భాలు వస్తున్నాయి. అతను విమానం లో వెలితే కర్నూలు నుండి అనంతపురం వరకు అంతా వలసవెళ్లే వాహనాలే. బెంగళూరు నుంచి కొచ్చిన్‌వరకు ప్రయాణం చేసి వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. తిరుచ్చివరకు వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. అన్నపూర్ణగా భావించే ఆంధ్రా ప్రజలు ఇలా వలసపక్షులై, కుటుంబాలు, కుటుంబాలుగా ఊర్లువదిలి వెళ్లిపోతుంటే ముఖ్యమంత్రి వ్యధ చెందాల్సిన బాధ్యత లేదా? అని ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాదులందరూ జగన్మోహన్‌రెడ్డి గురించి ఆలోచిస్తున్నారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కులతత్వం ఉన్నవాడు కాబట్టే ఆయనకెసిఆర్ చేసిన తప్పులన్నీ అంతకుముందు చేశాడు. కమ్మకులాన్ని ఇంటర్నల్‌గా ఆర్గనైజ్ చేశాడు. అమరావతిని కమ్మవారికి కట్టబెట్టాలని ప్రయత్నం చేశాడు. రాష్ట్రంలో కులతత్వాన్ని రెచ్చగొట్టాడు. విద్యా పునాదులు తవ్విపారేశారు. కొడుక్కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇచ్చాడు. డిజైన్స్ పేరుతో అమరావతిలో ముఖ్యపట్టణం కట్టడం ఆలస్యం చేసి సొంత కులం క్వార్టర్‌తో రాజ్యాధికారం చేశాడు. ఎన్నోస్కాములు చేశాడు. స్కిల్స్ మేనేజ్‌మెంటును డెవలప్ చేసుకుని తాను చేసిన తప్పుల నుండి తప్పుకునే ఒక యంత్రాంగాన్ని కనిపెట్టాడు. ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు డా॥బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ప్రకారం అవినీతిపరులు జైలుకి వెళ్లాల్సిందే అని భావించారు. ఆయనతో పోల్చుకున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి కొన్ని మార్కులు ఎక్కువ వస్తున్నాయి. జగన్మో హన్‌రెడ్డి ఎంచుకునే వారి సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఇకపోతే బిజెపి మళ్లీ మూడు రాష్ట్రాల్లో రావడానికి కారణం కాంగ్రెస్‌పార్టీలో అనంత కాలంగా కొనసాగుతున్న అనైక్యత అనిచెప్పవచ్చు. రెండోది రాహుల్ గాంధీకి ప్రత్యామ్నాయంగా మోడీ రాజకీయ విన్యాసాలను దాటిన వ్యక్తిత్వనిర్మాణం జరగట్లేదు. ఆయన పాదయాత్ర దగ్గర నుండి ఇప్పటివరకు కుల నిర్మూలన గురించి ఆయన మాట్లాడడం లేదు. ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ అంటే స్త్రీ పరిరక్షణ, అస్పృశ్యుల పరిరక్షణ అని మైనార్టీల పరిరక్షణ అని రాహుల్ ఎలుగెత్తి చాటలేకపోయారు. అసలు భారత రాజ్యాంగం రాహుల్ గాంధీకి అర్థమైందా అనేది ప్రధాన అంశం. ఒకపక్క నరేంద్రమోడీ రాజ్యాంగంలోని ప్రధానసూత్రాలను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నాడు. నిజానికి భారతరాజ్యాంగం లౌకిక రాజ్యాంగం. అధికారిక మతం అంటూ ఏదీలేదు. భారత దేశం మతరాజ్యం కాదు. మతం కేవలం వ్యక్తిగత విశ్వాసం. ఒక రకంగా అంధ విశ్వాసంకూడా. ఎవరి మత విశ్వాసాలు, నమ్మకాలు వారివి. కానీ ఏ మతానికీ చెందని వారిని గురించి ఈరాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావన లేకపోవడం గమనార్హం. నిజానికి మతేతరమైన సమాజం పెరుగుతుంది. పాలకవర్గం మతాల కోరలు నూరాలని చూస్తున్నాయి. దానికి భిన్నంగా వైజ్ఞానిక, సాంస్కృతిక, సాంకేతిక విప్లవజ్ఞానులు కూడా పెరుగుతున్నారు. అయితే ఓట్లు వేయడంలో వీరిపాత్ర ఎంతఉన్నది అన్నది చెప్పలేంకానీ మోడీహిందూవాద రాజకీయాలకు కాంగ్రెస్‌పార్టీ నిజమైన ప్రత్యామ్నాయ రాజకీయ అజెండాలు ఎలుగెత్తి చాటలేకపోతుంది. కారణం హిందూ, మతకుల భావాలు వీరిలో కూడా ఉన్నాయి. ఇకపోతే కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో వచ్చింది. సీట్లు ఇచ్చేటప్పుడే సామాజిక న్యాయం పాటించలేదు. స్త్రీలకు 33శాతంఅన్నారు. అతి తక్కువ సీట్లు ఇచ్చారు. అలాగే రెడ్లకు సీట్లు ఎక్కువ ఇచ్చారు. బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చారు. నిజానికి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలాఉంది. అయితే ఇప్పుడు వారు సామాజికన్యాయం చేస్తాం అంటున్నారు. దళితులు, స్త్రీలు, మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు. దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుకక్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయన పాదయాత్ర లో వాళ్లుపాల్గొన్నారు. అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది. ●

# రైతు రాజైనప్పుడే దేశం సస్యశ్యామలం

జోస్యుల వేణుగోపాల్

అన్నదాతయో మనకు ఆదిలో రాజాయో' మనదేశంలో అత్యధిక మందిపల్లె ప్రజలు వ్యవసాయం మీదఆధార పడి జీవిస్తున్నారు. తరతరాలుగా పెద్దల నుండి వచ్చిన వారసత్వపు భూమిలో తన భవిష్యత్తును పండించుకు బతుకుతున్నాడు రైతు. వ్యవసాయ వృత్తిపై మక్కువతో సొంత పొలం లేకున్నా భూస్వాముల దగ్గర కౌలుకు తీసుకుని అయినా అవనితో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తొలకరి వానలు కురిస్తే రైతు శరీరం పులకించిపోతుంది. పాడిపశువుల పెంపకం అతనికి పరవశాన్నిస్తుంది. పశువుల పెంపకం, వ్యవసాయం, గౌరవప్రదమైన వారసత్వపు వృత్తులుగా ఒకనాడు తలెత్తుకు తిరిగి మన ఆకలిని పారద్రోలిన అన్నదాత ఠీవి నేడు చిన్నబోయింది. తన సంతానానికి కాడి భుజనా పెట్టడానికి కూడా సాహసించడం లేదు. మొలకెత్తని నకిలీ విత్తనం, చెలరేగే చీడపురుగులను చీల్చి చెండాడని వెకిలి నకిలీ మందులు, తుఫానులు, అకాల వర్షానికి వరదలో మునిగిపోతున్న కోతకు వచ్చిన పంటలు. పల్లెల ముంగిట్లో ముగుస్తున్న రైతు బతుకులకు కొన్ని కారణాలు. మొదటి పంచవర్షప్రణాళిక నాటికి మన స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా సుమారు 60 శాతం ఉండగా తరువాత ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల వ్యవసాయ దీనావస్థకు చేరుకుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఖర్చు రైతుకు భారమైంది. ప్రకృతిపైన, ప్రభుత్వంపైన భారం వేసి అదృష్టాన్ని పరిశీలించుకునేది ఒక్క రైతు మాత్రమే. పంటలు పండకపోతే దిగులు, ఎక్కువపండితే గుబులు. ఏదైనా కష్టమే. ఖర్చు ఎక్కువ, పంటల దిగుబడి తక్కువ. నిల్వ పెట్టుకునే సౌకర్యం కోసం ఎదురు చూడడం, గిట్టుబాటు ధర తన చేతిలో లేకపోవడం, ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించకపోవడంతో రైతు కుదేలైరోజువారి కూలీగా మారుతున్నాడు. ఇక మార్కెట్ ప్రకటనల మాయాజాలంలో నకిలీ విత్తనాలతో శ్రమంతా వృధా. ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు చెల్లించలేక, ఒత్తిళ్లకు తట్టుకోలేక, చేతులకు బేడీలు వేసుకొని జైళ్లకు వెళ్లలేక, పరువు పోగొట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. పండిన వెంటనే అమ్ముకోకపోతే పాడైపోయే పండ్ల రకాలు, చెరకు, తమలపాకు, అరటి, లాంటి పంటలు కోసివెంటనే పొలంలోనే తక్కువ ధరకైనా తెగనమ్మేసుకుని అప్పులుతీర్చి ఖాళీ కడుపుతో ఇంటికి చేరుతున్నాడు. పండించే రైతే పశువుల దాణాసైతం అధిక ధరలకు కొనాల్సిరావడం శాపం. రైతుల పేరుతో లైసెన్సుపొంది రైతుబజార్లలోను, మార్కెటింగ్ శాఖల్లోను ఆక్రమించిన దళారుల వలన రైతు నష్టపోతున్నాడు. దేశవ్యాప్తం గా ఉన్న పంట భూముల్లో 40శాతం మాత్రమే ప్రాజెక్టుల కింద సాగులోఉన్నాయి. విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు ఇవన్నీ విపరీతంగా రేట్లు పెరిగి రైతుకు ఆర్థిక భారమయ్యాయి. సబ్సిడీలు సకాలంలో అందడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు పంటలకు బీమాపథకాలు అమలు చేస్తున్నా బీమా పొందడా నికి రికార్డు పనులు కొంత సులభతరం చేసినా, నష్టానికి తగ్గ పరిహారం వస్తుందన్న ధీమా లేకపోవడంతో ఈ పథకాల పట్ల కూడా రైతులు ఆసక్తి చూపడం లేదు. ●

# స్వచ్ఛమైన గాలికి కరవొచ్చిందా?

దుంగ జయరాం

ఈ భూమిపై నివసించే ప్రతి జీవి మనుగడకు గాలి అవసరం. ఈ గాలి ఎంత స్వచ్ఛంగా, నాణ్యంగా ఉంటే ఆ జీవులు అంత ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అనేక రకాల కాలుష్యాల వలన ఆరోగ్యకరమైన గాలి కరవైపోతుంది. ఎ.క్యుఐ అనేది గాలి నాణ్యత సూచిక. ఇది ఒక ప్రాంతంలో ప్రస్తుతం గాలి ఎంత కలుషితమై ఉందనే దాని సూచిక విలువ తెలియచేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువలను బట్టి తెలుసుకోవచ్చు. గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. అవి పర్టిక్యులేట్ పదార్థం పి.యం 2.5, పి.యం 10 (పి.యం 2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువవ్యాసం కలిగిన పి.యం 10అనేది 10మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను సూచిస్తుంది) ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాలు. వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తింబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయు నాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పి.యం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పి.యం 2.5, పి.యం 10లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాలను కొలుస్తుంది. ఇది గాలిలో ఉండే ఘనకణాలు, ద్రవ బిందువుల మిశ్రమం. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్లకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. పవర్‌ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్యకారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యలను ఏర్పరుస్తాయి. తద్వారా రేణువులు ఉత్పత్తి అవుతాయి. వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు 1981లో వాయు చట్టం ఆమోదించబడింది. నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ చట్టం విఫలమైంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వైద్యనిపుణులు, ఎయిర్ క్వాలిటీ నిపుణులు, విద్యావేత్తలు, అడ్వకేసీ గ్రూపులు, ప్రత్యేక నిపుణులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ఐఐటి కాన్పూర్‌సాంకేతిక అధ్యయనాన్ని అందించింది. 2014 సంవత్సరంలో ఐఐటి కాన్పూర్, నిపుణుల బృందం భారతదేశానికి ఎ.క్యూ.ఐ పథకాన్ని సిఫార్సు చేసింది. 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఐఐటి కాన్పూర్‌తో కలిసి నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను ప్రారంభించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దేశంలోని 20 నగరాలను కవర్ చేస్తూ నేషనల్ ఎయిర్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తున్నాయి. ఈ నెట్‌వర్క్ దేశంలోని 25 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 115 నగరాలు, పట్టణాలు, కవర్ చేసే 308 ఆపరేటింగ్ స్టేషన్‌లను కలిగిఉంది. ఇవి నిజ, సమయ



ప్రాతిపదికన డేటాను అందించే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు కూడా కలిగి ఉన్నాయి. 2017 సంవత్సరం బేస్ ఇయర్‌గా తీసుకొని 2024 సంవత్సరం నాటికి పి.యం 2.5, పి.యం 10 సాంద్రతలలో 20 శాతం నుంచి 30 శాతం తగ్గించే తాత్కాలిక జాతీయ లక్ష్యంతో 'ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను కేంద్రం ప్రారంభించింది. నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ కంటే అధ్వాన్నంగా గాలి నాణ్యతను కలిగి ఉన్న 102నగరాల్లో ఇది అమలు చేయబడింది. డిసెంబరు 2019 సంవత్సరంలో ఐఐటి బాంబే, సెయింట్లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన మెక్‌కెల్వీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో భారత దేశంలో వాయుకాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి ఏరోసోల్, ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ ఫెసిలిటీని ప్రారంభించింది. ఎ.క్యూ.ఐ విలువ కేటగిరి , ఆరోగ్యంపై దాని ప్రభావం వరుసగా ఇలా ఉంటుంది. 0–50 మంచిది, కనిష్ట ప్రభావం 51–100 సంతృప్తికరం, సున్నితమైన వ్యక్తులకు చిన్న శ్వాస అసౌకర్యం కలిగించవచ్చు. 101–200 మధ్యస్థం ఉబ్బసం వంటి ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెజబ్బులు ఉన్నవారికి పిల్లలు వృద్ధులకు అసౌకర్యం కలిగించవచ్చు. 201–300 పూర్ దీర్ఘకాలం ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసతీసుకోవడంలో అసౌకర్యం, గుండెజబ్బులు ఉన్నవారికి అసౌకర్యం కలిగించవచ్చు. 301–400 వెరీ పూర్ ఎక్కువసేపు ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసకోశ అనారోగ్యాన్ని కలిగించవచ్చు. ఊపిరితిత్తులు, గుండెజబ్బులు ఉన్నవారిలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. 401–500తీవ్రమైనది. ఆరోగ్యకరమైన వ్యక్తులపై కూడా శ్వాసకోశ ప్రభావం, ఊపిరితిత్తులు గుండెజబ్బు ఉన్నవారిపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించవచ్చు. తేలికపాటి శారీరక శ్రమ సమయంలో కూడా ఆరోగ్య ప్రభావాలు అనుభవించవచ్చు. గాలి నాణ్యత మానిటర్లు నిర్దిష్ట కాలుష్య కారకాలను గుర్తించేందుకు రూపొందించబడిన సెన్సార్‌లతో అమర్చబడి ఉంటాయి. లేజర్‌లను లేదా శాటిలైట్ ఇమేజింగ్‌లను ఉపయోగిస్తూ క్యూబిక్ మీటర్ గాలిలో నలుసు పదార్థాల సాంద్రతను గణిస్తారు. ఐక్యరాజ్యసమితి పర్యా వరణ కార్యక్రమం ఐ.క్యు.ఎయిర్ సహకారంతో 2021లో మొట్ట మొదటి నిజ–సమయ వాయుకాలుష్య ఎక్స్‌పోజర్ కాలిక్యులేటర్‌ను అభివృద్ధి చేసింది. వాయుకాలుష్యం కారకాల ఉద్గారాల పెరుగుదల, భారీట్రాఫిక్ లేదా అటవీ అగ్నిసమయంలో కారణంగా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది. యాంటీసైక్లోన్ లేదా ఉష్ణోగ్రత విలోమం కారణంగా గాలి స్తబ్దత, గాలిలో కాలుష్య కారకాల అధిక సాంద్రతలకు దారితీస్తుంది. ఇది వాయుకాలుష్య కారకాలు మబ్బుగా ఉన్న పరిస్థితుల మధ్య రసాయన ప్రతిచర్యలకు కలుగచేస్తుంది. తద్వారా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది. ఇంధన చెక్కముక్కలు, ఎండు గడ్డి, ఆకులు, పశువుల పేడ తడిమిశ్రమ నుండి తయారుచేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయడానికి పంటకోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్‌ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటలికి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ప్రేషనరులు, డియోడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ●



చెన్నైలోని పలుప్రాంతాల్లో పడవలపై వెళుతున్న ప్రజలు



పెనుగాలుల ధాటికి విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

# తమిళనాడును చుట్టుముట్టిన మిచౌంగ్ విలయం

## రూ.5వేల కోట్లు సాయం చేయాలని వినతి

**చెన్నై, డిసెంబరు 5:** మిచౌంగ్ తుపాను సృష్టించి భీభత్సంతో తమిళనాడు కోస్తా జిల్లాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ప్రజలు సాయం తుఫాను పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్రానికి కనీసం ఐదువేల కోట్ల కేంద్ర సాయం అవసరం అవుతుందని డిఎంకె సభ్యుడు తిరుచి శివ తెలిపాడు. రాజ్యసభలో జీరో అవర్‌లో తమిళ నాడు నష్టాన్ని ప్రస్తావించారు. సుమారు 12 మందివరకూ చనిపోయారని, వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపారు. కార్లు కూడా కొన్ని కొట్టుకుపోయాయని, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు పూర్తినిలిచిపోయాయయని, చెన్నై నలుమూలల వర్షపునీటి దిగ్బంధంలో ఉందని తెలిపారు. రోడ్లు కూడా భారీగా దెబ్బతిన్నాయని శివ తెలి–ారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పూర్తి కేబినెట్, మున్సిపల్ అధికారులు అగ్నిమాపకశాఖ, శాని టేషన్ కార్మికులు, వైద్యులు సహాయ బృందాలు, విద్యుత్‌శాఖ 24గంటలు పనులు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలుగా విద్యుత్ సరఫ రాను సస్పెండ్ చేసారు. రాష్ట్రప్రభుత్వం తన వంతుసాయం చేస్తున్నా మౌలికవసరులకు భారీ విఘాతం కలిగిందని, అందువల్లకేంద్రం ఐదువేల కోట్లు సాయం అందించాలని కోరుతున్నట్లు సభలో ప్రస్తావించారు. ప్రత్యేకించి ఐదు కోస్తా జిల్లాలు మిచౌంగ్ తుఫానుకు భారీ నష్టం చవిచూ సాయని అన్నారు. తాత్కాలిక సాయంగా ఐదువేల కోట్లు అందించాలని కోరారు. కాగా ఇప్పటికీ చెన్నై లోని వర్షపునీటినుంచి సురక్షితప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు చేపలు పట్టే పడవలనున విని యోగిస్తున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్ బృం దాలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. కొత్తూ రుపురంలోని ఒక స్కూలులో 250 కుటుంబాలకు సహాయ శిబిరం ఏర్పాటుచేసారు. స్థానిక బస్సులో చిక్కుకున్న 22 మంది ప్రయాణీకులను ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి.

## చెన్నై ఎయిర్‌పోర్టులో రాకపోకల పునరుద్ధరణ

మిగ్‌జాం తుపాను ప్రభావంతో స్తంభించిన చెన్నై నగరం వరద ప్రభావం నుంచి కాస్త తేరుకుంటోంది. మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని చాలా చోట్ల వర్షం లేకపో వడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు ఉండకపోవచ్చని అటు వాతావరణ శాఖ కూడా అంచనా వేసింది. అయితే తమిళనాడు ఉత్తర తీర ప్రాంతాలు, పుదుచ్చేరిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకా శముందని ఐఎండి తెలిపింది. భారీ వర్షాల కార ణంగా చెన్నై ఎయిర్‌పోర్టు రన్‌వేపై సోమవారం భారీగా నీరు నిలిచి విమానాశ్రయాన్ని మూసి వేసిన విషయం విదితమే. ప్రస్తుతం వర్షాలు కాస్త తెరిపినివ్వడంతో పాటు, రన్‌వేపై నీటిని అధికా రులు తొలగించారు. దీంతో మంగళవారం ఉద యం ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సోమవారం ఉదయం నుంచి చెన్నైలో చోటు చేసుకున్న వర్ష సంబంధిత ఘట నల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికా రులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో గోడలు కూలి పలువురు గాయపడ్డారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, చెన్నైలో ఇంకా కొన్ని చోట్ల వరద నీరు నిలిచి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు. వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫ రాను పునరుద్ధరిస్తున్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల్లో విద్యా సంస్థలు, ఆఫీసులకు మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. తమిళనాడులో వర్షాల కారణంగా చోటు చేసుకున్న మరణాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ కార్యక ర్తలను కోరారు. గజపతి జిల్లాలోని అన్ని పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు.

# జమ్ముకాశ్మీర్‌పైనే రాజ్యసభలో సుదీర్ఘ చర్చ

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సభ్యుల డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తొలిరెండురోజులు శాంతి యు తంగానే నడిచాయి. రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు, లోక్‌సభలో న్యాయవాదుల సవరణబిల్లులు ఆమోదంపొందితే రెండోరోజు ఉభయసభల్లోను ఖతార్‌లో ఇండియన్ నేవీ అధికారులకు మరణ శిక్ష, తమిళనాడులో మిచౌంగ్ భీభత్సం, మణి పూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస వంటివాటిపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్ చర్చకు అను మతించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలపై చర్చలకు లేవనెత్తారు. మహిళా సాధికారత ఏవిధంగా అమలవుతు న్నదని, ఆర్థికంగా మహిళల్లో స్వావలంబన ఎలా పెంచుతారని కాంగ్రెస్ ఎంజి డాక్టర్ అమీ యాజ్ఞిక్ ప్రశ్నించారు. మేకిన్ ఇండియా కార్యాచరణలోక ఊడా ఎంఎస్‌ఎంఇలకు రుణపరపతిలభిం చడంలేదని, దీనివల్ల నిరుద్యోగం పెరుగుతున్నదని వాదించారు. టిఎంసి సభునయడు జికె వాసన్ మాట్లాడుతూ చెన్నైలో మిచౌంగ్ తుపాను కారణం గా భారీ నష్టం వాటిల్లిందని, ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసాయని గుర్తుచేసారు. పెద్దమొత్తంలో వరద సాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. చెన్నై, ఇరుగుపొరుగు ప్రాంతాల ప్రజలను కేంద్రరాష్ట్రాలు ఆదుకోవాల్సి ఉందన్నారు. రాజ్యసభలో సభ్యుడు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ద్రవ్యోల్బణం ఇచినచందని, వాస్తవమైన ఆర్థికవృద్ధిని తీసుకురాలేదని ఎద్దేవాచేసారు. యు పిఎ అధికారంలో ఉన్నపుడు ఉన్న ఆర్థికవృద్ధికి, ఇప్పటి ఆర్థికవృద్ధికి పోలికేలేదన్నారు. జీవన వ్య యం పెరిగిపోవడం, పెట్రోలు డీజిల్‌ధరలు పెరగడం, నిరుద్యోగం పెరుగుతుండటంవల్లనే ప్రజలు ఇతరప్రాంతాలకు వలసలు పోతున్నా రన్నారు. కాంగ్రెస్ ఎంపి రాజీవ్‌శుక్లా మాట్లా డుతూ భారత్‌లో పారిశుధ్య స్థితిగతులను ప్రశ్నిం చారు. స్వచ్ఛత అనేది నినాదంగా మాత్రమే మిగి లిపోయిందని, స్వచ్ఛభారత్‌మిషన్‌ను బాలివుడ్ సినిమాల్లోకూడా హైలైట్‌చేసారని, అయితే వాటి స్థితిగతులుమాత్రం అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల బిల్లును సవరించేందుకు పార్లమెంటుకు ఉన్న అధికార పరిధిని ఆరాష్ట్ర సభ్యుడు హస్నయిన్ మసూది ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టం పరిధిలో న్యాయవద్ధమైన పరిశీలన జరగాలని కోరారు. అధికారపక్షం సాధారణ స్థితికి వచ్చిందని భ్రమలు కల్పిస్తోందని, ప్రభుత్వం ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. రాజౌరి, పుంచ్ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో జరిగిన మరణాలను ఆయన సభ దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్లపై ప్రభు త్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అన్నారు. చైనాలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘన, పర్యావరణ కార్మికచట్టాల ఉల్లంఘనపై జెడియు ఎంపి అనిల్‌ప్రసాద్‌హెగ్డే మాట్లాడారు. ఉయ్‌గర్ ముస్లింను చైనా ప్రభుత్వం వేధిస్తోందని గుర్తు చేసారు. ఎన్డీయే ప్రభుత్వంలోప్రత్యక్ష పరోక్ష పన్నుల వసూళ్లు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులు 160శాతంపెరిగాయ, ఇజిఎస్టీ వసూల్లు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. అయితే రూపి యా క్షీణత, ఆదాయ అసమానతలు, వాణిజ్య లోటు వంటివాటిపైదృష్టిపెట్టాలని సూచించారు. ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిట్టల్ మాట్లాడుతూ



అభివృద్ధి కాగితాలకే పరిమితం అవుతోందని, 2022 సంవత్సరంలోనే 1.7 లక్షలమంది ఆత్మ హత్యలు చేసుకున్నారని, జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో ఇందుకు సాక్ష్యమని అన్నారు. ఒక దేశం ఎలా ఇద్దరుప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు కలిగి ఉంటాయని సౌగతారాయ్ వేసిన ప్రశ్నలపై హోంమంత్రి అమిత్‌షా, అధికా రపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొదటిసారి ఒక రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంగా మారిందని, మార్పు ఏమి తెచ్చారని అన్నారు. పెట్టుబడులు వచ్చాయా అని ప్రశ్నిం చారు. జమ్ము కాశ్మీర్‌లో సాధారణస్థితి రాలేదని గుర్తుచేసారు. కాశ్మీరీ యువత ఉపాధికి డిమాండ్ చేస్తున్నారని, కాశ్మీర్ లోని మూడు యుద్ధాల కారణంగా 41,804 మంది ఉపాధికోల్పోయారని ఎఐటిసి ఎంపి సౌగ తారాయ్ అన్నారు. ఎన్ని కలు జరిపితే తప్ప మీరు చెపుతున్న అభివృద్ధి క నిపించదన్నారు. జమ్ముకాశ్మీర్‌ను కేవలం ఆ రాష్ట్రప్రజలే పాలనచేయాలని అందువల్ల తక్షణమే ఎన్నికలు నిర్వహిం చేందుకు తేదీలుప్రకటించాలని సూచించారు.

కాశ్మీరీ వలసజీవులకు రిజర్వేషన్లు కల్పిం చడంలో తప్పులేదని, అయితే జమ్ముకు సంబంధించి అమిత్‌షా కార్యాచరణ తప్పుడు విధానంలో ఉంద న్నారు. కాశ్మీర్‌నుంచే పాలన సాగాలని, ఢిల్లీనుంచి పంపించిన గవర్నర్‌తో కాదని ఆయన పేర్కొన్నారు. పంజాబ్ ఎంపి డా. అమర్‌సింగ్ మా ట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లోని ఎస్సీ ఎస్టీలు రిజర్వే షన్లు, ఉపకార వేతనాలు పొందగలిగారా అని ప్రశ్నించారు. అంతకుముందు ఉభయసభలు రెండుసార్లు వాయిదాపడి పున రుద్ధరణ జరిగాయి. అనంతరం ఎగువసభలో స్వల్పకాలిక చర్చలు జరిగాయి.

# ఇండియా కూటమి సమావేశానికి పలువురు డుమ్మా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రతిపక్ష ఐక్యకూటమి ఇం డియాలో భాగస్వామ్య పార్టీలమధ్య లుకలుకలు ప్రారంభం అయ్యాయన్న ప్రచారంతో కూటమి ఈనెల ఆరవ తేదీ నిర్వహించతలపెట్టిన సమా వేశం ఈనెల మూడో వారానికి వాయిదా వేసారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఇండియా కూటమి సమావేశం ఈనెల 6వ తేదీ జరుగుతుందని ప్రకటించారు. దీనిపై భిన్న స్వరాలు వ్యక్తం కావడంతో 14 మంది సభ్యులు సమన్వయ కమిటీ ఖర్గే నివాసంలో బుధవారం భేటీ కావాల్సి ఉంది. అయితే ఈ సమావేశానికి కొన్ని పార్టీల అధినేతలు రాకపోవచ్చని తేలింది. బీహార్‌సీఎం నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బాహాటంగానే చెప్పారు. యుపి సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్ తాను కాకుండా తనప్రతినిధిని పంపు తున్నట్లు తెలిపారు. మమత అయితే ఉత్తర బెంగాల్‌లో ముందస్తుగా ఏర్పాటయిన కార్యక్ర మాల వల్ల తాను కూటమి సమావేశానికి రాలేనని చెప్పారు. తనకు సమచారం అంది ఉంటే తప్ప కుండా వెళ్లేవారమని చెప్పారు. అలాగే మరికొం దరు ప్రతిపక్ష నాయకులు కూడా బుధవారంనాటి సమావేశానికి హాజరుకాకపోవచ్చని తేలింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా రాకపోవచ్చు. మిచౌంగ్ తుపానుతో అనేక జిల్లాలు అతలాకుతలం అయినందున ఈసమావేశంలో పాల్గొనక పోవచ్చు.


అస్వస్థత కారణంగా రాలేకపో తున్నట్లు బీహార్ సిఎం తెలిపారు. జార్కండ్ సీఎం హేమంత్‌సోరెన్ ఇప్పటికే తాను రాలేక పోతున్నట్లు ఖర్గేకు వివరించారు. తనకురాష్ట్రంలో అత్యవసర కార్యక్రమాలునాననయని చెప్పారు. నాతరపున మా పార్టీప్రతినిధి వస్తారని సోరెన్ తెలిపారు. ఇండియా కూటమి పార్లమెంటరీ నాయకులు సమావేశం బుధవారం ఖర్గే నివా సంలో జరగాల్సి ఉంది. ఖర్గే కోఆర్డినేటర్ గురు దీప్‌సింగ్ పప్పల్ సమావేశం ఉందని ధృవీ కరిం చారు. కోఆర్డినేషన్‌కమిటీ సమావేశం తర్వాత పార్టీనాయకుల సమావేశం ఉంటుందని చెప్పారు. అయితే ఇపుడు లుకలుకల కారణంగా ఈ సమా వేశం కూడా జరిగే అవకాశాలు లేవు. మరో నాలు గునెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల కుగాను సీట్ల పంపకంపైనే ఈచర్చలు జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమి సమావేశం కూడా ఇపుడు కీలకం అవుతోంది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ లలో పార్టీ నష్టం చవిచూసింది. మధ్యప్రదేశ్‌లో కూడా అధికారపక్షమే గెలిచింది. ఇప్పటికే ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసిందని విమర్శలు చేస్తున్నారు. మొత్తం 28 విపక్షాల కూటమిగా ఏర్పడిన ఇండియా కూటమి పార్టీలు ఎన్డీయేను పార్లమెంటు ఎన్నికల్లో నిలు వరించే కృషిలో ఉన్నాయి.

గత జూన్ 23న పాట్నాలో తొలి సమావేశం జరిగితే రెండో సమా వేశం బెంగళూరు జులై 17,18 తేదీల్లో జరిగింది. మూడో సమావేశం ఆగస్టు 31, సెప్టెంబరు ఒక టవ తేదీన ముంబయిలో జరిగింది. ముంబయి సమావేశం లోనే విపక్షనేతలు లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేయాలని తీర్మానించారు. సీట్ల పంపకం ఏర్పాట్లు కూడా సత్వరమే పూర్తి చేసు కోవాలని సూచించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న నినాదంతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు.

# హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు ఏర్పాట్లు!

**కీవ్, డిసెంబరు 5:** ఇజ్రాయెల్ దళాలకు గాజాలో పెద్ద తలనొప్పిగా మారిన హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు యత్నాలు మొదలయ్యాయి. ఈఎత్తు ఫలిస్తే, సొరంగాల్లో నక్కిన హమాస్ దళా లు మొత్తం ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. తాజాగా ఈ వ్యూహంలో భా గంగా ఐడిఎఫ్ దళాలు భారీ నీటి పంపులను సొరం గాల వద్దకు చేరుస్తున్నాయి. ఈ విషయాన్ని వాల స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. నవంబరు మధ్య నాటికి కనీసం ఐదు భారీ పంపులను అల్–షతి శరణార్థి శిబిరానికి ఒక కిలోమీటర్ దూరంలోకి చేర్చాయి. ఈ పంపులతో గంటకు వేల క్యూబిక్ మీటర్ల నీటిని సొరంగాల్లోకి పంపించొచ్చు. ఈ రకంగా కొన్ని వారాల్లోనే సొరంగాలను పూర్తిగా నింపేసే అవకాశం ఉంది. కాకపోతే బందీల విడుదల పూర్తికాక ముందే ఈ వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేస్తుందా అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటి వరకు ఇజ్రయెల్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే బందీలను సొరంగాల్లోనే సురక్షితంగా ఉంచామని గతంలో హమాస్ ప్రకటిం చింది. మరోవైపు అమెరికా అధికారులు కూడా ఇజ్రాయెల్ ఈ సొరంగాలను నిరుపయోగంగా మార్చా లని చూస్తోందని, దీనికి అనేక మార్గాలను పరిశీలిస్తుందని వెల్లడించారు.

హమాస్ కార్యకలాపాలకు కీలకమైన ఖాన్ యూనిస్ పట్టణసమీపానికి ఇజ్రాయెల్ బలగాలు చేరుకు న్నాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మీడియా ధ్రువీక రించింది. ఈ నగరంలోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ దళాలు వెల్లడించాయి.



హమాస్‌లో ఖాన్‌యూనిస్ పట్టణానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ సంస్థ కీలక నాయకులైన యాహ్యా సిన్‌వార్, మహమ్మద్ డెయిఫ్ ఇక్కడి శరణార్థి శిబిరా ల్లోనే పుట్టారు. వీరు ఈ నగరం కేంద్రంగానే కార్యక లాపాలు నిర్వహించి హమాస్‌లో వేగంగా ఎదిగారు. తాజాగా ఈ నగరంపై ఇజ్రాయెల్ దృష్టిసారించింది.

## అత్యంత సురక్షిత నగరంగా కోల్‌కతా

**కోల్‌కతా, డిసెంబరు 5:** భారత్‌లో కోల్‌కత్తానగరం వరుసగా మూడో సంవత్సరం కూడా అత్యంత సురక్షిత నగరంగా ఎంపికయింది. లక్ష జనాభాకు నేరాలనమోదు అత్యంత తకునకవగా ఉన్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. ఈ తూర్పుప్రాంత మెట్రోపాలిస్ నగరం లక్ష జనాభాలో కేవలం 86.5 శిక్షార్హమైన నేరాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2022 సంవ త్సరంలో అత్యంత తక్కువ నేరాలునమోదయిన నగరంగా కోల్‌కత్తా నిలిచింది. ఆ తర్వాత మహా రాష్ట్రలోని పూణె 280.7, హైదరాబాద్ 299.2 చొప్పుననేరాలు నమోదయ్యాయి. శిక్షార్హమైన నేరాలు అంటే ఐపిసి, స్పెషల్, స్థానిక చట్టాల కింద నమోదయిన నేరాలను పరిగణిస్తారు. ఎన్సీ ఆర్బీ నివేదికల ప్రకారం కోల్‌కత్తాలో 2021లో ప్రతి లక్ష జనాభాకు 103.4 నేరాలు నమోదయ్యాయి. అదే 2022 సంవత్సరంలో కేవలం 86.5 నేరాలు నమోదు అయ్యాయి. 2020లో ఈసంఖ్య 129.5గా నమోదయింది. ఇక పూణె హైదరాబాద్ నగరాల్లో 2021 సంవత్సరానికి సంబంధించి 256.8, 259.9 చొప్పున శిక్షార్హమైన నేరాలునమోదయ్యాయి. దేశంలోని 20 లక్షలజనాభా పైబడిన 19 నగరాల్లో నమోదయిన నేరాలనుక్రోడీకరించి ఈ నివేదికను ఎన్సీ ఆర్బీ రూపొందించింది. అయితే మహిళలపై నేరాల్లో 2021లో కోల్‌కత్తాలో 1783, 2022లో 1890 చొప్పునకేసులు నమోదయ్యాయి. ఈ లెక్కన ప్రతి లక్ష జనా భాకు 27.1 చొప్పున కేసులున్నట్లు ఎన్సీ ఆర్బీ ప్రకటించింది. కోయంబత్తూరులో 12.9, చెన్నైలో 17.1 చొప్పున కేసులున్నాయి. ఈ ఏడాది ఈ మెట్రోపాలిటన్ నగరం హింసా త్మకమైన నేరాల్లో కూడా తగ్గుదల ఉంది. ప్రతి లక్ష జనాభాలో కేవలం 34 హత్యకేసులే ఉన్నా యి. గత ఏడాది 45 కేసులునమోదయ్యాయి. 2022లో కోల్‌కత్తాలో 11 అత్యాచారం కేసులునమోదయ్యాయి.




# పాక్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి!

**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్‌లో మరో ఖలి స్థానీ ఉగ్రవాది మృతి చెందాడు. ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) సంస్థలకు చీఫ్ అయిన లఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబరు 2న గుండెపోటుతో మరణించాడు. అతడిని భారతప్రభుత్వం గతం లోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనకు ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. ఖలిస్థానీ ఉగ్రవాది భింద్రన్‌వాలేకు లఖ్‌బీర్ సమీప బంధువు. ఇటీవల అతడికి చెందిన భూమిని స్వాధీనం చేసుకోవాలని మొహాలీలోని ఎన్ఐఎ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. 2021లో ఫాజిల్కా జిల్లా జలాలబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి ఇతడిపై కేసు నమోదైంది. 1984లో ప్రారంభమైన ఐఎస్‌వైఎఫ్ సంస్థ కెనడా, యుకెలో చురుగ్గా కార్యకలాపాలు కొనసా గిస్తోంది. అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2002లో పోటా చట్టం కింద భారత్ దీనిపై నిషేధం విధించింది. ఉగ్రసంస్థ లష్కరేతో దీనికి సంబంధాలున్నాయి. చాలా దేశాలు దీనిపై నిషేధం విధించడంతో సిఖ్ ఫెడరేషన్‌గా పేరు మార్చుకొంది. పంజాబ్‌లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు రోడే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో కలిసి పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో చోటు చేసుకొన్న టిఫిన్ బాంబు ఘటనల్లో రోడే హస్తం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పంజాబ్‌లో స్వాధీనం చేసుకున్న ఆర్డీఎక్స్, టిఫిన్ బాంబులకు సంబంధించిన కేసులో ఇతడి సోదరుడు జస్‌బీర్ సింగ్‌ను కూడా గతంలో పోలీసులు అరెస్టు చేశారు. 2020లో శౌర్యచక్ర గ్రహీత బల్వీందర్ సింగ్ హత్య లఖ్‌బీర్ సూచనలతోనే జరిగింది. పంజాబ్‌లో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నారని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ సెల్ ఈ యేడాది రోడేతో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసింది. ఇక పాక్‌లో నక్కిన చాలా మంది ఉగ్రవాదులు ఇటీవల హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.

# రాజస్థాన్ కర్ణిసేన చీఫ్ కాల్చివేత

## ఆయన నివాసంలోనే దుండగుల దుశ్చర్య



**జైపూర్, డిసెంబరు 5:** రాజస్థాన్‌లోని ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు కర్ణిసేన చీఫ్‌ను ఆయన నివాసంలోనే ఆగంతకులు కాల్చి చంపారు. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన చీఫ్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేదిని ఆయన నివాసరంలో అత్యంత సమీపంనుంచి గోల్డీబ్రార్ గ్యాంగ్ కాల్చి చం పారు. గోగామేదితోపాటు ఆయన ఇద్దరు సహ చరులకు కూడా బుల్లెట గాయాలయ్యాయి. వెం టనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు గోగామేది చని పోయినట్లు నిర్ధారించారు. బాలివుడ్ చిత్రం పద్మావత్‌పై తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు చేసిన గోగామేది కర్ణిసేననుంచి విడిపోయి ఆ తర్వాత వేరుగా సంస్థను నడిపారు. ఆ తర్వాత 2015 నుంచి కర్ణిసేనను లోకేంద్రసింగ్‌కల్వి నడి పించారు. గోగామేది ఆతని ఇద్దరు సహచరులు మరో ముగ్గురు వ్యక్తులు సుఖ్వీందర్ నివాసంలోనే ఒక గదిలో కూర్చుని ఉన్నారు. వారిలో ఒకరు రాజ్‌పుత్ నాయకుడిపై కాల్పులకు ఉపక్రమిం చారు. ఈక్రమంలోనే ఆయన సహ చరులకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. హంతకులు గోగామేది శరీరంలోకి నాలుగు బుల్లె ట్లను దింపారని పరిశీలనలో తేలింది. మధ్యా హ్నం 12.30 గంటలకు ఈ సంఘటన చోటు చేసు కుంది. గోగామేది గార్డులు ఆగంతకులపై కాల్పులు జరిపి వారిలో ఒకరిని మట్టుబెట్టారు. ఇతర షూటర్లు ఒకబైక్‌పై తప్పించుకుని పారి పోయారు. రాజ్‌పుత్ నాయకుడు ఇంటిబయట ఉన్న బైక్‌ను పిస్టల్‌చూపించి బెదిరించి లాక్కుని పోయినట్లు తేలింది. కేంద్ర మంత్రి బిజెపినేత గజేంద్రషెకావత్ ఈసంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.

పోలీస్ కమిషనర్‌తో మాట్లాడా నని, సత్వరమే హంతకులను అరెస్టు చేయాలని కోరినట్లు తెలిపారు. కొత్తప్రభుత్వం పగ్గాలు చేపట్టినవెంటనే రాష్ట్రంలో నేరాలను కట్టడి చేస్తామని చెప్పారు. హత్యకు ప్రస్తుతం కెనడాలో ఆశ్రయం పొందుతున్న గోల్డీబ్రార్ గ్యాంగ్ సభ్యు డు ఒకరు తమదే బాధ్యత అని ప్రకటించారు. రోహిత్ గోదారా కపూరిసర్ తన ఫేస్‌బుక్ పోస్టులో వెల్ల డిస్తూ గోగామేది తమ శత్రువులకు సాయం చేస్తు న్నాడని అందువల్లనే హత్య చేయాల్సి వచ్చిం దన్నాడు.




థాయ్‌లాండ్‌లో చెట్టును ఢీకొట్టి రెండు ముక్కలైన బస్సు

# 14 మంది మృతి, 20 మందికి గాయాలు

**బ్యాంకాంక్, డిసెంబరు 5:** ప్రయాణికులతో వెళు తున్న ఓ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటన థాయ్ లాండ్‌లో చోటు చేసుకుంది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘోరం జరిగింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టడంతో బస్సు ముందు భాగంఆ రెండుగా చీలిపోయింది. కొంతభాగం నుజ్జునుజ్జుగా మారి పోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికుల్లో 14 మంది స్పాట్‌లోనే చనిపోగా, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రచౌప్ రీ ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. వేగం కంట్రోల్ కాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టిందని వివరించారు. అయితే ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి విచారణ తర్వాతే ప్రమాదానికి అసలు కారణం తెలుస్తుందని అధికారులు వివరించారు.

## ఇండొనేసియాలో మళ్లీ పేలిన అగ్ని పర్వతం: పెరిగిన మృతుల సంఖ్య



**జకార్తా, డిసెంబరు 5:** ఇండోనేషియాలోని మౌంట్ మరపి అగ్ని పర్వతం బద్దలైన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గల్లంతైన 12 మం దిలో ఇద్దరు పర్వతారోహకుల మృతదేహాలను సోమవారం రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 50 మంది పర్వతారోహకులను ఆదివారం రెస్క్యూ సిబ్బంది కాపాడారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం 75 మంది పర్వతారోహకులు మౌంట్ మరపి అగ్ని పర్వతం ఎక్కేందుకు వెళ్లారు. అదే సమయంలో విస్ఫో టనం జరగడంతో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. 50 మందిని రెస్క్యూ బృం దాలు కాపాడాయి. సోమవారం మరో ఇద్దరిని రక్షించాయి. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలను సోమవారంరాత్రి రెస్క్యూ బృందాలు కనుగొ న్నాయి. మిగిలిన పది మంది కూడా ప్రమాద స్థలానికి దగ్గర్లోనే ఉన్నారనే సమాచారం ఆధా రంగా వారు కూడా మృతి చెంది ఉంటారని భావి స్తున్నాం. వారి మృతదేహాలను కనుగొనేం దుకు గాలింపు ముమ్మరం చేశాం' అని స్థానిక పోలీసు అధికారి ఈదీ మర్డియాంటో తెలిపారు. ఇండోనే షియా జియోలాజికల్ శాఖ సమాచారం ప్రకారం, మౌంట్ మరపి దేశంలోనే మూడో అతిపెద్ద అగ్నిపర్వతం. దీనిచుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జన సంచారం నిషేధం. పర్వతారోహణకు వెళ్లేవారు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆదివారం పరిమితికి మించి ఎక్కువ మంది పర్వతారోహ కులు అక్కడికి వెళ్లడం వల్లనే ప్రాణ నష్టం అధికంగా ఉందని అధికారులు భావి స్తున్నారు. అగ్ని పర్వతం విస్ఫోటనం తర్వాత బూడిద మూ డువేలమీటర్ల ఎత్తువరకు వ్యాపించింది.

# ఎపిలో ఎస్ఐ నియామకాలపై ఇచ్చిన స్టేను ఎత్తివేసిన హైకోర్టు

## - ఫలితాలు వెల్లడించవచ్చునని స్పష్టీకరణ

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎస్ఐ నియామకాలపై గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు ఎత్తివేసింది. ఫలితాలను విడుదల చేసుకోవచ్చని రిక్రూట్‌మెంట్ బోర్డును న్యాయస్థానం ఆదేశించింది. ఎస్ఐ నియామకాల్లో ఎత్తు,కొలతల అంశంలో అవకతవకలు జరిగాయని పలువురు అభ్యర్థులు అభియోగించాదరు. వారు ఈ అంశంపై ఏపీ హైకోర్టును ఆదేశించారు. వారి తరపున న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 56వేలమంది దేహ దారుఢ్య పరీక్షలకు హాజరయ్యారని, వారిలో సరిపడ ఎత్తులేరని 5వేల మంది అభ్యర్థులను తిర స్కరించారని న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ హైకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులంతా 2019ల క్వాలిఫై అయ్యారని శ్రావణ్‌కుమార్ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఈ క్రమంలో ఎత్తు అంశంలో అభ్యంతరం తెలిపిన అభ్యర్థులకు న్యాయస్థానం నియమించిన సభ్యుల సమక్షంలో కొలతల పరీక్షలు నిర్వహించాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. కొలత విషయంలో పిటిసన్ దాఖలుదారుల పరిధిలోని అభ్యర్థుల అభియోగం సరికాకుంటే ఒక్కొక్కరికి రూ. లక్ష జరిమానా విధిస్తానని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పరిణామాల నడుమ ఎత్తు అంశంలో అభ్యంతరం తెలిపిన అభ్యర్థులకు న్యాయస్థానం నియమించిన సభ్యుల సమక్షంలో ఎత్తు కొలతల పరీక్షలు నిర్వహించారు. రిక్రూట్‌మెంట్ బోర్డు తీసుకున్న కొలతలు, బృందం సమక్షంలో తీసిన కొలతలు సరిపోయాయి,. ఇదే విషయాన్ని పరిశీలనా బృందం హైకోర్టుకు నివేదించింది. దీంతో అభ్యర్థుల అభ్యర్ధనను ఏపీ హైకోర్టు తోసిపుచ్చింది. ఎస్ఐ పరీక్షాల ఫలితాలపై విధించిన స్టేను ఎత్తి వేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఫలితాలను విడుదల చేసుకోవచ్చునని ఆదేశించింది. ఇదే సందర్భంలో 2019లో ఎత్తు అంశంలో అర్హత సాధించిన అభ్యర్థుల మెడికల్ సర్టిఫికెట్లును పునః పరిశీలించాలని సూచించింది.



ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో వర్షపు నీరు చేరడంతో బయటకు తోడుతున్న ఆసుపత్రి సిబ్బంది

# మిచౌంగ్ తుపానుతో ఏలూరులో కుంభవృష్టి

## - ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన వేలాది ఎకరాలు
## - జలదిగ్బంధనంలో ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి
## - రోడ్లు నీట మునగడంతో నిలిచిపోయిన రాకపోకలు

**ప్రభాతవార్త-ఏలూరు :** మిచాంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది. ఈ నెల 4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షంతో వేల ఎకరాలు నెలకొరిగాయి. పనలపై వున్న ధాన్యం, మాసూళ్ళు పోసుకున్న ధాన్యపు రాసులు వర్షం దాటికి నీట మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరో నాలుగు రోజుల్లో ధాన్యం మొత్తం రైసు మిల్లులకు తరలించే సమయంలో మిచాంగ్ తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఏలూరు జిల్లాలోని పెదపాడు మండలం, దెందులూరు మండలం, పెదవేగి మండలం, భీమడోలు మండలాల్లో వేలాది ఎకరాలు నీట మునగడంతో అధికార యంత్రాంగం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు నీట మునిగిన పంట పొలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రెవెన్యూ యంత్రాంగం వర్షంలో సైతం మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించింది. ఇంకో వైపు రోడ్లపై, పంట పొలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం తడిసిపోకుండా బరకాలు కప్పి రక్షించుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. అయితే మిఛాంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 3వ తేదీనే రైతులకు అవసరమైన గోనె సంచులు, బరకాలను జిల్లా యంత్రాంగం ఆఘుమేఘాలపై ఆర్‌బికె కేంద్రాల ద్వారా అందజేయడంతో సాధ్యమైనంత వరకు ధాన్యం రాసులు వర్షంలో తడవకుండా వుండేందుకు కృషి చేశారు. అయితే పెదపాడు, పెదవేగి మండలాల్లోని పలు ప్రాంతాల్లో రైతుల పంట పొలాల్లో పనలపై ధాన్యం వుండటంతో అవి వర్షం ధాటికి పూర్తిగా నీట మునిగాయి. అదే విధంగా మెట్ట ప్రాంతమైన జంగారెడ్డిగూడెం డివిజన్‌లో కూడా కుండపోత వర్షంతో వేలాది ఎకరాలు నీట మునిగాయి. పొగాకు పంటకు పెట్టింది పేరైన జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో పొగాకు పంట నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా వుండేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని పెదపాడు, భీమడోలు మండలాల్లో మంగళవారం జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఏలూరు ఆర్‌డిఓ ఖాజావలితో కలిసి విస్తృతంగా పర్యటించారు. పంట పొలాల్లో నేలకొరిగిన పనలపై వున్న ధాన్యం వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు భరోసా కల్పించారు. అదే విధంగా ఈ మండలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని పరిశీలించి రక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**-కుంభవృష్టితో జలమయమైన ఏలూరు :** మిచాంగ్ తుపాను ప్రభావంతో ఈ నెల 4వ తేదీ నుండి ఏలూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వాగులు, నదులు పొంగిపొర్లాయి. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి అనేక లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధనంలో చిక్కుకున్నాయి. ఏలూరు వన్‌టౌన్, టు టౌన్ ప్రాంతాలను కలుపుతూ నిర్మించిన అండర్‌పాస్ లోకి పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలు సాగకుండా ఆ అండర్‌పాసును మూసివేశారు. అంతేకాకుండా ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి సైతం పూర్తిగా నీట మునిగింది. ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన ద్వారం ద్వారా ఆసుపత్రిలోకి నీరు చేరడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వైద్యులు సైతం ఇదే వర్షపు నీటిలో రోగులకు వైద్య సేవలు అందించారు. మొత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగనమంతా చెరువును తలపించడంతో వెంటనే ఆసుపత్రి సిబ్బంది మోటార్ల ద్వారా వర్షపు నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి వర్షపు నీటిలో మునిగిన సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బడేటి చంటి, జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు తమ అనుచరులతో అక్కడకు చేరుకుని వర్షపు నీరు బయటకు తోడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో మెడికల్ కళాశాల మంజూరైనప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాసుపత్రి జలదిగ్భంధనంలో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుండేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏలూరు నగరంలోని ప్రధాన రహదారులైన ఆర్ఆర్. పేట, పవర్‌పేట, పత్తేబాద రోడ్డు, అశోక్‌నగర్, శ్రీనివాస థియేటర్ రోడ్డు, చాణక్యపురికాలనీ రోడ్డు, సుబ్బమ్మదేవి స్కూల్ రోడ్డు, రైల్వే ట్రాకు రోడ్డు పూర్తిగా జలద్భింధంలో చిక్కుకుని చెరువులను



తమ్మిలేరు కాలువను ఆఘుమేఘాలపై శుభ్రపరుస్తున్న కార్మికులు

తలపించాయి. అదే విధంగా వర్షపునీరు, వరద నీరు బయటకు తరలించే తమ్మిలేరు పొంగి పొర్లడంతో తమ్మిలేరు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నీటి ప్రవాహం జరిగేందుకు డిపిఓ తూతిక శ్రీనివాస్ స్వీయ పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది అండర్‌పాసుల వద్ద కాలువతో పాటు తూరలను శుభ్రపరిచారు. ఏది ఏమైనప్పటికీ మిచాంగ్ తుఫాను ఏలూరు జిల్లాను అతలాకుతలం చేసిందని చెప్పవచ్చు.

# పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తున్న స్వర్ణమ్మ



నిండుగా ప్రవహిస్తున్న స్వర్ణముఃనది

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి, తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది, స్వామి వారికి షోడసాభిషేకాలు నిర్వహించారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టి ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో శివయ్య పాదాల చెంత ఉన్న పవిత్ర స్వర్ణముఃనది ఉదృతంగా ప్రవహిస్తోంది. నదిలో నీటి ప్రవాహాన్ని తిలకించేందుకు ఓవైపు స్థానికులతో పాటు భక్తులు విచ్చేస్తున్నారు. ఈనేపథ్యంలో పోలీసులు స్వర్ణముఃనది పరీవాహక ప్రాంతాల వద్ద గస్తీని నిర్వహిస్తున్నారు. నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో పాటు మరోవైపు స్వర్ణముః కరకట్ట మిచాంగ్ తుఫాను వర్షానికి పలుచోట్లు కోసుకుపోయింది. ఇది ప్రమాదకరంగా మారుతోంది. ఇక భక్తకన్నప్ప కొండపై నుంచి స్వర్ణమ్మ సోయగంచూడానికి రెండు కళ్ళూ చాలవంటే సరిపోదు. ఓవైపు తుఫాను ప్రభావంతో వర్షం తగ్గినా, నేడు శ్రీకాళహస్తిలో జరిగే జాతరకు మాత్రం నిర్వాహకులు సిద్దంచేశారు.

# వారంరోజుల్లో వైఎస్ఆర్ భీమాక్లైయిమ్‌ల పరిష్కారం : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త** :వైఎస్ఆర్ భీమా పథకానికి అన్నిదృవపత్రాలతో ధరఖాస్తు చేసిన అర్హులకు వారం రోజుల్లోనే క్లైయిమ్‌లు పరిష్కరిస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఈపథకం ద్వారా ఈఏడాది జులై 16 నుండి ఇప్పటి వరకు 80 క్లైయిమ్‌లు నమోదు కాగా ఇందులో 46క్లైయిమ్‌లు పరిష్కరించి నామిని ఖాతాకు నగదు బదలీ చేసినట్లు ఆయన వివరించారు. ప్రమాదంలో మరణించిన కుటుంబ యజమానికి కుటుంబానికి అసరాగా ఉండేందుకు రూ. 5లక్షలు సాయం అందించేందుకు మార్గ దర్శకాలకు అనుగుణంగా పథకం అమలు అవుతుందన్నారు. జులై 15వరకు భీమాసంస్థలు ద్వారా అమలు చేయగా క్లైయిమ్‌ల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో జులై 16వతేదీ నుండి ప్రభుత్వం ద్వారానే భీమా అమలు అవుతుందన్నారు. ఈపథకంలో ప్రయోజనం పొందేందుకు సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

# త్వరలో 68వ రైల్వే వారోత్సవాలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 5 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం మీద (ఓవర్ ఆల్‌గా) అత్యుత్తమ పనితీరును ప్రదర్శించిన డివిజన్లుగా సికింద్రాబాద్, విజయవాడ డివిజన్‌లు జనరల్ మేనేజర్ ఉత్తమ ప్రతిభ షీల్డుకు సంయుక్తంగా ఎంపికయ్యాయి. భారతీయ రైల్వే 68వ వారోత్సవ వేడుకలు త్వరలో నిర్వహించనున్నట్లు ఈ మేరకు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. గత ఆర్థిక సంవత్సరం (2022-23)లో విశిష్ట ప్రతిభా సామర్థ్యాలు కనబర్చిన డివిజన్‌లు, యూనిట్లకు సికింద్రాబాద్‌లోని రైల్ కళారంగ్‌లో జరిగే రైల్వే వారోత్సవాల అవార్డుల ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన డివిజన్లు, యూనిట్లకు విశిష్ట రైల్వే పురస్కారాలు-2023ను ప్రధానం చేయనున్నారు. **సమర్థత షీల్డులు :** ఉత్తమ పనితీరును ప్రదర్శించి, ప్రస్తుత షీల్డులు దక్కించుకున్న డివిజన్లు, యూనిట్ల వివరాలు ఇలా ఉన్నాయి.. అకౌంట్స్ విభాగానికి సంబంధించి విజయవాడ డివిజన్, శుభమైన రైల్వే స్టేషన్‌గా గుంతకల్లు రైల్వే స్టేషన్ జీఎం. షీల్డులను దక్కించుకున్నాయి. కమర్షియల్-విజయవాడ డివిజన్, సర్వేలు, నిర్మాణాలకుగాను ఖాజీపేట నిర్మాణాల విభాగం డిప్యూటీ చీఫ్ ఇంజినీర్‌కు, విద్యుత్ జనరల్ సర్వీసు విభాగానికి-హైదరాబాద్ డివిజన్, విద్యుదీకరణ-గుంటూరు, రన్నింగ్ రూముల నిర్వహణ-సికింద్రాబాద్, ఉత్తమ డీజిల్/విద్యుత్ కోషెడ్‌లుగా గుంతకల్లు డివిజన్‌లోని గుత్తి, విజయవాడ షెడ్డులు సంయుక్తంగా, ట్రాక్ మెషిన్‌ల నిర్వహణ-సికింద్రాబాద్, గుంతకల్లు డివిజన్‌ల సంయుక్త, ఉత్తమ ట్రాక్ షీల్డ్‌లను సికింద్రాబాద్, గుంతకల్లు డివిజన్‌లు సంయుక్తంగా లెవెల్ క్రాసింగ్ గేట్ల ఎత్తివేతలో ఉత్తమ డివిజన్‌గా హైదరాబాద్ డివిజన్, సివిల్ ఇంజినీరింగ్-సికింద్రాబాద్, ఇంజినీరింగ్ వర్క్స్, వంతెనల నిర్వహణలకు-విజయవాడ, ఉత్తమ డెమో, మెమో, ఇఎంయు షెడ్డుల నిర్వహణకు సంబంధించి రాజమండ్రి ఎంసిఎస్‌కు, పర్యావరణం, గృహ సంరక్షణ-సికింద్రాబాద్, మెకానికల్-విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్లు సంయుక్తంగా గాను, దూరప్రయాణం చేసే రైలు నిర్వహణకు తిరుపతి-జమ్ముతావి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 22705/06 హం సఫర్ ఎక్స్‌ప్రెస్ నిర్వహణకై గుంతకల్లు డివిజన్ పరిధిలోని తిరుపతి కోచింగ్ డిపోకు, ఉత్తమ మెకానికల్ వర్క్ షాపుగా తిరుపతి సిఆర్ఎస్, మెడికల్-లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి, ఉత్తమ సరుకు రవాణాకై-విజయవాడ-ఉత్తమ రైళ్ల నిర్వహణ-విజయవాడ, ఉత్తమ ఎస్ అండ్‌టి విభాగానికి విజయవాడ డివిజన్లకు, ఉత్తమ రైల్వే పాఠశాలలు-హైదరాబాద్ డిజన్ పరిధిలోని సౌత్ లాలాగూడలో ని రైల్వే మిక్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌కు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి, పర్సనల్ బ్రాంచి, సెక్యూరిటీ, రాజభాష అమలుకు సంబంధించి, స్క్రాప్ డిస్‌పోజల్లకుగాను ఉ త్తమ డివిజన్‌గా సికింద్రాబాద్ డివిజన్ ఎంపికైంది. రైల్వే భద్రతా-గుంటూరు, ఉత్తమ యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ నిర్వహణకై గుంతెకల్లు డివిజన్ పరిధిలోని రేణిగుంట(ఎఆర్‌టి), ఉత్తమ ఎంఆర్‌విగా గుంటూరు, సికింద్రాబాద్ డివిజన్‌లు సంయుక్తంగా, స్పోర్ట్స్ నిర వ్వహణకై-రాయనపాడు మెట్టుగుడ వర్క్‌షాపులకు సంయుక్తంగా, తొలిసారిగా ప్రవేశ పెట్టిన రైల్ మధర్ అమలులో ఉత్తమ డివిజన్‌గా హైదరాబాద్ డివిజన్ షీల్డ్‌ను దక్కించుకుంది. ఉత్తమ ఆవిష్కరణల డివిజన్‌గా-హైదరాబాద్ డివిజన్లు కైవసం చేసుకున్నాయి.

# వైఎస్సార్సీ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

## - మనకు ఎవరు మంచి చేశారో వారికే ఓట్లు వేయాలి
## - రాయదుర్గంలో సామాజిక సాధికారత బస్సు యాత్రలో నేతలు



సభలో మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరాం

**రాయదుర్గం, డిసెంబర్ 05 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీఠ వేసి సామాజిక సాధికార న్యాయం చేసింది ఒక్క వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, రా ష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపి తలారి రంగయ్య, ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఇతర జిల్లా నాయకులు పునరుధఘాటించారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికారిత బస్సుయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మొదట శాంతినగర్లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి బళ్లారి రోడ్డు మీదుగా భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం తేరు బజారులో నిర్వహించిన సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు న్యాయం జరిగిందని చెప్పడం కోసమే సామాజిక సాధికార బస్సుయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అణగారిన జాతులు కులాలయొక్క స్థితిగతులను మెరుగుపరచడానికి తమ పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదువుకొంటున్నారని, పేదరికానికి తావులేకుండా ప్రభుత్వమే చదివిస్తున్నప్పటికి నారాచంద్రబాబునాయుడు ఇంగ్లీమీడియం చదువు రాకుండా కోర్టుల ద్వారా అడ్డుపడటం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికల్లో రాయదుర్గం ఎమ్మెల్యేగా కాపు రామచంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే తదనంతరం సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎవరూ మంచి చేశారో, ఎవరూ మంచి చేయలేదో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని అందుకు సమయం వచ్చిందని, జగన్ కావాలా, చంద్రబాబు కావాలా నిర్ణయించుకోవాల్సిన అవసరం వచ్చిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నవరత్నాల పథకాల ద్వారా సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేశారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి అంతా ఇంతా కాదని మంత్రి జయరామ్ పేర్కొన్నారు. భవిష్యత్ క్యారెంట్ పేరుతో చంద్రబాబు, టిడిపి నాయకులు చేస్తున్న కార్యక్రమాలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే కాపు మాట్లాడుతూ పుట్టిన పిల్లాడి నుండి పెరిగి పెద్దేయే వరకు అన్ని రకాలుగా కుటుంబానికి అండగా జగనన్న ఉన్నాడన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు రైతులకు రుణమాఫీ చేస్తానని, డ్వాక్రా మహిళలకు రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు మోసం చేశాడని మండిపడ్డారు. ఆడపిల్ల పుట్టిన వెంటనే రూ. 2లక్షలు డిపాజింట్ చేస్తానని మోసం చేసినట్లు పేర్కొన్నారు. సంవత్సరంలో 12సిలెండర్లు ఇస్తానని మోసం చేసిన చంద్రబాబును ఇప్పుడు నమాలా, ఆయన ఒక దుర్మార్గుడని ఆయన అండతో ఇక్కడ కాలవ శ్రీనివాసులు కూడా మంత్రిగా ఉండి అనేక దుర్మార్గాలను చేసినట్లు ప్రతి విషయానికి లంచం తీసుకున్నాడని ఆరోపించారు. వైయస్ఆర్ హయాంలో రాయదుర్గానికి తాగునీరు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్‌రెడ్డిదన్నారు. 14సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండా ఐదేళ్ల కాలవ శ్రీనివాసులు ఎమ్మెల్యేగా ఉన్నా, మంత్రిగా ఉన్నా రాయదుర్గానికి ఎలాంటి మేలు చేయలేదని ఆరోపించారు. గృహనిర్మాణశాఖ మంత్రిగా ఉన్న కాలవ శ్రీనివాసులు నియోజకవర్గంలో ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేదని, రూ. 300కోట్లతో రాయదుర్గం వ్యాప్తంగా రోడ్లు నిర్మించిన ఘనత నాదేనన్నారు. త్వరలోనే బిటిపికి క్రిష్ణాజలాలు తీసుకువచ్చి అక్కడి నుండి రాయదుర్గం, కళ్యాణదుర్గం నియోజక వర్గాల్లో ఉన్న చెరువులన్నింటిని నించే కార్యక్రమం చేపడుతున్నట్లు రాష్ట్ర శిషుసంక్షేమ శాఖ మంత్రి ఉషా పేర్కొన్నారు. అవినీతికి తావులేకుండా ఈ సంక్షే పథకాలు ఎవరైనా చేశారంటే నిరూపించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పద్మావతి, జడ్పిఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మెన్ నదీమ్, నాయకులు మహాలక్ష్మి శ్రీనివాస్, రాయదుర్గం మున్సిపల్ ఛైర్మెన్ పొరాళ్ల శిల్ప, మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజ్‌నాయక్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి సుంకర పద్మశ్రీ అభినందనలు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి కచ్చితంగా సముచిత గుర్తింపును అధిష్టానం ఇస్తోందని ఏపీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మశ్రీ సుంకర వా ఖ్యానించారు. తెలంగాణా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డి ఇందుకు చక్కటి నిదర్శనమన్నారు. తెలంగాణా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న రేవంత్‌రెడ్డికి ఆమె అభినందనలు తెలిపారు. ఇది కాంగ్రెస్ కార్యకర్తలకు గర్వకారణమైన విషయం అన్నారు. పద్మశ్రీ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డిని సీఎంగా అధికారికంగా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్టానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఏఐసీసీ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ప్రకటించ వెంటనే ఎంతో ఆనందం అన్పించిందన్నారు. రాహుల్‌గాంధీ నిర్వహించిన కాంగ్రెస్ జోడో యాత్రలోను, అనేక సందర్భాల్లో రేవంత్‌రెడ్డి పార్టీ కోసం పడిన శ్రమను గమనించానన్నారు. ఆయన పార్టీని తెలంగాణాలో విజయపథంలో నిలబెట్టడంలో సఫలీకృతమయ్యారన్నారు. ఏపీలో తెలంగాణా, కర్నాటకల స్ఫూర్తితో కాంగ్రెస్‌కు కొత్త ఉత్సాహ ం వస్తుందన్నారు. పార్టీ వచ్చే ఎన్నికల్లో అనుహ్యంగా గట్టి ప్రత్యామ్నయశక్తిగా ఎదుగుతుందన్నారు.

## రేవంత్‌రెడ్డికి బాలకృష్ణ అభినందన

**అమరావతి, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ద్వితీయ సిఎంగా బాధ్యతలు చేపట్టనున్న ఎనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అంటూ తెదేపానేత, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా రాజకీయాల్లో అంచెలంచెలుగా రేవంత్‌రెడ్డి ఎదిగారని అన్నారు. తెలంగాణ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా వారి ఆకాంక్షను నెరవేరాన చలని , అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంగా ముందుకు సాగాలని ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి పదవి మీ పాలన మార్క్‌తో తెలంగాణ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నానని బాలకృష్ణ పేర్కొన్నారు.

# అంగరంగవైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

## - ఇంటింటా పసుపు నీళ్లు సమర్పణ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. ప్రతి ఏడాది దేవస్థానం నుంచి ఏడు గంగమ్మలకు సారె బహూకరించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి ధర్మకర్తల మండలి ఉండటంతో ఛైర్మెన్‌అంజూరు తారక శ్రీనివాసులు చొరవ తీసుకొని ఆది నుంచి జాతర కమిటి నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకమైంది. గత ఐదు రోజులుగా వర్షాభావ పరిస్థితులను తుఫాను ప్రభావం చోటుచేసుకోగా మంగళవారం ఉదయం నుంచి కాస్తా తెరపించడంలో జాతర నిర్వాహకులు ఏర్పాట్లును ముమ్మరం చేశారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం సారె బహూకరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని అలంకార



మండపంలో గంగమ్మలకుఅందించే సారెను సిద్దం చేసారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధరెడ్డి దంపతులు హాజరు కాగా ఏర్పాట్లను ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పొరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిధుల కాళ్ళకుఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులుతీర్చుకుంటుండగా భక్తి శ్రద్దలతో అతిధులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మగుడివీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. ఏడుగంగమ్మల ఆలయంలోఅమ్మవారికి సారెను శాస్త్రోక్తంగా సమర్పించారు. అక్కడ అతిధితులకు పోలసామి స్వర్ణమూర్తి సారధ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూయాదవ్ పర్యవేక్షించారు. ట్రాపిక్‌కు అంతరాయం లేకుండా ట్రాపిక్‌ను రియాజ్ వారి సిబ్బందిపర్యవేక్షించారు. బోర్డుఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు కొండూరు సునిత, సుమతి, జయశ్యాం, వైకాపాకుచెందిన కొండూరునరసింహారాజు లక్ష్మీపతి, రవి, చంద్రరాజు, కోళ్ళూరు హరినాయుడు, రమణయ్యనాయుడు, చింతామణి పాండు పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ కెయస్. రామారావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రాజు, హరియాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# నాసిరకం అన్నప్రసాదం పెట్టకండి - నాణ్యమైన బియ్యంతో అన్నప్రసాదం అందించండి

## రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి. నవీన్‌కుమార్‌రెడ్డి

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నం పరబ్రహ్మస్వరూపం"అనే సూక్తిని టిటిడి అధికారులు పాటించడం లేదని, తిరుమలలోని వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో అన్నం నాసిరకంగా ఉందని, తినడానికి వీలులేకుండా ఉందని భక్తులు సిబ్బందిని నిలదీస్తున్న ఘటనకు టిటిడి అధికారులు సమాధానం చెప్పాలని రాయలసీమ పోరాటసమితి కన్వీనర్ పి. నవీన్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. అన్నప్రసాదమా ?నాసిరకం ప్రసాదమా?అని ప్రశ్నించారు. టిటిడి అన్నప్రసాదానికి తెలంగాణా రైస్‌మిల్లర్ల నుండి నేరుగా నాణ్యత ఉన్న సోనామసూరి బియ్యం కొనుగోలు చేయాల్సిన టిటిడి అధికారులు ఇలా నాసిరకంతో భక్తులకు వడ్డించడం మంచిది కాదన్నారు. సామాన్యభక్తులు ఎంతో పవిత్రంగా భావించే అన్నప్రసాదాల నాణ్యత తీసికట్టుగా తయారవడం దేనికి నిదర్శనమన్నారు.

# ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల రెగ్యులేటరీ కమిషన్‌ను తోసిపుచ్చిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులను ఖరారు చేస్తూ నియంత్రమండలి(ఫీజు రెగ్యూలేటరీ కమీషన్) తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర హైకోర్టు తోసిపుచ్చింది. ఈ నిర్ణయం సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. తాజాగా కమీషన్ ఖారారు చేసిన ఇంజినీరింగ్ ఫీజులను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఇంజనీరింగ్ కళాశాల ఖర్చులలో భాగంగా కమీషన్ విధించిన పరిమితులు చెల్లవని హైకోర్టు స్పష్టం చేసింది. కమిషన్ కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించడం కోసమే ఇటువంటి చట్ట వ్యతిరేక ప్రక్రియను చేసిందని న్యాయస్థానం పేర్కొంది. కమీషన్ చట్ట ప్రకారంగా ఫీజులను ఖరారు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కళాశాల తరపున న్యాయవాది మతుకుమిల్లి శ్రీవిజయ్, రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, రెగ్యూలటరీ కమీ షన్ తరపున సుదేశ్ ఆనంద్ వాదనలు విన్పించారు.

# అన్నమయ్య జిల్లాలో 6 వేల ఎకరాల్లో అరటి పంట ధ్వంసం

## అన్నదాతలను ఆదుకుంటామని కలెక్టర్ గిరీషా హామీ

## ఎకరాకు 30 వేలు పరిహారం ఇవ్వాలని తెలుగుదేశం డిమాండ్

**రాజంపేట అర్బన్, డిసెంబరు 5 ప్రభాతవార్త** మిచౌంగ్ తుఫాను అన్నమయ్య జిల్లాపై విరుచుకుపడింది. అన్నదాతల వెన్ను విరిచింది. అరటి రైతులను కోలుకోకుండా దెబ్బ తీసింది. తుఫాను ఈదురు గాలులతో 6 వేల ఎకరాల్లో అరటి తోటలు ధ్వంసమయ్యాయి. ఉద్యానవనశాఖ అధికారులు 4153 ఎకరాల్లో అన్నమయ్య జిల్లాలో పంటనష్టం వాటిల్లినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. మంగళవారం దెబ్బతిన్న అరటితోటలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పరిశీలించారు. పంటనష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. అరటి రైతులకు ఎకరాకు 30 వేలు పంటనష్టపరిహారం చెల్లించాలని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు డిమాండ్ చేశారు. సోమవారం రాత్రి తుఫాను ప్రభావంతో పెద్దఎత్తున వీచిన ఈదురు గాలులు, రాజంపేట డివిజన్‌లోని రాజంపేట నియోజకవర్గంలో 1344 ఎకరాల్లో అరటి తోటలు ధ్వంసమయ్యాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని రైల్వేకోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాల్లో 1250 ఎకరాల్లో అరటి తోటలు పెద్దఎత్తున దెబ్బతినగా ఒక్క పుల్లంపేట మండలంలోనే 1326 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు రాజంపేట ఉద్యానవనశాఖ అధికారి సురేష్‌రెడ్డి తెలిపారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో 2767 ఎకరాల్లో పంటనష్టం



జరిగింది. మొత్తం 2 నియోజకవర్గాల్లో 4153 ఎకరాల్లో పంటనష్టం జరిగింది. అరటి పంటకు 40.49 కోట్లు నష్టం వాటిల్లినట్లు జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి నియోజకవర్గంలో పంటనష్టం గురించి జిల్లా కలెక్టర్ గిరీషాకు వివరించారు. రాజంపేట నియోజకవర్గంలో పెద్దఎత్తున అరటి పంటలు ధ్వంసమైనా మేడావారిపల్లె, కొత్తపల్లె, ఆకేపాడు, కొమ్మివారిపల్లె గ్రామాల్లో తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు పర్యటించారు. ప్రభుత్వం ఎకరాకు 10 వేలు మాత్రమే ఆర్థికసాయం అందిస్తుందని, ఈ మొత్తాన్ని 30 వేలకు పెంచితే తప్ప అరటి రైతులు గట్టెక్కలేరని పేర్కొన్నారు.

మరోవైపు తుఫాను ప్రభావంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని గుంజననది పొంగి ప్రవహిస్తోంది. రాజంపేట నియోజకవరగ ంలో పింఛా ప్రాజెక్టు నుంచి 1235 క్యూసెక్కుల వరదనీటిని చెయ్యేరు నదిలోకి విడుదల చేశారు.



## ఆగని వర్షం - అంతటా కష్టం నానిన గింజలు - కూలిన ఆశలు

### భారీ వర్షంతో ఏకమైన వాగులు, దారులు తీర గ్రామాల్లో పునరావాస కేంద్రాలు

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ.** మిచౌంగ్ తుఫాను మంగళవారం సాయింత్రానికి తీరాన్ని దాటింది. ఈలోగా గడిచిన 36 గంటలలో ప్రళయాన్ని సృష్టించింది. జోరు వర్షంతో వాగులు దారులు ఏకమయ్యాయి. గుమ్మం దిగితే బయటకి వెళ్ళే దారేలేదు. పరిస్థితి ఆగమ్యగోచరం కొయ్యని వరికి ఇక గ్యారెంటీలేదు. నీరు లాగేసరికి గింజలు, గడ్డి కూడా కుళ్లిపోతాయి. గట్టుకొచ్చిన ధాన్యానికి గండం గడిచింది. ఇక చేలో మిగిలిన వరి బాతుల పరమే. రెండు జిల్లాల్లోను ఇంకా 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వబ్బిడికావల్సివుంది. ఏలూరు, పశ్చిమ జిల్లాలలో అత్యధికంగా కృష్ణా పరివాహక ప్రాంతంలోను, పశ్చిమలో బంగాళాఖాతం పరివాహక ప్రాంత మండలాలలోను అత్యధిక వర్షపాతం నమోదయ్యింది. కొల్లేరు సమీపంలోని ఆకివీడులో గడిచిన 24 గంటలలో 250 మి.మీ. వర్షపాతం నమోదయ్యింది. సగటున గంటకు సెంటిమీటరు వర్షం కురిసింది. కాళ్ళ, ఉండి, భీమవరం, మొగల్తూరు, నరసాపురం, ముదినేపల్లి, మండవల్లి మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయింత్రానికి ఈ మండలాల్లో 20 సెంటిమీటర్ల పైగా వర్షపాతం నమోదు కావడం విశేషం. ఈ ఏడాదిలో ఇదే అత్యధికం. జూన్ నెల నుండి డిశెంబర్ నెల వరకు వర్షం మొఖం చాటేసింది తీరా వరి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం రైతు పాలిట శాపంగా మారింది. ఏలూరు జిల్లాలో ఇంతవరకు 261 రైతు భరోసా కేంద్రాల నుండి రూ. 225 కోట్ల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. పశ్చిమ గోదావరిలో ఇంతవరకు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. తుఫాను తీవ్రత ఎక్కువ కావడంతో నరసాపురం, మొగల్తూరు, భీమవరం,ఆకివీడు మండలాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొగల్తూరు మండలంలో 7, నరసాపురం మండలంలో 5 పునరావాస కేంద్రాలను తెరిచారు. జిల్లాల్లో 9 మండలాల్లో 24 పునరావాస కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఏలూరు జిల్లాల్లో జంగారెడ్డిగుడెం, జీలుగుమిల్లి, ముదినేపల్లి, మండవల్లి తదితర మండలాల్లో వరి పంట దారుణంగా నష్టపోయింది. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ భీమడోలు, పెదపాడు మండలాలలో విసృతంగా పర్యటించారు. ఏలూరు జనరల్ ఆస్పత్రిలోకి ముంపునీరు చేరడంతో సత్వర చర్యలు చేపట్టారు. తుఫాను పరిస్థితిని పరిశీలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా కె. కన్నబాబును నియమించింది. ఆయన తీర గ్రామాల్లోను, ఆచంట మండలాల్లోను విసృతంగా పర్యటించారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి, ఆర్డీఓ అంబరీష్ ఆయన వెంట పాల్గొన్నారు.

తుఫాను తీరం దాటే సమయంలో జిల్లాలోని వీరవాసరం మండలంలోని టోర్నడో సుడిగాలి మీద పడడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల కరెంటు స్తంబాలు, రేకుల షెడ్లు నేలకూలాయి. ఈ సమయంలో భారీ వర్షం కురవడంతో ఎవరు బయటకు రాలేదు. దీంతో ప్రాణనష్టం వాటిల్లలేదు. ఉమ్మడి పశ్చిమలో 48 మండలాలలోను తఫాను తీవ్రత ఎక్కువుగా కనబడింది. గతంలో తుఫానులు వచ్చిన ఏదో ప్రాంతానికి పరిమితం అయ్యేది. అయితే ఈసారి అత్యధిక జిల్లాలపై తుఫాను ప్రభావం పడింది. పనల మీద వున్న చేలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దువ్వ, వరిగేడు, బల్లిపాడు మండలాల్లో పర్యటించారు. ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఇప్పటికే 880 కోట్లు జమచేయడం జరిగిందన్నారు. మరో 2 వేల మంది రైతులకు రెండు రోజుల్లో 200 కోట్లు జమ చేయగలమని తెలిపారు.

## సామాజిక సాధికారత బస్సు యాత్ర నిర్వహించే అర్హత వైఎస్సార్సీకి లేదు

### - టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు ధ్వజం

**అనంతపురం, డిసెంబర్ 05 ప్రభాతవార్త బ్యూరో** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేరుకే పేదల ప్రభుత్వమని బడుగు వర్గాలకు చేసిందేమీ లేదని, ప్రస్తుతం సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహించే అర్హత వైసీపీ వారికి లేదని ఈ యాత్ర వైసీపీ నయవంచక యాత్ర అని, దగాకోరుల దండయాత్ర అని, మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సామాజిక సాధికారత బస్సు యాత్రను నిర్వహించే అర్హత లేదని, వైసీపీ పేరుకే పేదల ప్రభుత్వం అని ఇది రెడ్ల రాజ్యమని అందులో నలుగురు రెడ్లది కీలకంగా జరుగుతోందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. సామాజిక సాధికారత బస్సుయాత్రను నిర్వహించే అర్హత వైసీపీ నాయకులకు లేదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిన మేలు ఏమీ లేదని పేరుకు మాత్రమే బడుగుల ప్రభుత్వమని ఆయన ఆక్రోశం వెల్లగక్కారు. వైసీపీ ప్రభుత్వంలో ఉన్న బిసి మంత్రులు దద్దమ్మలుగా తయారయ్యారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రిగా ఉన్న బిసి మంత్రి వేణుగోపాల కృష్ణ, మాజీ టిటిడి బోర్డు మెంబర్ సుబ్బారెడ్డికి కాళ్ల మొక్కారన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుర్చీలో కూర్చుంటే వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నారాయణస్వామి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పక్కన చేతులు కట్టుకుని కూర్చుంటారని, ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీ మంత్రులు, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఊడిగం చేస్తున్నారని ఆయన ఆరో పించారు. వైసీపీ ప్రభుత్వంలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఏమీ జరగలేదని ఆలోచించాలన్నారు. వైసీపీలో ఉన్న ఎస్సీ, బిసి, ఎస్టీ నాయకులు మొనగాళ్లమంటూ బస్సు యాత్రలు చేస్తున్నారని నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో ఆయా వర్గాలకు ఏమి జరగలేదని బిసిలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రక్షణ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో 74 మంది బిసిలను కిరాతకంగా హత్య చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు జరిగిందేమీ లేదన్నారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా గత నాలుగున్నరేళ్ల కాలంలో ఎస్టీలకు ఎన్ని భూములు కొనిచ్చారు, ఎంత మందికి పంచి ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు. వివిధ సంక్షేమ కార్పోరేషన్ల ద్వారా అభివృద్దే జరగలేదన్నారు. పేరుకే కార్పోరేషన్ల ఏర్పాటు చేశారని, అందులో కూర్చునే కుర్చీలు కూడా లేవన్నారు. ఈ పరిస్థితుల్లో



ఎంసిఆర్‌డి వారి రిపోర్టు ప్రకారం 2020 నుంచి ఇప్పటి వరకు ఆంధ్రలో దళితులపై దాడులు పెరిగినట్లు తెలిపారు. 2020లో 1950 జరిగితే 2022లో 2315 దాడులు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మహిళలపై జరిగిన దాడుల్లో కూడా ఏపిలో ఎక్కువని, 169 రేటింగ్ ఉందని ఆయన గుర్తు చేశారు. రాయదుర్గంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డిపై స్థానిక నాయకులే అసంతృప్తితో ఉన్నారని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు ఆయన కూడా చేసిందేమీ లేదని కాలవ ధ్వజమెత్తారు.

## బలీయమైన ఆర్థిక శక్తిగా భారత్

### -దేశ ఆర్థిక వ్యవస్థపై చర్చలో విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు

**విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త** ప్రపంచంలో భారతదేశం బలీయమైన ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతోందని వైఎస్సార్సీపీ సభ్యులు వి. విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అత్యధిక జిడిపి కలిగిన దేశాలలో 10వ స్థానంలో ఉన్న భారత్ పదేళ్ళ వ్యవధిలో 5వ స్థానానికి చేరిందని అన్నారు వచ్చే అయిదేళ్ళలో భారత్ 5ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను అధిగమించి ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని చెప్పారు. దేశ ఆర్థిక స్థితిగదులు అన్న అంశంపై మంగళవారం రాజ్యసభలో జరిగిన స్వల్ప వ్యవధి చర్చలో మాట్లాడుతూ విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. అత్యంత వేగంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధి.. తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు యావత్తు మందకొడిగా కొనసాగుతున్న నేపథ్యంలో భారత ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు పోతోందని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది మన జిడిపి భారీగా పెరిగి 7.2 శాతంగా నమోదైంది ఆవిర్భవిసు_న్న ఆర్థిక వ్యవస్థలతో పోల్చుకుంటే ఇది రెండు రెట్లు ఎక్కువ ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం రెండవ క్వార్టర్లో దేశ జిడిపి 7.6శాతం వృద్ధితో మార్కెట్ అంచనాలను మించిపోయిందని అన్నారు. పన్నుల వసూళ్ళలో గణనీయమైన వృద్ధి... పన్నులు నానాటికి సాధిసు_న్న గణనీయమైన వృద్ధి భారత్ ఆర్థిక పురోగతికి ఇంధనంలా మారింది పదేళ్ళలో ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 160శాతం పెరిగాయి 2013-14 మధ్య 6.4 లక్షల కోట్ల రూపాయలు ఉన్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ళు 2022-23 నాటికి 16.6లక్షల కోట్లకు చేరాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో పన్నుల వసూళ్ళు 18శాతం పెరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో జిఎస్టి వసూళ్ళు 13.3లక్షల కోట్లు అంటే సగటున 1.66లక్షల కోట్లు జిఎస్టీ వసూళ్ళు జరుగుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఇది 12శాతం పెరిగింది. పన్నులు పెద్దగా పెంచకుండానే ఇంత భారీగా పన్నులు వసూళ్ళు జరగడం వెనుక ప్రభుత్వం సామర్థ్యం పనితీరు స్పష్టం అవుతున్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. డిజిటల్ చెల్లింపల్లో రికార్డులు... డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రదేశాలను అధిగమించి భారత్ దూసుకుపోతోంది 2022 లో దేశంలో 89మిలియన్ల డిజిటల్ చెల్లింపుల విధానాన్ని అనుసరిస్తున్న అన్ని దేశాలను కలుపుకున్నా భారత్ లో జరిగినన్ని డిజిటల్ లావాదేవీలు జరగలేదు అంటే ప్రపంచ దేశాలలో జరిగిన రియల్ టైం పేమెంట్లలో సగానికి పైగా భారత్‌లోనే జరిగాయిని పేర్కొన్నారు. పడిపోతున్న రూపాయి మారకం విలువ దేశ ఆర్థిక రంగం శరవేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో డాలర్ తో రూపాయి మారకం విలువ కూడా అంతే వేగంగా పడిపోవడం పట్ల విజయసాయిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.



2022 లో ఆసియా కరెన్సీలోకెల్లా మారకం విలువలో తీవ్ర ఒడిదుడుకులకు లోనైన కరెన్సీ రూపాయి మారకం విలువ 80 రూపాయలు దాటేసింది ప్రస్తుతం ఒక డాలర్‌కు రాపాయి విలువ 83రూపాయల 40పైసలకు చేరిందని అన్నారు. గడిచిన అయిదేళ్ళుగా రూపాయి మారకం విలువ ఇలా క్షీణిస్తూనే ఉంది ముడి సరుకులు ఆయిల్ దిగుమతులపై భారత్ భారీగా ఆధారపడినందకు దీనీ ప్రభావం దేశంలోని ఉత్పాదక రంగంపై తీ వ్రంగా పడిందని అన్నారు. రూపాయి మారక విలువ క్షీణత ప్రభావంతో ఉత్పాదక రంగం తీవ్ర ఒడిదుకులను ఎదుర్కొంటోంది రిజర్వ్ బ్యాంక్ గణాంకాల ప్రకారం రూపాయి మారక విలువ ‍తో ద్రవ్యోల్బణం 15బేసిస్ పాయింట్లు పెరిగి సామాన్యుడిపై మరింత భారం పడింది.



## కొండెవరంలో సుడిగాలి భీభత్సం - సుమారు 40 పైగా ఇళ్లకు ఎగిరిపోయిన పై కప్పులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఏర్పడిన ఈదురు గాలులు కారణంగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత_పల్లి మండలం కొండెవరం ఇందిరా కాలనీలో సుమారు 30 పెంకుటిళ్ళకు పైగా పై కప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు కూడా నేలకొరగడంతో విద్యుత్తుకు అంతరాయం కల్గింది. దీంతో సుమారు 40 కుటుంబాలకు పైగా నిరాశ్రయులు అయ్యారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా ఈదురుగాలులతో పాటు సుడిగాలి చెలరేగడంతో పెంకిటిళ్ళు పైకప్పులు గాలిలోకి లేచిపోవడంతో పాటు నేలరాలాయి. అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామానికి భయ కంపితులమై ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రోడ్ల మీదకు పరుగులు తీశామన్నారు. చిన్నపిల్లలు , వృద్దులతో పాటు ఇళ్లలోంచి బయటపడటానికి అవస్థలు పడాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తహసీల్దార్ జివిఎస్ ప్రసాద్‌ను వివరణ కోరగా పై కప్పులో నేలరాలి దెబ్బతిన్న ఇళ్ళు, నిరాశ్రయులైన కుటుంబాల గణన జరుగుతుందని తెలిపారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్టు 175 గ్రాముల బంగారు నగలు స్వాధీనం

**రేణిగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాలతో రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ సూచనల మేరకు అర్బన్ సీఐ సుబ్బారెడ్డి తమ సిబ్బందితో వలపన్ని మంగళవారం నలుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను అదుపులోకి తీసుకుని వారి వద్ద 175 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయమై అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ సీఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం దిండికల్ జిల్లాకు చెందిన గురునాథం(37), మయకాలై(57), తేనె జిల్లాకు చెందిన పాలిస్వామి(57), కరుణానిధి(55)లు ఇళ్ళలో ఎవరూ లేని సమయం చూసుకుని దొంగతనాలు చేసేవారన్నారు. వీరిపై ఇతర రాష్ట్రాల్లో కూడా కేసులు నమోదయ్యాయన్నారు. వీరు నలుగురు పాత నేరస్తులుగా తెలిపారు. గత సంవత్సరం డిసెంబరు 16వ తేదీ రాత్రి మయకాలై, పాలిస్వాములు రేణిగుంట మండలం అన్నసంపల్లిలో ఓ ఇంటికి సంబంధించిన మెయిన్ డోర్ లాక్ పగులగొట్టి బీరువా తాళాలు విరగొట్టి బీరువాలో ఉన్న 27 గ్రాముల బంగారు నగలను తస్కరించారు. మరల ఈ ఇద్దరు నేరస్తులు గత సంవత్సరం డిసెంబరు నెల 27వ తేదీ రాత్రి రేణిగుంట పాంచాలి నగర్‌లో 72 గ్రాముల బంగారు నగలను అపహరించారు. ఈ క్రమంలోనే గత నె 7వ తేదీఅర్ధరాత్రి గురునాథం, పాలిస్వామి, మయకాలై, కరుణానిధి, నలుగురు కలసి వెదల చెరువు గ్రామంలోని ఓ ఇంట్లోకి ప్రవేశించి 76 గ్రాముల బంగారు నగలను అపహరించారన్నారు. ఈ మూడు దొంగతనాలపై రేణిగుంట అర్బన్ స్టేషన్‌లోకేసులు నమోదయ్యాయని తెలిపారు. అప్పటి నుంచి నిందితుల కోసం గాలిస్తున్నామని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీరి ఆచూకి తెలుసుకోవడం కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు వేగవంతం చేశామన్నారు. ఈ క్రమంలో వీరిని మంగళవారం ఉదయం రమణ విలాస్ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకుని వారు దొంగలించిన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుందామన్నారు.

ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన స్టేషన్ రైటర్ కృష్ణమూర్తి , సిబ్బంది బారుషా, రాజశేఖర్, సోము, సూర్యనారాయణ, గోపాల్‌రెడ్డి, షణ్ముగం, శ్రీనివాసులు, గౌరిలను అభినందిస్తూ వీరికి రివార్డుల కోసం ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామన్నారు.

## ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యం

### - పంటలను పరిశీలించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కొత్తపేట, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే పంట చేతికొచ్చిన పంట తుఫాన్ ప్రభావంతో కురుసు_న్న వర్షాలకు నీటి పాలై రైతులు తీవ్రంగా నష్టపోయారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్త_పేట నియోజకవర్గ ఇంచార్జి బండారు సత్యానందరావు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం శివారు చిన్నగూళ్ళపాలెంలో నేలకొరిగిన పంట పోలాలను మంగళవారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాటా_డుతూ ముందు నుంచి తుఫాను హెచ్చరికలు ఉన్నా రైతులను అ ప్రమత్తం చేయడంలోనూ, పండిన పంట కొనుగోలు చేయడంలోనూ జగన్ ప్రభుత్వం నిద్రమత్తులో ఉందన్నారు. దీంతో తుఫాను ప్రభావంతో రైతులు నిండా మునిగిపోయారన్నారు. కోతకు రాని పంటలు రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పంట పూర్తి_గా దెబ్బతిన్నాయని రైతులు పూర్తిగా నష్టపోయారని వాపోయారు. అలాగే అరటి, తమలపాకు తదితర ఉద్యాన పంటలు కూడా ఈ తుఫానుకి దెబ్బతిన్నాయన్నారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుని ఉంటే కొంతమేర ఉపయోగం ఉండేదన్నారు.

తక్షణమే ప్రభుత్వం ఎటువంటి ఆంక్షలు, నిబంధనలు లేకుండా, తేమతో సంబంధం లేకుండా తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సత్యానందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎడతెరపిలేని వర్షంతో నిలిచిన బొగ్గుఉత్పత్తి

### - నిర్విరామంగా కురుస్తున్న వర్షంతో ఉపరితలగనుల్లోకి భారీగా నీరు

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** తుఫాన్ ప్రభావంతో సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగిందనే చెప్పొచ్చు. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని కోయగూడెం ఉపరితలగనిలో సోమవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షంతో ఉపరితలగనిలోకి భారీగా నిరుచేరడంతో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. బొగ్గు ఉత్పత్తితోపాటు మట్టితొలగింపు (ఓబీ) పనులు సైతం ఆగిపోయాయి. ఉపరితలగనిలో షిఫ్టుకు 3వేల టన్నుల బొగ్గుఉత్పత్తి జరగాల్సి ఉన్న నేపథ్యంలో వర్షం కారణంగా మూడు షిఫ్టుల్లో బొగ్గు ఉత్పత్తి పనులను నిలిచిపోవడంతో సుమారు 10వేల టన్నుల బొగ్గుఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగింది. అంతే కాదు బొగ్గు ఉత్పత్తికి సంబందించి ముందుగా ఉపరితలగనిలో మట్టితొలగింపు (ఓవర్ బర్డెన్) పనులు జరగాల్సి ఉంటుంది. షిఫ్టుకు 11వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉంటుంది. వర్షం ఎడతెరపిలేకుండా కురుస్తుండటంతో మూడు షిఫ్టుల్లో సుమారు 35వేల క్యూబిక్ మీటర్ల మట్టితొలగింపు పనులు నిలిచిపోయాయి. బుధవారం సైతం వర్షం కొనసాగితే ఉపరితలగనిలోకి భారీగా నీరు వచ్చే చేరే అవకాశం ఉన్నందున నీటిని తొలగించి పనులను ప్రారంభించేందుకు మరో రెండు రోజులు పనులకు ఆటంకం కలిగే అవకాశం లేకపోలేదు. ఈ నేపథ్యంలో సింగరేణికి వర్ష ప్రభావంతో 30వేల మేర



బొగ్గుఉత్పత్తికి, 1లక్ష క్యూబిక్ మీటర్ల మేర మట్టితొలగించే పనులకు ఆటంకం కలిగే అవకాశం లేకపోలేదని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా తుఫాన్ ఎఫెక్ట్‌తో సింగరేణి ఇల్లెందు ఏరియాకు భారీగా నష్టం వాటిల్లే అవకాశం లేకపోలేదు. వర్షం ఆగిన వెంటనే అధికారులు ఉపరితలగనిలో నీటిని తొలగించి పనులను వేగవంతం చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు సమాచారం.

## పండ్ల తోటలు ధ్వంసం - రూ. 2 కోట్లు నష్టం - తెగిన రహదారులు - విరిగిన చెట్లు

రాజంపేట, డిసెంబర్ 5ప్రభాతవార్త:

గత సోమవారం కురిసిన మీచౌక్ తుఫాన్ వేగవంతంగా ఈదురు గాలులు వీచి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు సుమారు 300ల హెక్టార్లలో పండ్ల తోటలు ధ్వంసమయ్యాయి. రెండు కోట్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది. ఈ వరద గాలులకు పెద్దపెద్ద చెట్లు విరిగి రహదారులకు అడ్డంగా పడ్డాయి. దీంతో కొన్ని గ్రామాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. పరికొన్ని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు తెగిపోయి వర్షపునీటితో వాగులను, వంకలను తలపించాయి. సుమారు 27 గ్రామాలకు పైగా రాజంపేట, కోడూరు ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు విరిగిపడి 24 గంటల పాటు చీకటిని అలుముకున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలకు రహదారి తెగిపోవడం ఒక ఎత్తైయితే విద్యుత్ అంతరాయంతో సెల్ ఫోన్ల కమిషన్ కూడా తీవ్ర అంతరాయం కలిగింది. గత సోమవారం మధ్యాహ్నం నుంచొ మంగళవారం సాయంత్రం వరకు చీకట్లో ఉన్న గ్రామాల పరిస్థితి. వరద తాకిడికి దెబ్బతిన్న గ్రామాల వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి లేకుండా పోయాయి. ఇది ఇలా ఉంటే రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంతాల్లో అధిక శాతం రైతులు పండ్ల తోటల సాగుపైనే ఆధారపడతారు. గత ఆరు నెలలు, ఏడాది పాటు రాత్రింబవళ్లు కంటిమీద కునుకు లేకుండా పండ్లతోటలను సాగు చేసుకునే రైతులకు తీరా దిగుబడులు ఇచ్చే సమయంలో ప్రకృతి కన్నె ర్ర చేసి తుఫాన్ రూపంలో అతి వేగంగా వీచిన ఈదురు గాలులకు పండ్ల తోటలు నెలమట్టమయ్యాయి. దీంతో రైతు పరిస్థితి ముందున్న అప్పుల కంటే మరో రెండింతలు అప్పులు కలవని, ములిగే నక్కపై తాటికాయపడ్డట్లు ధయనీయంగా తయారైంది.

బాధితులను ఆదుకుంటాం : కలెక్టర్

తుఫాన్ వరదలకు దెబ్బతిన్న పండ్ల తోటల రైతులను అన్ని రకాల ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్. గిరీష్ అన్నారు. సోమవారం కురిసిన వర్షాలకు, పెనుగాలులకు దెబ్బతిన్న అరటి, బొప్పాయి, ఆకు తోటలను మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాజంపేట, రైల్వేకోడూరు రహదారుల్లో సుడిగాలి పర్యటన చేశారు. దెబ్బతిన్న పండ్ల తోటలను , పొంగిపొర్లుతున్న వాగులు, వంకలను, దెబ్బతిన్న గ్రామీణ రహదారులను పరిశీలించారు. మీచౌక్ తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులకు, ప్రజలకు అన్ని రకాల ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈయనతో పాటు రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట ఆర్డీవో రామ క్రిష్ణారెడ్డి, అన్ని శాఖల అధికారులు కలెక్టర్ సుడిగాలి పర్యటనలో పాల్గొన్నారు.

# 'ఫైటర్' నుంచి దీపికా లుక్

బాలీవుడ్ గ్రీక్ గాడ్ హృతిక్ రోషన్ హీరోగా, యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ సిద్ధార్థ్ ఆనంద్ కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న సాలిడ్‌యాక్షన్ డ్రామా ఫైటర్... అందరికీ తెలిసిందే.. సిద్ధార్థ్ నుంచి పఠాన్ తర్వాత వస్తున్న సినిమా కావటం, హృతిక్‌తో 'వార్' తర్వాత చేస్తున్న రెండో సినిమా కావటంతో ఈచిత్రంపై భారీ హైప్ నెలకొంది.. ఈచిత్రం నుంచి మేకర్స్ సోమవారం హృతిక్‌రోషన్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే.. ఇపుడు మంగళవారం ఈచిత్రంలో



హీరోయిన్ దీపికా పడుకొనే పాత్ర, ఆమె లుక్‌ను రిలీల్ చేశారు.. దీంతో ఆమె కూడ ఇందులో ఓ సోల్జర్‌గా కన్పించనున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది.. ఆమె మిన్నీ అనే పాత్రలో కన్పించనున్నట్టు మేకర్స్ రివీల్ చేశారు.. ఇక ఈ అవైటెడ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 25న గ్రాండ్ ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో విడుదల కాబోతోంది. ఈ మేరకు సన్నాహాలు చేస్తున్నారు.




లేటెస్ట్ ఫోటో షూట్: ఆమ్నా షరీఫ్

# కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారు: నితిన్

నితిన్, శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్..ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ఠ్ మూవీస్ ,రుచిత ఎంరటట్రైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్ మూవీస్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి, నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకెళ్ల సమర్పకులుగా వ్యవహరించారు.. ఈ మూవీ డిసెంబర్ 8న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా స్పెషల్ అన్నారు. ఇంతవరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదన్నారు.. ఇలాంటి పాత్రను నాకు ఇచ్చిన దర్శకుడు వక్కంతం వంశీ గారికి థాంక్స్ అన్నారు రాజశేఖర్‌గారు చేసిన మగాడు సినిమాతో మా నాన్న డిస్ట్రిబ్యూషన్ చేశారని, ఆసినిమా హిట్ అయ్యిందికాబట్టే మా నాన్న ఈ ఇండస్ట్రీలో




ఉన్నారని తెలిపారు.. ఆయన ఇండస్ట్రీలో ఉన్నారు కాబటేన నేను హీరోగా ఉన్నానని అన్నారు. ఈసినిమా చూసిన నా ఫ్యాన్స్, ప్రేక్షకులు అంతా కాలర్ ఎగరేసుకుని థియేటర్ నుంచి బయటకు వస్తారని . డిసెంబర్8న గట్టిగా కొట్టబోతున్నామని అన్నారు. నిర్మాత నిఖితా రెడ్డి మాట్లాడుతూ, డిసెంబర్8న సూపర్ డూపర్ హిట్ సినిమా వస్తోందన్నారు. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సూపర్‌హిట్ కాబతోందని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రీలీల,సుధాకర్‌రెడ్డి, దర్శకుడు వక్కంతం వంశీ, రాజశేఖర్, జీవిత, అభిషేక్ అగర్వాల్, వివేక్ కూచిభొట్ల తదితరులు మాట్లాడారు.

# 'పుష్ప-2' తాజా ముచ్చట్లు



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికమందన్న హీరోయిన్‌గా నటిస్తు న్న పాన్‌ఇండియా మూవీ పుష్ప2.. భారీ అంచనాలు నెల కొల్పుతూ ఈచిత్రం షూటింగ్‌ను దర్శకుడు సుకుమార్ శరవేగంగా పూర్తిచేస్తున్నారు. రీసెంట్‌గా ఓ భారీ షెడ్యూల్‌ను మేకర్స్ స్టార్ట్‌చేశారు.. తదుపరి వారం నుంచి పుష్పలో ఓ సాంగ్‌ను మేకర్స్ ప్రారంభించ నున్నారని తెలిసింది. దీంతో ఇప్పటి వరకు సినిమా సుమారు 65 నుంచి 70శాతం మేరకు పూర్తయిందని తెలు స్తోంది.. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుకుమార్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తోంది.

# ఆగస్టు నుంచి 'అఖండ 2' స్టార్ట్!?

క్రియేటివ్, మాస్ సెన్సేషనల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను, నటసింహ నందమూరి బాలకృష్ణ కాంబినేషన్‌లో వచ్చిన 'అఖండ' బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న సంగతి విదితమే.. అప్పటి నుంచి అఖండ2 మూవీ రాబోతున్నట్టు ఇప్పటికే వార్తలొచ్చాయి.. అయితే ఈ సీక్వెల్ ఎపుడు ప్రారంభం కానుంది , ఎపుడు రిలీజ్ చేస్తారు వంటి విషయాలపై క్లారిటీ ఇప్పటివరకు రాలేదు.. తాజాగా బోయపాటి శ్రీను అఖండ2 స్క్రిప్టు వర్క్‌చేస్తున్నారని వచ్చే ఆగస్టులో ఈసినిమా అధికారికంగా స్టార్ట్ చేయాలని ప్లాన్‌లో ఉన్నారని తెలిసింది. ఈ కథలో సోషియో ఫాంటసీ ఎలిమెంట్స్



ఉంటాయని, మెయిన్ కథాంశతమే చాలా కొత్తగా ఉంటుందని తెలిసింది.. బాలయ్య నుంచి మరో వినూత్న సినిమా రాబోతోందని అంటున్నారు. అంతేకాకుండా బోయపాటి మార్క్ యాక్షన్‌సీన్స్, పొలిటికల్ పంచ్‌లు ఈచిత్రంలో భారీగా ఉంటాయని తెలిసింది.. ప్రస్తుతం బాలయ్య, డైరెక్టర్ బాబీతో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే.. ఈసినిమా తర్వాత బాలయ్య, దర్శకుడు బోయపాటి శ్రీను కలయికలో అఖండ2 సినిమా రాబోతోందని టాక్ విన్పిస్తోంది. అధికారికంగా వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రామిసింగ్‌గా షారూఖ్ 'డంకీ' ట్రైలర్

బాలీవుడ్ స్టార్ హీరో షారూక్‌ఖాన్ హీరోగా ఈ ఏడాదిలో నటించిన మూడవ చిత్రం రిలీజ్‌కు సిద్ధమవుతోంది.. బాలీవుడ్ టాప్ దర్శకుడు రాజ్‌కుమార్ హిరానీతో ప్లాన్ చేసిన చిత్రం డంకీ... మొదటి నుంచి మంచి బజ్ ఏర్పరచుకుంది.. ఈచిత్రాన్ని మంచి ఫన్‌ప్రోమోస్ పాటలతో ప్రమోట్ చేస్తూ వచ్చిన మేకర్స్ ఇపుడు సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ అదిరిపోయేలా ప్రామిసింగ్‌గా ఉంది.. షారూఖ్ తన గ్యాంగ్‌తో కలిసి ఇండియా నుంచి లండన్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. ఈ క్రమంలో వారు వెళ్లటానికి ఎలా ప్రిపేర్ అయ్యారు. వారికి కచ్చితమైన ఇంగ్లీషు



రాదు,, అని వారిని రిజెక్ట్ చేయటం,,అలాగే ఎన్నో ఏళ్ల క్రితం భారత్‌లోకి అడుగుపెట్టినపుడు తెల్లవారిని వాళ్లకి హిందీ వచ్చా అని మనం అడిగామా? అని అలాంటివి హిరానీ మార్క్‌ను చూపిస్తు న్నాయి.. అలాగే వారు బోర్డర్ దాటే సమయంలో ఎదుర్కొన్న సవాళ్ల లాంటివి డీసెంట్ యాన్‌ను కూడ దర్శకుడు ప్రజెంట్ చేశారు. షారూక్‌లో మూడు డిఫరెంట్ షేడ్ లుక్స్‌లో కూడ కన్పించటం, వీటితో సినిమా మంచి ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాజ్‌కుమార్ హిరానీ గౌరిఖాన్‌లు నిర్మాణం వహించగా, ప్రపంచ వ్యాప్తంగా మేకర్స్ డిసెంబర్ 21న సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

# ప్రభాస్ సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ లాక్

స్టార్ హీరోస్‌లో ఒకరైన పాన్‌ఇండియా స్టార్, రెబల్‌స్టార్ ప్రభాస్ కూడ ఒకరు.. ఇపుడు ఆయన నుంచి ఈ ఏడాది రెండో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దీని తర్వాత ఆయన తదుపరి ప్రాజెక్టులు తెరపైకి రాబోతున్నాయి... ఈచిత్రాన్ని సీతారామం దర్శకుడు హను రాఘవపూడితో ఓ భారీ చిత్రం కూడ ఉంది.. ఈచిత్రంపై పలు ఆసక్తికరమైన అప్‌డేట్స్ వస్తున్నాయి... ప్రస్తుతం ఈచిత్రం ప్రీపొడక్షన్ పనులు స్టార్ట్ చేసుకోగా, వచ్చే ఏడాది వేసవి నుంచి షూట్ స్టార్ట్ కానుందనే టాక్ విన్పిస్తోంది.. ఈచిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ పేరు లాక్ అయినట్టు తెలిసింది.. విశాల్ చంద్రశేఖర్‌నే ఈ భారీ ప్రాజెక్టును చేయనున్నారని అంటున్నారు.. పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.



# చెన్నై వరద బాధితులకు సూర్య సోదరులు ఆర్థికసాయం

తాజాగా తమిళనాట భారీ వర్షాలతో లోతట్టు నప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్న సంగతి తెలిసిందే. కొన్నిచోట్ల ప్రజలు వరదల్లో ఇరుక్కుపోయారు. దీంతో వారి కోసం ఇపుడు కోలీవుడ్ స్టార్ హీరోలు సూర్య, ఆయన తమ్ముడు కార్తీలు వరద బాధితుల సహాయార్థం రూ.10లక్షలు ఆర్థికసాయం అందించి వారి ఉదారతను మరోసారి చాటుకున్నారు.. ఇదిలా ఉండగా సూర్య తన భారీ చిత్రం కంగువతో బిజీగా ఉన్నారు. కార్తీ రీసెంట్‌గా జపాన్ చిత్రంలో నటించి, తెలుగు, తమిళ ప్రేక్షకులకు చేరువైన విషయం విదితమే.





# మరింత పెరిగిన క్రేజ్

బాలీవుడ్‌లో ప్రస్తుతం బాగా విన్పిస్తున్న చిత్రాల పేర్లలో 'యానిమల్' ఒకటి.. భారీ అంచనాల మధ్యవిడుదలైంది. ఈచిత్రంలో బాలీవుడ్ సూపర్‌స్టార్ రణబీర్‌కపూర్ హీరోగా, రష్మిక మంద న్న హీరోయిన్‌గా నటించారు. కాగా టాలీవుడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో రష్మికతోపాటు మరో యంగ్ నటి ప్రేక్షకుల దృష్టిని ఆకట్టుకుంది. ఆమే నటి త్రిప్తి దిమ్రి.. ఈసినిమా తర్వాత ఆమెకు భారీగా క్రేజ్ పెరిగినట్టు తెలిసింది. సోషల్ మీడియా లో కూడ ఈ భామకోసం చాలా మాట్లాడుతూ ఉండగా, ఆమెకు తన సోషల్ మీడియాలో కూడ సాలిడ్ లెవల్‌లో క్రేజ్ అమాంతంగా పెరిగింది. సినిమా రిలీజ్‌కు ముందుకు వరకు 6లక్షలమేరకు ఆమెకు ఫాలోవర్‌న ఉంటే ఈసినిమా రిలీజ్ అయినతర్వాత 1.5 మిలియన్‌కు చేరుకుంది.. దీంతో ఈ భామ ఇపుడు మంచి హాట్‌టాపిక్‌గా మారింది.

# నాని ఆసక్తికర పోస్ట్..



నాచురల్‌స్టార్ నాని ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం హాయ్ నాన్న.. దర్శకుడు శౌర్యున్ తెరకెక్కించారు.. ఫీల్ గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రాన్ని డిసెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈచిత్రం నుంచి రిలీజ్ అయిన ప్రచార చిత్రాలకుఅనుహ్యస్పందన వచ్చిం ది... సినిమాపైమంచి హైప్‌ను తీసుకొచ్చాయి... తాజాగా ఈచిత్రానికి సంబంధించిన విషయాలను ఆడియెన్స్‌కు వెల్లడించేందుకు నాని రెడీ అయ్యారు.తాజాగా విక్టరీ వెంకటేష్‌తో చిట్‌చాట్ వీడియోను రిలీజ్ చేయగా , మంచి స్పందన అందుకుంది.. వెంకటేష్ షేర్ చేసిన పోస్ట్‌పై నాని ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.. మనం ఒకరిని చూస్తూ ఎదిగిన వాళ్లతో కూర్చొని మాట్లాడటం డిఫరెంట్ ఫీలింగ్ అన్నారు.. హాయ్ నాన్న మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం అందించారు.. ఈచిత్రంపై ప్రేక్షకులు, అభిమానుల్లో భారీ అంచనాలున్నాయి.

# సాలిడ్ కాన్ఫిడెన్స్



టాలీవుడ్ యూత్‌స్టార్ నితిన్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీమ్యాన్.. వక్కంతం శ్రీధర్ తెరకెక్కించారు.. ఆసక్తికరమైన ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. ఈచిత్రం నుంచి వచ్చిన పాటలు ట్రైలర్ కూడ ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరి వీటి తర్వాత మేకర్స్ గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అయితే ఈ ఈవెంట్‌లో నితిన్‌కి ఈసినిమాపై పూర్తి కాన్ఫిడెన్స్ ఉందనేది తెలుస్తోంది.. హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ నిర్మాణం వహిస్తున్నాయి..

# 25 మిలియన్ వ్యూస్...

యువతరం నటుడు విశ్వక్‌సేన్ హీరోగా నేహాశెట్టి హీరోయిన్‌గా కృష్ణచైతన్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా మాస్ యాక్షన్ రస్టిక్ మూవీ 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'.. ఈచిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంస్థలపై నాగవంశీ, సాయిసౌజన్య గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రం నుంచి ఇటీవల రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ 'సుట్టంగా.. సుసి ..' మెలోడియస్‌గా అందరినీ ఆకట్టుకుంటూ ప్రస్తుతం యూట్యూబ్‌లో 25 మిలియన్‌కు పైగా వ్యూస్‌తో దూసుకుపోతోందని మేకర్స్ తెలిపారు. అను రాగ్ కులకర్ణి అద్భుతంగా పాడిన ఈ పాటకు శ్రీహర్ష ఈమని అద్భుతమైన లిరిక్స్ రాశారు..వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా మార్చి 8న విడుదల చేయ టానికి మేకర్స్ ఏర్పాట్లు ముమ్మ రం చేస్తున్నారు.



# యుఎస్‌లో మరో మార్క్ క్రాస్



రెబల్‌స్టార్ ప్రభాస్, శ్రుతిహాసన్ హీరోయిన్‌గా తెరకెక్కిన చిత్రం సలార్.. దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించారు.. ఈచిత్రం నుంచి రీసెంట్‌ఆ వచ్చిన ట్రైలర్ సెన్సేషనల్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో అభిమానులు మరింత ఎగ్జయిటెడ్‌గా ఉన్నారు.. కాగా యుఎస్‌లో ప్రీమియర్‌లలో సలార్ తన హవా చాటుకుంటున్నట్టు తెలిసింది.. ఈసినిమా ఇపుడు జస్ట్ అడ్వాన్స్ సేల్స్‌లోనే నాలుగు లక్షల డాలర్లు మార్క్‌ను క్రాస్ చేసి హాఫ్ మిలియన్ దిశగా దూసుకెళ్తోంది.దీంతో సలార్‌పై ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో తెలుస్తోంది..

# ఈ కాలంలో బరువు పెరగకుండా ..

**చలికాలంలో జలుబు, దగ్గు, కీళ్ల పట్టేయడం, శ్వాసకోశ సంబంధిత సమస్యలు చర్మం పొడిబారడం.. వంటి సమస్యలు చాలామందిలో ఎదురయ్యేవే!** అయితే ఈ కాలంలో చాలామంది బరువు కూడా పెరుగుతారని చెబుతున్నాయి కొన్ని అధ్యయనాలు. ఇంతకీ ఈ కాలంలో బరువు పెరగడానికి కారణాలరేంటీ? అని తెలుసుకుం మన శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వుల్ని కరిగించచ్చు. శతాకాలంలో చల్లటి వాతావరణం కారణంగా ఉదయాన్నే లేచి



వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. తద్వారా ఫిట్‌నెస్ రొటీన్ అదుపు తప్పుతుంది. ఇదిలాగే కొనసాగితే మన శరీరంలోని చేరిన క్యాలరీలు కొవ్వుగా రూపాతంరం చెందుతాయి. ఫలితంగా బరువు పెరుగుతాం. అయితే దీన్ని అధిగమించడానికిక్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ముఖ్యమటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీ భాగస్వామి లేదా ఫ్రెండ్‌ని ఫిట్‌నెస్ పార్ట్‌నర్‌గా ఎంచుకొని ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. ఇదే కాదు.. ఈ కాలంలో బరువు పెరగడానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయంటున్నారు నిపుణులు.

**ఎండ తగలకపోయినా...** వాతావరణం చల్లగా ఉన్నప్పుడు వెచ్చదనం కోసంఎండలో నిల్చోవడం మనకు అలవాటే ఈ క్రమంలో ఎండలో వ్యాయామాలు చేసే వారూ లేకపోలేదు. అయితే ఈ కాలంలో కొన్ని రోజులు పొగ మంచు కారణంగా ఎండ రాకపోవచ్చు. ఇలా చలికాలంలో శరీరానికి ఎండ తగలకపోవడం వల్ల సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (ఎస్ఎడి) సమస్య తలెత్తే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇది ఒక రకమైన డిప్రెషన్ లాంటిదే! దీనికి కారణం ఆహారపు కోరికలు మెతాదుకు మించి ఆహారం తీసుకోవడం.. వంటివి తలెత్తుతాయి. ఈ అలవాట్లు అంతిమంగా బరువు పెరిగేందుకు దోహదం చేస్తాయి. కాబట్టి ఉదయం ఎండ లేకపోతే మధ్యాహ్నం పూట కాసేపు వీలు కుదుర్చుకొని ఎండలో గడపడం మంచిదట. అయితే ఈ క్రమంలో సూర్యకిరణాల కారణంగా చర్మ సమస్యలు తలెత్తకుండా సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం మాత్రం మరవద్దు.

**హార్మోన్ల అసమతుల్యత వల్ల....** హార్మోన్లు సమతులంగా లేకపోయినా బరువు పెరగడం మనకు తెలిసిందే! అయితే వాతావరణంలో మార్పులు వచ్చిఆ కొద్దీ హార్మోన్ల సమ తుల్యత దెబ్బతిం టుందని చెబు తున్నార నిపుణులు. ఇది బరువు తగ్గే ప్రక్రియను నెమ్మదించ డంతో పాటు ఆహారపు కోరికలు పెంచు తుంది. తద్వారా ఉకమంగా బరువు పెరుగుతాం. కాబట్టి హార్మోన్ల అసమతుల్యత ఉన్నవారు ఈ కాలంలో రెగ్యులర్ చెకప్స్ చేయించుకోవడం అవసరం. అలాగే ఇందుకోసం మందులు వాడే వారు కూడా డాక్టర్ సలహా మేరకు సీజన్‌ను బట్టి అవసరమైతే మందుల్లో మార్పులు చేర్పులు చేసుకోవాల్సి ఉంటుది.




**అర్ధరాత్రి ఆకలేస్తోందా? ...** శీతాకాలంలో పగటి సమయం కంటే రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో డిన్నర్ త్వరగా ముగించడం, రాత్రి ఎక్కువసేపు మెలకువతోఉండడం, రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం ఇలాకారణమైదైనా అర్ధరాత్రి ఆకలేస్తుంటుంది. అలాంటప్పుడు చాలామంది బిస్కట్స్, చిప్స్, పాప్‌కార్న్, కుకీస్, చాక్లెట్ ..వంటివి లాగించేస్తుంటారు. ఈ అలవాటును లాగే కొనసాగిస్తే బరువు పెరగడం ఖాయం. కాబట్టి వీటికి బదులుగా ఏదో ఒక పండు, పండ్ల రసం, నట్స్, డ్రైఫ్రూట్స్.. ఇలా ఆలోచిస్తే ఆరోగ్యకరమైన లేట్ నైట్ స్నాక్స్‌కు కొదవే లేదు. ఇకపోతే డీహైడ్రేషన్ కూడా ఆహారపు కోరికల్ని పెంచుతుందట కాబట్టి రోజుకు బరువును బట్టి రెండు-మూడు లీటర్ల నీళ్ల తాగడం తప్పనిసరి! అయితే చల్లగా తాగడానికి ఇబ్బంది పడితే గోరువెచ్చగా తీసుకోవడం మంచిది. ఇక వీటితో పాటు మన తీసుకునే ఆహారం కూడా బరువు తగ్గించడంలో సహకరిస్తుంది. ఈ క్రమంలో జామ-యాపిల్ వంటి సీజనల్ పండ్లు,క్యారట్-బీట్‌రూట్ వంటి దుంపలు, గుడ్లు-నట్స్- గింజలు వంటి ప్రొటీన్లు అధికంగా లభించే పదార్థాలు.. ఇలాంటి ఆరోగ్యానికే కాదు. చలికాలంలో బరువును అదుపులో ఉంచడానికీ దోహదం చేఆస్తయంటున్నారు నిపుణులు. ❑

---

వ్యాపారం ప్రారంభంలో ఒడుదొడుకులు మామూలే? కానీ విజయవంతంగా సాగుతూ ఒక్కసారిగా కుప్పకూలితే? అలాంటి పరిస్థితినే చవిచూశారామె. అయినా నేర్చుకుంటూ కొత్తదారిలో ప్రయాణించడమే కాదు.. మరెంతోమందిని వ్యాపారంలో నిలదొక్కుకునేలా చేస్తున్నారు పాలకుర్తి భ్రమరాంబ.

# చిరు వ్యాపారుల కోసం యంత్రాలు

మీ అమ్మాయి నా జీవితానికే కాదు వ్యాపారానికీ భాగస్వామి కావాలి పెళ్లికి ముందు మావారు నాన్నతో అన్న మాటిది. దీనికితోడు నాన్న కూడా వ్యాపారే. కాబట్టి, విన్నప్పుడు నాకు భయమేమీ అనిపించలేదు. కాకపోతే అప్పటికి నా వయసు 17 ఏళ్లు. మాది విజయవాడ మావారు రాధాకృష్ణ అప్పటికే 'కూలెక్స్' పేరుతో కూలింగ్ పరికరాలు, ఎయిర్ కండిషన్లను తయారు చేసేవారు. 1978లో వివాహమయ్యాక మేనేజ్‌మెంట్ వ్యవహారాలన్నీ నేనే చూసుకునేదాన్ని. దీనిపై పూర్తి పట్టుకోసమని డిగ్రీలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఎంబిఎ కూడా చేశా. రెండు దశాబ్దాలపాటు విజయవంతంగా సాగిన మా వ్యాపారానికి 1995లో బహుళ జాతి సంస్థల రూపంలో అడ్డుకట్ట పడింది. నాణ్యత బాగున్నా వాళ్ల ప్రచారం. మార్కెటింగ్ ముందు నిలవలేకపోయాం. ఇకప్పుడు తర్వాతే అన్న ప్రశ్న ఎదురైంది. రెండేళ్లు అలా గడిచిపోయాయి.

**300 రకాలు..** మావారు రెఫ్రిజిరేషన్ ఇంజినీర్, ఫుడ్ టెక్నాలజిస్ట్ కూడా. రెండూ కలిపి ఏదైనా చేద్దామనుకున్నప్పుడు ఐస్‌క్రీమ్ మెషిన్ ఆలోచన వచ్చింది. ఆయన సాంకేతికతపై దృష్టిపెడితే ఎప్పట్లాగే మేనేజ్‌మెంట్ బాధ్యతలు నేను తీసుకున్నా. ఒకేసారి వివిధ ఫ్లేవర్లలో వచ్చే సాఫ్టీలను చేసేలా రూపొందించాం. మెషిన్ తయారైతే సరిపోదు. రుచీ బాగుండాలి. అప్పుడే కదా లాభం. ఎన్నో ప్రయోగాలు చేశాక మార్కెట్‌లోకి పంపా. ఇప్పుడంటే కాలంతో పనిలేకుండా ఐస్‌క్రీమ్‌లు అమ్ముడవుతాయి. అప్పుడలా కాదు. ఎండలున్నప్పుడే ఆదరణ. అంటే కనీసం ఆరునెలలు ఐస్‌క్రీమ్ షాప్ పెట్టుకున్నవాడు ఖాళీగా ఉండాల్సిందే కదా! ఈ ఆలోచన వచ్చాక పాప్‌కార్న్ మెషిన్ మొదలు పెట్టా. ఓసారి మలేషియా వెళితే.. కొబ్బరినీళ్లు చల్లగా ఉండటానికి బొండాం చెక్కుతీసి ఫ్రిజర్‌లో ఉంచి, కోరినవారికి చల్లగా





ఇవ్వడం గమనించా. మరి మనదగ్గర? అలాంటి ఫ్రీజర్లకు ఆస్కారం లేదు. పైగా ఎంచుకొన్న బొండాన్ని కొట్టించుకొని తాగితేనే సంతృప్తి. అలాంటివాళ్లకే చల్లగా కొబ్బరినీళ్ల అందించొచ్చా అని ఆలోచించా. ఐస్ కలపకుండా తాజా చల్లని చెరకు రసం, వేఫర్లు, చాక్లెట్ ఫౌంటెయిన్, ఎగ్‌రోల్ మెషిన్.. ఇలా ఒక్కోటీ రూపొందిస్తూ మొత్తం 300 రకాల మెషిన్లు తీసుకొచ్చా. రూ.10వేల నుంచి రూ.15 లక్షల వరకు ఉన్నాయి. 2018 నుంచి పిల్లల కోసం గేమింగ్ యంత్రాలూ చేస్తున్నాం. 60 దేశాలకు ఎగుమతి చేస్తున్నా కూడా.

**అందుకే సాయం...** మావన్నీ చిన్నవ్యాపారులకు సాయపడేవే ! తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా మా యంత్రాలు కనిపిస్తుంటాయి. ఒకసారి నష్టపోవడం వల్లేమో.. వాళ్లకి సాయపడాలి అనుకున్నా. వాళ్ల బడ్జెట్‌కు తగ్గట్టూ మెషిన్లు చేసివ్వడమే కాదు. ఎలా ఉపయోగించాలి, ఏ పదార్థాలను వాడాలి. ఏ ప్రాంతంలో ప్రారంభిస్తే లాభమో సర్వే చేసి చెబుతా. పెద్దమొత్తంలో చేయాలనుకునేవాళ్ల మానవవర్‌కి శిక్షణిప్పిస్తా. మార్కెటింగ్, బ్యాంకులోను, ప్రభుత్వ పథకాల విషయంలోనూ సాయం చేస్తా. మొదట్లో నేనూ, మావారే. ప్రస్తుతం 50మంది పనిచేస్తున్నారు. మార్కెటింగ్ విభాగమంతా అమ్మాయిలే. మాకు ముగ్గురు పిల్లలు, బాబు, కోడలు కూడా వ్యాపారంలోకి వచ్చారు. చిల్లింగ్ షుగర్‌కేన్ మెషిన్ రూపొందించినప్పుడు ఇదెవరు కొంటారన్నారు. ఐమ్యాక్స్ వచ్చిన కొత్తల్లో.. వాళ్లక్కడ ప్రవేశపెట్టారు. తర్వాత దుబాయ్‌కీ పంపా. ఇన్నేళ్లలో ఎన్నో అనుమానాలు, అవరోధాలు. అయినా నిలదొక్కున్నామంటే నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండటంవల్లే.కొన్ని కోర్సులూ చేశా. నాకు 61 ఏళ్లు. ఇప్పటికీ ఈ సూత్రాన్నే నమ్ముతా. మా దగ్గరికొచ్చే వాళ్లకీ ఈ తీరును అలవరచుకోమంటా. రాష్ట్రప్రభుత్వం నుంచి బెస్ట్ విమెన్. అంత్రప్రెన్యూర్ సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా. మావల్ల ఎంతోమంది వ్యాపారవేత్తలుగా ఎదుగుతున్నారన్నది ఎక్కువ ఆనందాన్నిస్తుంది. ❑

---

## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్ బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవు తాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్రంతో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిపోతాయి. ❑



---

# ప్లాటినం బాడీ మసాజర్..

అందం, ఆరోగ్యం రెండింటినీ అందించే డివైస్‌లకు ఈ రోజుల్లో గిరాకీ ఎక్కువ. చిత్రంలోని ఈ మసాజర్ బ్యూటీ ప్రొడక్ట్‌తో పాటు హెల్త్ టూల్ కూడా. ఈ డ్యూయల్ రోలర్ ప్లాటినం బాడీ మసాజర్.. రెండు రోలర్‌లను కలిగి ఉంటుంది. ఈ రోలర్స్‌ను పక్కపక్కనే ఉంచుకుని వినియోగించుకోవచ్చు. లేదా 'వి' షేప్‌లా మార్చుకుని కూడా ఉపయాఎగించుకోవచ్చు. దాంతో ముఖం, మెడ, నడుము, తొడలు, కాళ్లు, చేతులు ఇలా అన్ని భాగాల్లో మసాజ్ చేసుకోవచ్చు. సాధారణంగా చాలామంది మహిళలు తమ చర్మ సంరక్షణను చాలా సీరియస్‌గా తీసుకుంటారు. అలాంటి వారు రోజుకి కొన్ని నిమిషాల పాటు బాడీ మొత్తాన్ని ఈ మసాజర్‌తో మసాజ్ చేసుకుంటే చాలా మంచి ఫలితం ఉంటుంది. కండరాల్లో ఉత్తేజం కలిగిచడానికి, ముడతలు, నొప్పులు పోగొట్టడానికి ఈ పరికరం బాగా ఉపయోగపడుతుంది. చర్మం కూడా కాంతిమంతమవుతుంది. దీనికి చార్జింగ్‌తో పని లేదు. ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లొచ్చు. ఈసెట్‌ని జాగ్రత్త చేయడానికి ప్రత్యేకమైన పర్స్‌తో



పాటు రోలర్‌ని శుభ్రం చేయడానికి మెత్తటి క్లాత్ కూడా లభిస్తుంది. అల్యూమినియం, స్టెయిన్‌లెస్ స్టీల్, ప్లాటినం పౌడర్, జర్మేనియం పౌడర్ వంటి మెటీరియల్స్‌తో రూపొందిన ఈ టూల్ నాణ్యమైనది. మన్నికైనది. దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం తేజోవంతమవుతుంది. బాడీ ఎనర్జిటిక్‌గా మారుతుంది. ❑

---

# వారానికి మూడు సార్లు..

గ్రీన్ టీ ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో మనందరికి తెలిసిందే. కాగా వారానికి మూడు సార్లు గ్రీన్ టీ తాగితే మనిషి జీవితకాలం పెరగడంతో పాటు గుండెపోటు, స్ట్రోక్ ముప్పులను నివరించవచ్చని ఎన్నో అధ్యయాలు స్పష్టం చేశాయి. కాగా గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్స్‌తో హృదయం పదిలంగా ఉండటంతోపాటు ఎక్కువకాలం ఆరోగ్య కరంగా జీవించేందుకు దోహదపడుతుందని పరిశోధకులు తేల్చారు. కానీ గ్రీన్ టీ ఏ సమయంలో తీసుకోవాలో కూడా చాలా ముఖ్యమని పరిశోధకులు విశ్లేషిస్తున్నారు. కొన్ని సమయాలలో గ్రీన్ టీని తీసుకోవద్దని నిపుణులు పేర్కొంటున్నారు.



**రాత్రి పడుకునే ముందు :** మీరు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారా, అయితే గ్రీన్‌టీ తీసుకునే సమయంలో జాగ్రత్త వహించాలి. రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీని సేవిస్తే నిద్రలేమి సమస్యలు ఎదురు కావచ్చు. గ్రీన్ టీలోకెయిన్ ఉండడంవల్ల నిద్ర ప్రేరిపిత మెలటోనిన్ విడుదలను అడ్డుకుంటుంది.

**ఉదయాన్నే గ్రీన్ టీ విషయంలో జాగ్రత్త :** ఉదయాన్నే లేచిన వెంటనే ఖాళీ కడుపుతో గ్రీన్ టీని సేవించడం అనారోగ్యమని నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్, పాలీఫినాల్స్ గ్యాస్ట్రిక్ యాసిడ్‌లను ప్రేరేపించి, జీర్ణక్రియ సమస్యలు ఎదురయ్యే అవకాశముంది. అందుకే ఉదయాన టిఫిన్ చేశాక గ్రీన్‌టీని సేవించడం ఆరోగ్యకరం

**గ్రీన్‌టీతో మందులు వేసుకుంటే అంతే :** ఏదయినా వ్యాధితో బాధపడు తున్నట్లయితే కొందరు ఓ కప్పు గ్రీన్‌టీతో మందులు వేసుకుంటారు. కానీ అలా మందులు వేసుకోవడం ఆరోగ్యానికి హానికరం, మందులలో ఉండే కెమికల్స్ గ్రీన్ టీతో కలిసిన క్రమలో అసిడిటీ సమస్యలు తలెత్తె అవకాశముంది.

**భోజన సమయంలో జాగ్రత్త :** సాధారణంగా గ్రీన్ టీ సేవిస్తే జీర్ణకక్రియ సమస్యలకు ఎంతో ఉపయోగం. కానీ మధ్యాహ్న భోజం తరువాత గ్రీన్‌టీ సేవిస్తే భోజం నుంచి లభించే పోషక విలువలు తగ్గి, పోషకాహార లోప సమస్యలు తలెత్తె అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ❑

---

# చెక్క గరిటెలు శుభ్రం చేద్దామిలా..

చూడ్డానికి బాగుంటాయని, ఆరోగ్యానికి మంచివని, నాన్‌స్టిక్ పాత్రలకు గీతలు పడవని చెక్క గరిటెలుకొంటాం. కానీ సరిగా శుభ్రం చేయడంలో మాత్రం చాలామంది



పొరపాట్లు చేస్తుంటాం.

- చెక్కవాటిని ఎక్కువ సేపు నీటిలో నాననివ్వకూడదు. పగుళ్లవచ్చే అవకాశం ఉంది. గాఢత ఎక్కువ ఉండే సబ్బులు, రసాయనాలతో వీటిని శుభ్రం చేయకూడదు.
- గోరువెచ్చని నీళ్లలో ఉంచడం వల్ల చెక్క గరిటెలపై ఉండే ఆహారపదార్థాలు సులభంగా తొలగిపోవడమే కాకుండా వాటికి అంటిన వాసనలు, మరకలు కూడా తొలగిపోతాయి.
- చెంచా బేకింగ్‌సోడాను కలిపిన నీటిలో చెక్కగిన్నెలు, చెంచాలను ఉంచాలి. ఆ తర్వాత శుభ్రం చేసి ఎండలో బాగా ఆరనిస్తే పాత వాసనలు వెంటాడవు.
- కొన్నిసార్లు మొండివాసనలు ఎంతకీ వదలవు. అలాంటప్పుడు వెనిగర్ కలిపిన నీటితో కడిగి ఆరనివ్వాలి. ఇలా చేయడం వల్ల బూజుపట్టడం, పాడవ్వడం వంటివి జరగవు.
- చెక్క గరిటెల్లో సహజంగా యాంటీ బ్యాక్టీరియా గుణాలు ఉంటాయి. అయినప్పటికీ ప్రతి నాలుగు నెలలకోసారి లోతైన శుభ్రత అవసరం. ఇందుకు హైడ్రోజన్ పెరాక్సైడ్ వేసిన నీటితో శుభ్రపరిస్తే సరి.
- చెక్కపాత్రలు, గరిటెలు పగుళ్ల రాకుండా ఉండటానికి వాటికి అప్పుడప్పుడు కండిషనింగ్ చేయాలి. దీనికి కడిగి ఎండబెట్టి, తర్వాత కొద్దిగా వంటనూనెలో మెత్తని వస్త్రాన్ని ముంచి తుడవాలి. పదినిమిషాలాగి అదనపు నూనెను టిష్యూ పేపరుతో తుడవాలి. ఇంకా చెక్కపాత్రలని ప్రతీ ఐదుసంవత్సరాలకి ఒకసారి మార్చాలి. ❑

---

# వింతరూపుడు విఘ్నేశ్వరుడు



**మానవ లోకంలో, మనుషులకుసాధారణంగా** ఎదురయ్యే ఆటంకాలను అడ్డుకుంటూ, నిర్విఘ్నంగా జీవితం సాగాలంటే, గణాధిపతి అయిన గణపతే శరణ్యం ఏ పుణ్యకార్యాలు జరిగినా పూజలు ఉన్నా మొదటగా, అర్చ్యించబడే దేవుడు వినాయకుడు. ఏటేటా వినాయక చతుర్థి జరగని చోటు ఉండదు. ఉత్సవాలతో, ఊరేగింపులతో, తొమ్మిదిరోజులు గణపతి నవరాత్రులను నిర్వహణలతో, ఆటపాటలతో మారుమ్రోగుతూ, కళాకారుల సందళ్ళతో వినాయక చవితి పందిళ్ళు కలకలాడుతూ, భక్తులందరికీ కనువిందు చేస్తాయి. వ్రతాలు, వివాహాలు మొదలుగా ప్రతి ఇంటిపండుగల్లో, ప్రాతినిధ్యం వహిస్తూ వారి వారికోరికలను తీర్చే ఆది దైవం వినాయకుడు ఆయనే లంబోదరుడు. తల్లియైన పార్వతి చేసిన పసుపు ముద్దతో రూపుదిద్దుకున్న బాలుడు, తండ్రిని అడ్డుకున్న ఆగ్రహానికి గురై తదుపరి ఏనుగు తలతో గుజ్జు రూపంతో, ఎలుక వాహనంగా, అవతరించి అందరినీ ఆందుకునే గజముఖుడిగా, నవగ్రహాధిపతిగా నిలిచి, నీరాజనాలు అందుకునే, ప్రధముడే గణేశుడు. పార్వతీ పరమేశ్వరులు కుమారులైన కుమారస్వామిని, వినాయకుడిని, త్రిలోక ప్రదక్షిణచేసే పరీక్షలో, తెలివిగా సోదరుడితో ఎదురైన పోటీలో, తల్లిదండ్రుల చుట్టూ మూడు సార్లు తిరిగి గెలిచి సకల గణాధిపతిగా, ఆధిక్యం పొందిన విజయుడు వినాయకుడు. ప్రపంచంలో మాతాపితరులను సేవిస్తే దొరికే ఫలితాలు, ఎలా ఉంటాయో, వినాయకుడి ఈ చరిత్ర వింటే అర్థం అవుతుంది. తనను చూసి వికటంగా హేళనగా నవ్విన చంద్రుడికి, కోపంతో శపించిన తల్లి కారణంగా చవితినాడు చంద్రుడిని చూసిన వారు నీలాపనిందలకు గురికాగలరని, గణపతి పూజచేసి ఆయనను చూస్తే ఆ ఆపద ఉండదని వినాయక వ్రతకథలో విశదంగా వివరంగా అందరికీ తెలుస్తుంది. పాలలో చంద్రుడిని చూసిన దోషానికి శ్రీకృష్ణుడు, శమంతకమణిని ఆపహరించిన వాడిగా, నీలాపనిందపాలనడం, తదుపరి మణిని తెచ్చినిందను బాపుకున్న వైనంవిని, కృష్ణుడికి సాధ్యమయిన విషయం సామాన్యులకు ఎలా అని వేడుకొనగా పార్వతీదేవి వినాయక చవితిపూజానంతరం, ఆయన కథ చదివి అక్షింతలు వేసుకుని చంద్రుడిని చూస్తే నీలాపనిందలు తొలగిపోతాయని అభయంతో అనుగ్రహిస్తుంది. వినాయకుడి గుడిలేని, ఆయన విగ్రహంలేని దేవాలమయాలు ఉండవు. వినాయక పండుగరోజు పత్రి, కుడుములు, భక్తితో, ఆయనకు సమర్పించి ఆశీర్యాదాలు, పొంది, తరించని వారుండరు. సంకష్ట హారచతుతర్థితో, సంకటాలన్నీ గట్టెక్కుతాయి. అష్టగణపతులనుదర్శిస్తే, అరిష్టాలు, కష్టాలు తొలగిపోతాయి. శ్రీహరి గృహంతలతో హయగ్రీవుడిగా, నరసింహుడుగా, సింహాంతలతో, ఉన్నట్లుగా ఏనుగుతలతో గణపతి, విచిత్ర, వింత రూపుడిగా భక్తులపాలిటి పెన్నిధిగా పూజలందుకుంటున్నాడు.

- యం.వి.రమణకుమారి

ఆధ్యాత్మికం

---

# పనీర్ కుర్‌కురే

**కావల్సినవి :** నిలువుగా కోసిన పనీర్ ముక్కలు - రెండు కప్పులు, పసుపు- టీ స్పూను, కారం - టీస్పూను, ఉప్పు-రుచికి సరిపడా, కస్తూరీ మేథీ- టేబుల్ స్పూన్, వాము- అరటీస్పూను, చాట్ మసాలా-టీస్పూను, గరం మసాలా - టీస్పూను, కొత్తమీర తరుగు-రెండు టేబుల్ స్పూన్లు, అల్లం వెల్లుల్లి పేస్టు- టేబుల్ స్పూను, కార్న్‌ఫ్లేక్స్-రెండు కప్పులు, శనగపిండి-రెండు కప్పులు, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా.



**తయారీ విధానమిలా : ...**

- పనీర్ ముక్కలపైన చిటికెడు సాల్ట్, కారం, టేబుల్ స్పూను కొత్తిమీర తరుగు, చాట్ మసాలా వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.
- పెద్ద గిన్నె తీసుకుని శనగపిండి, వాము, అల్లం వెల్లుల్లి పేస్టు, కసూరీ మేథీ, గరం మసాలా, రుచికి సరిపడా ఉప్పు వేసి కలపాలి.
- ఇప్పుడు నీళ్ల పోసి బజ్జీపిండిలా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఒక ప్లేటులో కార్న్ ఫ్లేక్స్‌ను నలిపి పెట్టుకోవాలి.
- ఇప్పుడు ఒక్కో పనీర్ ముక్కను తీసుకుని ముందుగా శనగపిండి మిశ్రమంలో ముంచాలి. తరువాత కార్న్‌ఫ్లేక్స్‌ను అద్ది సలసలా కాగుతోన్న నూనెలో వేసి డీప్‌ఫ్రై చేయాలి. పనీర్ ముక్క క్రిస్పీగా మారితే పన్నీర్ కుర్‌కురే రెడీ. ❑




# కొరియాను ఓండించిన భారత్ జూనియర్ హాకీ టీమ్

**కౌలాలంపూర్:** జూనియర్ హాకీ ప్రపంచకప్‌లోభారత్‌శుభారంభంచేసింది. మంగళవారం జరిగిన తొలిపూల్ మానయచ్‌లో కొరియాను 4-2తో ఓడించింది. భారత ఆటగాడు అరైజీత్‌సింగ్ హుందాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగాడు. 11,16,41నిమిషాల్లోమూడు గోల్స్‌చేసాడు.అమన్‌దీప్ 30వ నిమిషంలో గోల్‌సాధించాడు. కొరియా తరపున దోహ్యాన్‌లిమ్ 38వ నిమిషంలోను,మింక్వాన్‌కిమ్ 45వ నిమిషంలోను గోల్స్‌చేసారు. మొదటి క్వార్టర్‌లో అరైజీత్‌పెనాల్టీ కార్నర్‌తో గోల్‌చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. రెండో క్వార్టర్‌లో అరైజీత్,అమన్‌దీప్ ఫీల్డ్ గోల్స్‌చేయడంతో మ్యాయచ్ అర్థభాగం ముగిసేసరికి భారత్ 3-0 ఆధిక్యంలో నిలిచింది. అనంతరం కొరియా ఆటగాళ్లు పుంజుకుని వెంటవెంటనే రెండు గోల్స్‌చేసారు. దీనికి కౌంటర్‌గా అరైజీత్ మరో ఫీల్డ్‌గోల్‌చేసి హ్యాట్రిక్‌సాధించాడు. ఈటోర్నీలో భారత్ 2001, 2016లో విజేతగా నిలిచింది. రెండేళ్లక్రితం భువనేశ్వర్‌లోజరిగినపోటీల్లో నాలుగోప్లేస్‌తో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం మెరుగైన ప్రదర్శనతో విజేత కావాలన్నలక్ష్యంతో ఉంది. కొరియాతోపాటు, కెనడా, స్పెయిన్‌తోకలిసి భారత్ పూల్‌సిలో ఆడుతుంది. పూల్‌ఎలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఆస్ట్రేలియా, చిలీ, మలేసియా, పూల్‌బిలో ఈజిప్టు, ఫ్రాన్స్, జర్మనీ, దక్షిణాఫ్రికా,పూల్ డిలో బెల్జియం, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లు ఉన్నాయి. ప్రతిపూల్‌లో తొలిరెండుస్థానాల్లో నిలిచినజట్లు క్వార్టర్స్ చేరతాయి.

# వార్నర్‌పై జాన్సన్ విమర్శలు మిస్‌ఫైర్!



**కాన్‌బెర్రా:** పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌కు డేవిడ్ వార్నర్ ఎంపికను తప్పుపడుతూ ఆసీస్ మాజీ పేసర్ మిచెల్ జాన్సన్‌చేసిన వ్యాఖ్యలు మిస్‌ఫైర్ అయ్యాయి. సొంతగడ్డపై ఆసీస్‌జట్టు పాకిస్థాన్‌తో టెస్టుమ్యాచ్ సిరీస్ ఆడనుంది. ఈనెల 14నుంచి మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం అవుతుంది. ఈసిరీస్‌లో టెస్టు ఫారానమట్‌కు వీడ్కోలు పలకనున్నట్లు వార్నర్‌ప్రకటించాడు. దీనితో ఆతడిని కూడా ఈసిరీస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపికచేసింది. ఘనంగా వీడ్కోలుపలకాలని చూస్తోంది. దీనిపై జాన్సన్ స్పందిస్తూ అసలు వార్నర్‌ను ఎందుకు ఎంపికచేసారు. ఫామ్‌లో లేక టస్టుల్లో ఆడటానికి ఇబ్బందిపడుతున్న ఒక వ్యక్తికి ఎందుకు తన చివరి టెస్ట్ ఆడే ఛాన్స్ ఇచ్చారు అని ప్రశ్నించాడు. బాల్‌టాంపరింగ్‌లోప్రధానపాత్రపోషించిన వార్నర్‌కు ఘన వీడ్కోలు అవసరమనా అని అన్నాడు. దీనిపై మాజీ ప్లేయర్లు జాన్సన్ తీరు తప్పుపడుతున్నారు. వార్నర్‌కు మద్దతుగా నిలిచారు. డేవిడ్ వార్నర్, స్టీవ్‌స్మిత్‌లు ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఎన్నో సేవలందించారని, వారు దేశానికి ఎలాంటి సేవలుచేసారు గుర్తించాలేకానీ విమర్శించడం పద్ధతికాదని ఉస్మాన్ ఖవాజా అన్నాడు. ఆసీస్ చీఫ్ సెల్కర్ జార్జ్ బెయిసీ అసలు జాన్సన్ బాగానే ఉన్నాడా అని ప్రశ్నించాడు. మాజీ కెప్టెన్ క్లార్క్ కూడా వార్నర్‌కు మద్దతుగానిలిచాడు. వ్యక్తిగత దాడికి దిగడం మంచిది కాదన్నాడు.

# బ్యాడ్మింటన్‌తోనే నా జీవితం



## రిలేషన్‌షిప్‌పై పివిసింధు

**ముంబయి:** భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివిసింధు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై సూటిగా స్పందించింది. నేను ప్రస్తుతం సింగిల్.నాకు బ్యాడ్మింటన్ తప్ప మరో ఆలోచనలేదు. నా లక్ష్యంన ఒలింపిక్స్ దానికోసమే కష్టపడుతున్నా అని సిందు చెప్పింది.

బ్యాడ్మింటన్ కాకుండా మరో భాగస్వామి ఉండాలని మీరు భావిస్తున్నారా అని అడిగితే దానిగురించి నేనెప్పుడూ అంతగా ఆలోచించలేదని, అదంతా విధి అని భావిస్తా ఎలా రాసిపెట్టి ఉంటే అలాజరుగుతుందని సింధు జవాబిచ్చింది. ఎవరితోనైనా డేటింగ్‌చేసారి అన్న ప్రశ్నకు లేదు అని బదులిచ్చింది. ఇప్పటికే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన సింధు వచ్చే ఏడాదిజరగబోయే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవోతంద.ఇ మూడో ఒలింపిక్ పతకంపై గురిపెట్టిన ఈ సింధు ప్రస్తుతం బానయడినమంటన్ లెజెండ్ ప్రకాష్ పదుకొణె ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. ఇటీవల ఈ విషయాన్ని సింధు ఎక్స్‌లో పోస్టుచేస్తూప్రకాష్ పదుకొణెను తన మెంటార్‌గా పేర్కొంటూ పోస్టుపెట్టింది. మోకాలి గాయం కారణంగా ఇటీవలి ఫ్రెంచ్ ప్రీక్వార్టర్ ఫైనల్‌నుంచి మధ్యలోనే వైదొలిగిన సింధూ ఆ తర్వాత సయ్యద్ మోడీ టోర్నీకి దూరం అయింది. ఇపుడు ఆమె గాయంఉంచి కోలుకుంటోంది.

# మల్టీసిటీ ఫార్మాట్‌లో మహిళా ప్రీమియర్‌లీగ్



## ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన

**బెంగళూరు:** ఐపిఎల్ తరహాలోనే మహిళాప్రీమియర్‌లీగ్‌ను కూడా విభిన్న నగరాల్లోనిర్వహించాలని ఆర్సీబీ మహిళా జట్టు కెప్టెన్ స్మృతి మంధాన వెల్ల డించింది. అప్పుడే మహిళా లీగ్‌కూడా ప్రేక్షకుల ఆదరణచూరగొంటుందన్నారు. విభిన్న నగరాల్లో మా లీగ్ జరగాలనేది నాకోరిక అప్పుడు డబ్ల్యుపిఎల్ మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది. నిర్వాహకులు ఆదిశగా ఆలో చిస్తారని భావిస్తున్నానని అన్నది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆర్సీబీ నినాదాలమధ్య ఆడటం అంటే ఎంతో ఇష్టప డతానని స్మృతి వెల్లడించింది. భారత్‌లో మహిళలు క్రీడల్లో సతానత చాటుతున్నారని క్రికెట్‌లో ఇప్పటికే కామన్వెల్త్‌గేమ్స్, ఆసియా గేమ్స్‌లో పతకాలుసాధించామని తెలిపింది. పదేళ్లనుంచి పురుషులక్రికెట్‌తోపోలిస్తే మహిళాక్రికెట్ వృద్ధిలోకి వచినచందన్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ వరల్డ్‌గేమ్స్, ఆసియా క్రీడల్లో మహిళలు ఎక్కువ పతకాలు సాధించారని, చిన్న గ్రామాలు, పట్టణాలనుంచి వచ్చిన ఎంతోమంది క్రీడలను ఇష్టపడుతున్నారని అన్నది. అందుకే మహిళా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరింత మంచి ప్రదర్శన చూపిసానతరని స్మృతి మందాన అన్నది. డిజిటల్ హకునకలు, టికెట్ల విక్రయాలతో రాబడికూడా భారీగానే వస్తుందని తెలిపింది. ఈనెల తొమ్మిదవ తేదీ ముంబయిలో మహిళాప్రీమియర్ లీగ్‌కు సంబంధించి వేలం జరగనున్న సంగతి తెలిసిందే.

# ఆఫ్రికా రికార్డును కొనసాగిస్తాం: షుక్రీ కాన్రాడ్



**జోహాన్స్‌బర్గ్:** నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలో పర్యటనకు వెళుతున్న భారత్‌తో ఒక కొత్త సీజన్‌ప్రారంభించబోతున్నామని దక్షిణాఫ్రికా కోచ్ షుక్రీ కాన్రాడ్ అన్నాడు. టెస్టుల్లో భారత్‌పై ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నిసానతమన్నాడు. బవుమా కెప్టెన్సీలోని సఫారీజట్టు రోహిత్ సేనతో టెస్టుల్లో తలపడుతుంది. స్వదేశంలో కాబటి మాపై ఒత్తిడి ఉన్నా పరిస్థితులు సానుకూలంగా ఉంటాయనిభావిస్తున్నట్లు తెలిపాడు. మంచి ఆరంభం దక్కితే దానిని కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుతో తలపడేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నామని, టెస్టుల్లో భారత్‌పై మాకు మంచి రికార్డు ఉంది. ఇపుడు బరిలోకి దిగుతున్న జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నాడు. దక్షిణాఫ్రికాకే గర్వకారణమైన రికార్డు కొనసాగిస్తామని కాన్రాడ్ అన్నాడు. రెండు జట్లు 42 టెస్టుల్లో తలపడ్డాయని, టీమిండియా 15 మానయచ్‌లు, దక్షిణాఫ్రికా 17 మానయచ్‌ల్లో గెలిచాయి. ఇక సఫారీజట్టు స్వదేశంలోనే 12 టెస్టుల్లో భారత్‌పై విజయం సాధించింది.



# బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తాం

## లండన్ కోచ్ బ్రెండెన్ మెక్‌కల్లం

**లండన్:** భారత్‌కు వచ్చే ఏడాదిజనవరిలో రానున్న ఇంగ్లండ్ జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ తలపడనుంది. 2023-25 సైకిల్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉండాలని ఇరుజట్లకు ఈసిరీస్ కీలకమైనది. ఈనేపథ్యంలో ఇందుకోసం ఇప్పటికే ఆయా జట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఎంపికపై ఇప్పటినుంచే దృష్టిసారించాయి. గత రెండేళ్లుగా ఇంగ్లండ్ టీమ్ టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్‌క్రికెట్‌తో దూసుకుపోతోంది. ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌మాట్లాడుతూ ఇంగ్లండ్ జట్టు భారత్‌లో కూడా బజ్‌బాల్ క్రికెట్‌తోనే గెలుసానతమని ప్రకటించాడు. బజ్ బాల్‌తోకొన్ని మ్యాచ్‌ల్లో ఓటమిపాలయినా ఇంగ్లండ్ మాత్రం తన పంథా మార్చలేదు. ఆరీనసబీ ఇన్నొవేషన్ ల్యాబ్‌లీడర్స్ మీట్ ఇండియాలో పాల్గొన్న బ్రెండెన్ మెక్‌కల్లమ్ బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తామని ధీమా ప్రకటించాడు. గతంలోనే ఎన్నోసార్లు రుజువయిం దన్నాడు. బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని, ఇంగ్లండ్ జట్టుపై మాకు నమ్మకం ఉందన్నాడు. తొలిటెస్టు జనవరి 25-29హైదరాబాద్‌లోజరుగుతుంది. రెండోటెస్టు విశాఖలో ఫిబ్రవరి 2-6మధ్య మూడో టెస్టుఫిబ్రవరి 15-19 తేదీల్లో రాజ్‌కోట్‌లోను, నాలుగోటెస్టు ఫిబ్రవరి 23-27మధ్య రాంచీ లోను, ఐదోటెస్టు మార్చి 7-11 తేదీలలో ధర్మశాలలోను జరుగుతాయి.

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ఎస్‌అండ్‌పి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్ 2030నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్' అంచనా వేసింది. 2023-24లో దేశ జిడిపి వృద్ధి 6.4శాతంగా నమోద య్యే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే యేడాది ఇది 6.9శాతానికి, 2026-27 నాటికి ఏడు శాతానికి చేరుతుందని లెక్కగట్టింది. ఈ క్రమంలో 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదికను విడుదల చేసింది. వచ్చే మూడేళ్లలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని ఎస్‌అండ్‌పి తెలిపింది. ప్రస్తుతం మన దేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. మన కంటే ముందు అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అతిపెద్ద తయారీ కేంద్రంగా నిలవడమే ఇప్పు డు భారత్ ముందున్న సవాల్ అని ఎస్‌అండ్‌పి తెలిపింది. ఇది దేశానికి ఒక పెద్ద అవకాశమని పేర్కొంది. సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని ఎస్‌అండ్‌పి నివేదిక అభిప్రాయపడింది. దీనికి బలమైన లాజిస్టిక్స్ ఫ్రేమ్‌వర్క్ అవసరమని పేర్కొంది. మరోవైపు భారత శ్రామిక వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ఇంకా వెలికితీయాల్సి ఉందని తెలిపింది. అందుకోసం కార్మికులు, ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చాలని సూచించింది. మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపింది. వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ విస్తరణకు ఉపకరిస్తుందని ఎస్‌అండ్‌పి తెలిపింది. ముఖ్యంగా ఆర్థిక, వినియోగదారు ఆధారిత సాంకేతికతల వృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొంది. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఆవిష్కరణల నేపథ్యంలో దేశ వాహన రంగం వృద్ధి దశలో ఉందని తెలిపింది.



# స్వస్తిక్ ప్లాస్కాన్ లిస్టింగ్ భేష్




**ముంబై, డిసెంబరు 5:** ఎస్‌ఎంఇ కేటగిరీలో వచ్చిన స్వస్తిక్ ప్లాస్కాన్ స్వీకరణకు మొగ్గుచూపడంతో కొంత క్షీణతను స్టాక్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరుకు ఐపిఒ విక్రయ ధరను రూ.80 నుంచి రూ.86గా ప్రకటించింది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించింది. దీని ప్రకారం ఒక లాట్ పెట్టుబడి కోసం పెట్టుబడిదారులు రూ.1,37,600 కనీసం పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ ముందుగా యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.11.60 కోట్లను సమీకరించింది. స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ నవంబరు 24 నుంచి నవంబరు 29 వరకు పెట్టుబడిదారులకోసం తెరవబడింది. తాజా ఐపిఒ నుంచి రూ.40,76 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 47.39 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఐపిఒకి ముందర కంపెనీలో 60 శాతం వాటాను కలిగి ఉన్న ప్రమోటర్లు ప్రస్తుతం 43.81 శాతం వాటాను కలిగి ఉన్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు, మెషినరీ కొనుగోలుకు, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, మూలధన అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది. ఐపిఒ బిఎస్ఇ ఎస్ఎంఇలో 39.65శాతంతో రూ.120.10 రేటు వద్ద బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. అయితే కొంతసేపటికే ఐపిఒ షేర్ ధర రూ.16.10 స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల

# జీతాల కోసం ఇల్లు తాకట్టు!




**ముంబై, డిసెంబరు 5:** దేశంలో అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ అయిన బైజూస్ దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఉద్యోగుల జీతాలు, ఇతర చెల్లింపులకు కూడా డబ్బులు కొరవడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్ ఉద్యోగుల జీతాలకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకునేందుకు ఏకంగా తన ఇంటిని తాకట్టుపెట్టినట్లు వెల్లడైంది. తన పేరుమీద ఉన్న ఇంటితో పాటు కుటుంబసభ్యుల పేరుపై ఉన్న ఇతర ఆస్తులను కూడా తాకట్టుకి వినియోగించినట్లు వెల్లడైంది. 12 మిలియన్ డాలర్లను అప్పుగా పొందేందుకు బెంగళూరులో రెండు ఇళ్లతో పాటు నిర్మాణంలో ఉన్న మరో విల్లాను దీనికోసం తాకట్టుపెట్టారని వినికిడి. గత వారాంతంలో కొంతమంది ఉద్యోగులకు జీతాలు అందనిమాట నిజమే. మిగిలిన వారికి తాకట్టు ద్వారా వచ్చిన డబ్బుతో చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిసింది. కంపెనీ మునిగిపోకుండా ఉండేలా చూసేందుకు వ్యవస్థాపకుడు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపి స్తోంది. ఇదే క్రమంలో స్టార్టప్ తన అమెరికా ఆధారిత పిల్లల డిజిటల్ రీడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను సుమారు 400 మిలియన్ డాలర్లకు విక్రయించే ప్రక్రియలో ఉంది. ఇదే క్రమంలో బైజూస్ 2022 ఆడిటెడ్ ఫైనాన్షియల్ రిపోర్టులను ఆమోదించేందుకు యాన్యువల్ జనరల్ మీటింగ్ కోసం తాజాగా పిలుపునిచ్చింది. ఫైనాన్షియల్ లను ఆమోదించడం సహా పలు విషయాలను సమావేశంలో చర్చించాలని కంపెనీ యోచిస్తోంది. గతంలో బైజూస్ మేనేజ్‌మెంట్ తన పెట్టుబడిదారులతో కంపెనీ సెప్టెంబర్ చివరి నాటికి 2022 ఫలితాలను, డిసెంబరు చివరి నాటికి 2023 ఫలితాలను విడుదల చేస్తుందని అంగీకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత తరుణంలో కంపెనీ లిక్విడిటీ కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లిక్విడిటీ పరిస్థితి ప్రమాదకరంగా మారినవేళ ఆస్తుల విక్రయంపై సీనియన్ మేనేజ్‌మెంట్‌ను కలవడానికి బైజు రవీంద్రన్ చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# యేడాది కనిష్టానికి సేవల రంగం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** భారత సేవల రంగం వరుసగా రెండవ నెలా యేడాది కనిష్టానికి బలహీనపడింది. ఈ మేరకు ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ సర్వేలో వెల్లడించింది. కొత్త ప్రాజెక్టులు నెమ్మదించడం, ఔట్‌పుట్ తగ్గిన కారణంగా అక్టోబర్ నెలలో పిఎంఐ సూచి 58.4 పాయింట్ల నుంచి నవంబర్‌కు 56.9పాయింట్లకు తగ్గింది. ట్రాన్స్‌పోర్ట్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ సహా దాదాపు 400 సేవల రంగ కంపెనీలకు చెందిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను ఎస్‌అండ్‌పి గ్లోబల్ మంగళవారం విడుదల చేసింది. దేశీయంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గడం, డిమాండ్ స్థిరంగా ఉండడంతో సేవల రంగ కార్యకలాపాలు పెరిగాయి. కొత్త ప్రాజెక్టులు, ఔట్‌పుట్ తక్కువ విస్తరణ వల్లే వృద్ధి నెమ్మదించింది. అయిన ప్పటికీ వృద్ధి దీర్ఘకాల సగటు ఎక్కువగానే ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఈ యేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య సేవల రంగ పిఎంఐ సగటున 60 పాయింట్ల కంటే ఎక్కువగానే నమోదైంది. కొత్త క్లయింట్స్, డిమాండ్ మద్దతుతో ఈ వృద్ధి కొనసాగింది. కానీ మూడవ త్రైమాసికంలో ఇది నెమ్మదించింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎక్కువగా నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.

# వాణిజ్యం

# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 431 పాయింట్లు పెరిగి 69,381 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 168 పాయింట్లు పెరిగి 20,855.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 581 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 204 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు లాభాల విధ్వంసాన్ని సృష్టించాయి. అదానీ స్టాక్స్ దాదాపు 17శాతం మేర లాభపడ్డాయి. దీంతో వాటి మార్కెట్ విలువ 14 లక్షల కోట్ల రూపాయలను అధిగమించింది. ఎన్ఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్, బ్రిటానియా, కోటాన్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్‌తోపాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ గెయిన ర్లుగా నిలిచాయి. ఇదే క్రమంలో ఎల్‌టిఐఎం, హిందుస్థాన్ యూనిలీవర్, దివీస్‌ల్యాబ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఓఎన్‌జిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# మెటాకు స్పానిష్ మీడియా ఝలక్..

**వాషింగ్టన్, డిసెంబరు 5:** నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో గూగుల్ వంటి పలు దిగ్గజ కంపెనీలు విచారణను ఎదుర్కొంటున్నాయి. తాజాగా ఈ జాబితాలోకి ఫేస్‌బుక్ కూడా వచ్చిచేరింది. ప్రస్తుతానికి ఓ దేశమే గొంతెత్తినా, రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఫేస్‌బుక్ బాస్ మెటాకు గట్టి షాక్ తగిలింది. స్పానిష్ మీడియా ఏకంగా 5వేల కోట్ల మేర దావా వేసింది. భవిష్యత్తులో యూరోపియన్ యూనియన్ అంతటా ఇదే చర్య పునరావృతం కావచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. అడ్వర్టైజింగ్ మార్కెట్లో అనైతిక పోటీతత్వం విషయమై ఈ దుమారం చెలరేగినట్లు తెలుస్తోంది. స్పెయిన్‌కు చెందిన 83 మీడియా అవుట్‌లెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సమూహం, ఫేస్‌బుక్ యాజమాన్యం చర్యలను ఖండించింది. 2018-2023 మధ్య ఈయూ డేటా ప్రొటెక్షన్ నియమాలను మెటా ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని కోరుతూ కమర్షియల్ కోర్టులో వార్తాపత్రికలు సమిష్టిగా దావా వేసినట్లు ఓ మీడియా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారుల వ్యక్తిగత డేటాను మెటా మితిమీరి ఉపయోగించినట్లు స్పానిష్ మీడియా సంస్థలు ఆరోపించాయి. ఈ సమాచారం ఆధారంగా పర్సనల్ యాడ్స్ రూపొందించి, అన్యాయంగా ప్రయోజనాలను పొందినట్లు వాదించాయి. అయితే ఇప్పటివరకు దీనిపై తమకు లీగన్ నోటీసులేవీ అందలేదని మెటా వర్గాలు వెల్లడించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.